05-05Pg1exHMNWJQE:Layout 1 5/5/23 1:10 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
5-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 94, పేజీలు : 10+6 వెల : 6.50

మణిపూర్‌లో పెరిగిన హింసాకాండ: బలగాల మొహరింపు 13లో

రెజ్లర్ల ఆందోళనకు స్వాతి మలివాల్ సంఘీభావం



## గ్రహాన్ని మింగేస్తున్న నక్షత్రం!

### గుర్తించిన ఖగోళ శాస్త్రవేత్తలు

**వాషింగ్టన్, మే 4:** సూర్యుని పోలిన ఓ నక్షత్రం తన జీవితపు చివరిదశలో సమీపంలోని గ్రహాన్ని మింగేస్తున్న ఘటనను(తనలోకి విలీనం చేసుకుంటున్న ఘటనను) మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హార్వర్డ్ యూనివర్సిటీ, కాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెన్నాలజీకి చెందిన శాస్త్రవేత్తల బృందం గుర్తించింది. ఇప్పటివరకూ అలాంటివి జరుగుతాయని అంచనా మాత్రమే వేసిన శాస్త్రవేత్తలు..ఆ ఘటనను ఇప్పుడు ప్రత్యక్షంగా పరిశీలించి నిర్ధారించడం గమనార్హం.
12000 కాంతి సంవత్సరాల దూరంలోని అక్విలారాశిలోని ఓ నక్షత్రంలో దీనిని కనుగొన్నారు. ఈ నక్షత్రం వయసు సుమారు 1000 కోట్ల సంవత్సరాలు. ఇది తన సమీపంలోని గ్రహాన్ని మింగేస్తున్న ఘటనను 2020లోనే శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే, ఆ ఘటనను నిర్ధారించుకోవడానికి మరింత పరిశోధన చేసి, తాజాగా అది నిజమేనని వెల్లడించారు. ప్రతి నక్షత్రానికీ పుట్టుక, ≫2

# తడిసిన ధాన్యం కొంటాం

## రైతులకు నష్టం రాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం

### అకాల వానలు, పంటనష్టంపై సమీక్ష జరిపిన సిఎం జగన్

### నష్టపోయిన వరి, మిర్చి, మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం: సిఎం



**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వానలకు రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో రైతుకు లాభం కలిగించే దిశలో దృష్టి పెట్టి పనిచేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఇది పూర్తి స్థాయిలో జరగాలని అధికారులను ఆదేశించారు.పంట చేతికి వస్తున్న దశలో అకాల వానల కారణంగా దెబ్బతిన్న పరిస్థితులపై సమగ్ర సమాచారం తీసుకోవాలన్నారు. అధికారులు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రైతులకు ఈనెలల్లోనే పంట నష్టపరిహారం ఇచ్చే దిశలో ఎన్యుమరేషన్ జరపాలన్నారు.తడిసిన మిర్చి,ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, అనంతర పరిస్థితులపై సిఎం జగన్ గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో వర్షాలు కారణంగా పంట నష్టం తదితర అంశాలపై ప్రాథమికంగా అందిన సమాచారాన్ని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఒకమాదిరి నుంచి భారీగా కురుస్తున్న ఈ వానలకు పంటపొలాలు నీటిమునిగి పంట నష్టం వాటిల్లింది. వాన ప్రభావంతో వరి, మొక్కజొన్న, పసుపు, మిర్చి, అరటి, మామిడి పంటలు అనుహ్యంగా నష్టాన్ని చవిచూసాయి.రైతుల కల్లాల్లో అరబెట్టిన పసుపు,మిర్చి, మొక్క జొన్న వాన నీటిలోనే నిలిచివున్నాయి,తోట్లవల్లూరు,కంకిపాడు,చల్లపల్లి తదితర మండలాల్లో మొక్కజొన్న మొలకలు వచ్చి పనికిరాని స్థితికి చేరుకుంది. బాపులపాడు, కంకిపాడు, ఉంగటూరు, గన్నవరం, ఉయ్యూరు మండలాల్లో వరిపైరు నేలకొరిగి మొలకలు వస్తున్నాయి. కంకిపాడు,తోట్లవల్లూరు పెనమలూరు ప్రాంతాల్లో 100 ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నట్లు సమాచారం. జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో మామిడితోటలు భారీగా దెబ్బతినాయి, కాకినాడ జిల్లాలో 20మండలాల్లో 123 గ్రామాల్లో వేల ఎకరాలకుపైగా పంటపై వాన ప్రభావాన్ని చూపించింది. 2,893 హెక్టార్లుమ వరి దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేసారు.వర్షాలు కారణంగా కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి.
ఏలూరు జిల్లాలో వరి, మొక్కజొన పంటలు నీటిలో మునిగాయి.శ్రీకాకుళం జిల్లా లావేరు, రణస్థలం, జి.సిగాడం, ఎచ్చెర్ల, గార తదితర మండలాల్లో నువ్వులు మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో సిఎం జగన్ నిన్న ఉత్తరాంధ్ర పర్యటనలో ఉన్నప్పటికి అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో నేడు తన కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల్లో ఏఒక్కరికి పరిహారం అందలేదన్న మాట రాకూడదన్నారు. ≫2

# ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు

### కర్నూలు పర్యటనలో రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి విడదల రజని

### ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించడమే లక్ష్యం

### రూ. 3820 కోట్లతో నాడు, నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధి



గురువారం కర్నూలు జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్‌లో డయాగ్నస్టిక్ బ్లాక్‌నుప్రారంభిస్తున్న మంత్రి విడదల రజిని

**కర్నూలు, మే 4, ప్రభాతవార్త :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు విష ప్రచారం చేస్తున్నాడని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్లో విమర్శలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. బాబు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. చంద్రబాబుకు సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని ఆమె జోస్యం చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గురువారం ఆమె రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌తో కలిసి పర్యటించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ పనులను పర్యవేక్షించారు.
కర్నూలు జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్‌లో భారీ వ్యయంతో నిర్మించిన డయాగ్నస్టిక్ బ్లాక్ ను, పీజీ ఉమెన్స్ హాస్టల్ బ్లాక్‌ను ఆమె ప్రారంభించడంతోపాటు, క్యాన్సర్ హాస్పిటల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. రూ.500 కోట్లతో కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో రూ.8500 ఓట్లతో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ వైద్యం అభివృద్ధిపరిచేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3500పైగా వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు. తమ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూరదృష్టితో పేదవాడిఆరోగ్యం దృష్టిలో ≫2

## 'అనంత'లో మహా విద్యుత్ ప్రాజెక్టు

**కంబదూరు,మే 4 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఇప్పుడు పెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారబోతుంది. ఇప్పటికే సోలార్,విండ్ పవర్ విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా ఉంది.రాబోవు రోజుల్లో జిల్లాలో విద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ అనంతపురం జిల్లాలోని కంబదూరు మండలంలో మూడు వేల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నట్లు సమాచారం.అప్పటికే కంబదూరు ప్రాంతంలో కురాకులపల్లి,రాళ్లపల్లి,చెన్నంపల్లి,రాళ్ల అనంతపురం, పాళ్లూరు, రాంపురం గ్రామాల పరిధిలో 12 వేల ఏకరాల భూమి అనుకూలంగా ఉన్నట్లు గుర్తించారు.అయితే కొద్ది నెలల క్రితం జెట్ విమానం ద్వారా కంబదూరు ప్రాంతంలో ప్రైవేట్ సంస్థలు భూసర్వే చేయడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు కలిగే లాభాల కంటే నష్టం ఎక్కువ జరిగే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు.అన్ని కుదిరితే 2024 ఎన్నికల అనంతరం అదానీ సంస్థ భూ సేకరణకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తొంది. కంబదూరు మండలంలో ఎక్కువగా ప్రభుత్వ భూములు ఉండటంతో అదానీ జిల్లాపై కన్నెశారనీ పెద్ద ఎత్తున ఆరోపణలు విని ≫2

## 4 శాతం సంపద ఒక్కశాతం సంపన్నుల చేతుల్లోనే

### కేంద్ర, రాష్ట్ర విధానాలే కారణం

### నిప్పులు చెరిగిన బృందాకరత్



గురువారం చింతూరు సభలో మాట్లాడుతున్న బృందాకరత్

**చింతూరు మే 4 ప్రభాతవార్త :** దేశసంపదలో 40 శాతం ఒక్కశాతం ఉన్న సంపన్న వర్గాల చేతుల్లోనే ఉందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో పేదలకు మూడు పూటల తిండికూడా దొరికే పరిస్థితి లేకుండా పోయిందని సిపిఎం పొలిట్‌బ్యురో సభ్యురాలు బృందాకరత్ అన్నారు.చింతూరులో గురువారం నిర్వహించిన సిపిఎం, సిపిఐ ప్రచారభేరి ముగింపు సభకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిప్పులు చెరిగారు. ధరలు పెరిగిపోవటంతో పేదలు కొనుగోలు శక్తి లేక రెక్కలు ముక్కలు చేసుకుంటు మండుతున్న కడుపుకు కాలుతున్న గంజి అన్నట్టు పచ్చడి మెతుకులతో బ్రతుకు ఈడుస్తున్నారని,వారి జీవితాల్లోకి తొంగి చూడాలని ఆమె డిమాండ్ చేశారు. 100 సార్లు మన్‌కిబాత్ నిర్వహించాను అని చెప్పుకుంటున్న ప్రధాని మోడీ ఒక్కసారి అయినా జన్‌కిబాత్ నిర్వహిస్తే బావుటుందని ఆమె అన్నారు.పేదలు రెక్కలు ముక్కలు చేసుకున్నా నెలకు రూ॥10వేలు సంపాధించే పరిస్థితి లేదని కాని రెండేళ్లలో ఆదాని ప్రపంచ కుబేరుల్లో రెండవవాడిగా ఎదిగాడని అది కేవలం మోడీ వల్లే సాధ్యం అయ్యిందని ఆమె విమర్శించారు.
మోడీ కళ్ళజోడు పేదలను చూడటం లేదని,కేవలం ఒక్క శాతం ఉన్న అంబాని, ఆదాని వంటి వారికి వేలకోట్లు టాక్సుల్లో రాయితీలు కల్పించటంలో మునిగితేలుతున్నారని అన్నారు.పేదలకు ఆహార పదార్థాల్లో సబ్‌సిడీలో ఇవ్వాల్సిన వాటిలోబడ్జెట్‌లో 30వేల కోట్లు కోతబెట్టిన ప్రధాని,సంపన్న వర్గాలకు 30వేల కోట్లు టాక్సుల్లో రాయితీలు ఇచ్చారని, ముసలి, వితంతు ఫెంక్షనుల్లో ఒక్క రూపాయి కూడా పెంచటానికి ప్రధానికి చెయ్యి రాలేదని విమర్శించారు.పోలవరం ప్రాజెక్టు వల్ల, నిర్వాశితులు అవుతున్న ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారని,పోలవరం నిర్మాణం వల్ల నిర్వాశితులుఅయ్యే మూడులక్షల మందికి ≫2



గురువారం నందమూరులో తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

## వరి రైతుకు ఉరి వేసుకునే దుస్థితి

### సిఎం అసమర్థతవల్లే రైతులకు ఈ కష్టాలు: చంద్రబాబు

**తాడేపల్లిగూడెం,మే 4,ప్రభాతవార్త:** రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో కులుకుతున్నారని... ఇలాంటి అసమర్థ సిఎం మనకు అవసరమా..? అని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబు గురువారం తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామంలో పర్యటించారు. అకాల వర్షాలకు వాటిల్లిన పంట నష్టాలను పరిశీలించారు. తడిసిన ధాన్యం ≫2

## సోషల్ మీడియా వేధింపుల నియంత్రణకు ప్రత్యేక విభాగం

### ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి దిశ పోలీసు స్టేషన్

### ఆ యాప్‌పై అవగాహన పెంచాలి: సిఎం జగన్



**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియా ద్వారా మానసిక వేధింపులకు, ఆత్మహత్యలకు ప్రేరిపిస్తున్న శక్తులను అత్యంత కఠినంగా అణచివేయాలన్నారు. ఈ దుర్మార్గమైన చర్యలకు అడ్డుకట్టవేసేందుకు ప్రత్యేక నేరనియంత్రణ విభాగాన్ని ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను మరింతగా తగ్గించేందుకు,దోషులకు దిశ పరిధిలో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ యాప్ మరింత విస్తృతంగా ప్రచారం జరగాలన్నారు. 1.50 కోట్ల వరకు ఈ యాప్‌ను డౌన్‌లోడు చేసుకున్న క్రమంలో ఇంకా బాలికల్లో అవగాహన పెంచాలన్నారు.అంతేకాకుండా ఆపద సమయంలో హెల్ప్‌లైను నెంబరు సైతం విద్యార్థినీలందరికి తెలియాలన్నారు. తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ గురువారం హోంశాఖపై ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా పలువురు ఇబ్బందులకు,వేధింపులకు గురవుతున్న అంశాలను ఆయన అధికారులతో ప్రస్తావించారు.
సోషల్ మీడియాలో వస్తున్న వేధింపులతో కొందరు బలన్మరణాలకు పాల్పడుతున్నారు.నిరాధారంగా కామెంట్స్ పెడుతూ కొందరు పలువురిని ఇబ్బందులు పెడుతున్నారు, ఇటువంటి నేరస్తులను నియంత్రించాల్సిన కీలక బాధ్యతను హోంశాఖ చేపట్టాలని సిఎం జగన్ సమావేశంలో వ్యాఖ్యానించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక నేర నియంత్రణ విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నిందితులను గుర్తించిన అనంతరం వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల్లో ఉన్న మహిళా పోలీసులకు కచ్చితమైన ప్రోటోకాల్ ఉండాలన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు ≫2

## అమరావతి కేసులపై జూలై11న విచారణ

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి కేసులపై సుప్రీం కోర్టులో జూలై11న విచారణ జరుగుతుంది.ఇక ఈ కేసు సంబంధించి చనిపోయిన ఫిర్యాదుదారుల స్థానంలో వేరొకరికి అవకాశం కల్పించాలంటూ పలువురు రైతులు సుప్రీం కోర్టులో ఎల్ఆర్ అభ్యర్ధన దాఖలు చేసారు.రైతులు దాఖలు చేసిన ఈ తాజా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంది. జస్టిస్ జోసెఫ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరపనుంది. రాజధాని అమరావతి కేసును గత విచారణలో జూలై11కి వాయిదా వేసింది. ఆ రోజుకు అటు రైతులు,ఇటు ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు వాదనలు వింటుంది.కేసు విచారణ జరుపుతుంది.
అయితే ఈ కేసులను వీలైనంత త్వరగా విచారణ జరపాలని ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టును అభ్యర్థించినప్పటికి,అందుకు అత్యున్నత న్యాయస్థానం సుముఖత వ్యక్తం చేయలేదు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

### ఇద్దరు చిన్నారులు సహా 11 మంది దుర్మరణం

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం .. 11 మంది చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్పోర్ట్స్ యుటిలిటీ వాహనం (ఎస్‌యూవీ)ను ట్రక్కు ఢీ కొట్టిన ప్రమాదంలో ఎస్‌యూవీ వాహనంలో ప్రయాణిస్తున్న 11 మంది మరణించారు. వీరంతా బంధువుల ఇంట్లో వివాహానికి వెళ్తున్నారని సమాచారం. ఛత్తీస్‌ఘడ్‌లోని బలోద్ జిల్లాలో స్పోర్ట్స్ యూటిలిటీ వాహనం (ఎస్‌యూవీ)ను ట్రక్కు ఢీ కొట్టింది.
ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా 11 మంది మరణించారు. ధామర్‌తరి జిల్లాలోని సోరం - భట్‌గావ్ గ్రామానికి చెందిన స్థానికులు కంకేర్ జిల్లా మర్కటోలా గ్రామంలో వివాహానికి హజరయ్యేందుకు స్పోర్ట్స్ యుటిలిటీ వాహనం(ఎస్‌యూవీ)లో వెళ్తున్నారు. బుధవారం రాత్రి జాతీయ రహదారి 30పై పురూర్ పోలీసు స్టేషన్ పరిధి జగ్గారా గ్రామ సమీపంలోకి రాగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు.

05-05Pg2exHMNWJQE:Layout 1 5/5/23 1:05 AM Page 1





గురువారం కాలైకుండ విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్

# గ్రహాన్ని మింగేస్తున్న నక్షత్రం!

≫ చివరి దశ ఉంటాయని ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనా వేశారు. ఏ నక్షత్రమైనా దాని చివరి దశలో వ్యాకోచం చెంది మొదట సమీపంలోని గ్రహాలను మింగేస్తుంది. ఆ తర్వాత మరింత విస్తరిస్తుంది. చివరికి కుంచించుకుపోతుంది. చివరాఖరున చిన్న నక్షత్రాలైతే శ్వేతకుబ్జ తారలుగా (వైట్ డ్వార్ఫ్స్‌గా), భారీ నక్షత్రాలైతే బ్లాక్‌హోల్స్‌గా(నల్లబిలాలుగా) మారుతాయి. మన సూర్యుడు కూడా తన చివరి దశలో మొదట బుధ గ్రహాన్ని, ఆ తర్వాత శుక్ర గ్రహాన్ని..ఆ తర్వాత భూమిని మింగేస్తాడని ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనా వేశారు. అయితే, మన సూర్యుడిలో ఆ పరిణామం జరగడానికి కొన్ని కోట్ల సంవత్సరాలు పడుతుందన్నది గమనార్హం. మహావిస్ఫోటనం(బిగ్‌బ్యాంగ్)ద్వారా ఈవిశ్వం ఏర్పడిందనేదానిని ఖగోళ శాస్త్ర వేత్తలు ఇప్పటికే నిర్ధారించారు. ఇప్పుడు విశ్వంలో ఉన్న సమస్త పదార్థం, శక్తి..ఒకప్పుడు సింగ్యులారిటీగా (ఏకంగా) ఉండేదన్నది బిగ్‌బ్యాంగ్‌థియరీ. మహావిస్ఫోటం జరిగి 1380 కోట్ల సంవత్సరాలైందన్నది అంచనా. అంటే..ఇప్పుడు చివరి దశకు చేరుకున్న నక్షత్రం విశ్వ ప్రారంభ కాలంలో ఏర్పడిన నక్షత్రమని భావించాలి.

# ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు

≫ఉంచుకొని వైద్య రంగానికి ఎనలేని సేవలు చేస్తున్నారని ఆమె అభివర్ణించారు. చంద్రబాబు నాయుడు హయాంలో ప్రభుత్వం ఆస్పత్రులను నిర్వీర్యం చేసి పేద ప్రజలకు వైద్య సేవలను దూరం చేసిందని ఆమె మండిపడ్డారు. జగన్ చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్‌కు లోనవుతున్నారన్నారు. ఫ్రస్టేషన్లో జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆమె దుమ్మెత్తి పోశారు. చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతి స్కిల్ డెవలప్మెంట్ పేర్లతో వేల కోట్లు దోచుకున్నారని విమర్శలు గుప్పించారు. బాబు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తమ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. కర్నూలు మెడికల్ హాస్పిటల్‌లో రూ.12.90 కోట్లతో డయాగ్నస్టిక్ బ్లాక్ ప్రారంభించామని, మూడు నెలల లోపల డయాగ్నస్టిక్ బ్లాక్‌లో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చడం జరుగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 3820 కోట్లతో నాడు నేడు కింద ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.. ఇందులో భాగంగానే కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని రూ. 500 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.అలాగే 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు రూ. 8500 కోట్లను ఖర్చు చేయడం జరుగుతోందన్నారు.పేదవాడికి పూర్తి స్థాయిలో అండగా ఉండేందుకు ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రులతో పాటు వైయస్సార్ హెల్త్ క్లినిక్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్ అభివృద్ధి చేస్తున్నామని, మునుపెన్నడూ లేని విధంగా జీరో వేకెన్సి పాలసీతో ముందుకు వెళ్తూ, 49 వేలకు పైగా వైద్య, ఆరోగ్య రంగంలో నియామకాలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు.

# నియంత్రణకు ప్రత్యేక విభాగం

≫ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులు, చేపడుతున్న బాధ్యతలపై సమగ్ర సమీక్ష చేయాలన్నారు.దీనిలో చేయాల్సిన మార్పులు,చేర్పులపై ఆలోచన చేయాలన్నారు.దిశ యాప్ మీద మరో సారి డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంట్లో కుడా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారా?, లేదా? అన్న దానిపై మరోసారి పరిశీలన చేయాలన్నారు. దిశ యాప్ వల్ల జరిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి ఇంటికి కరపత్రం ఇవ్వాలని వెల్లడించారు. మాదక ద్రవ్యాలను పూర్తిగా నియంత్రించాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం ఉపేక్ష,అలసత్వం ఉండకూడదన్నారు.మాదక ద్రవ్యాల రవాణా, పంపిణీ, వినియోగం పూర్తి స్థాయిలో ఉక్కుపాదం మోపాలన్నారు. డ్రగ్ పెడలర్స్ పట్ల మరింత కఠినంగా వ్యవహరించాలన్నారు.వీరికి శిక్షలు పెంచేలా ఆలోచన చేయాలన్నారు.ఈ అంశాలపై పోలీసులు,ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వారిని తిరిగి సమాజజీవన గమనంలోకి తీసుకుని వచ్చేందుకు 15 మాదక ద్రవ్య విమోచనా కేంద్రాలను ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేసింది.వీటి అమలు తీరు సరిగ్గా ఉండాలన్నారు. పాఠశాలలు, ఇంజినీరింగ్ కళాశాలు, విశ్వవిద్యాలయాల దగ్గర నిఘా పెట్టాలన్నారు. మద్యం.మాదక ద్రవ్యాల వాడకం వలన విపరిణ మాలను వివరిస్తూ ఫ్లయర్స్,మత్తుపదార్థాల అమ్మకంపై ఫిర్యాదు చేయాల్సిన టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయాలన్నారు.వారికి కొన్ని మార్గదర్శ కాలు జారీచేసారు.

విమోచన కేంద్రాలను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, పాడేరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, తిరుపతిల్లోని జీజీహెచ్‌లో వీటిని ఏర్పాటు చేసారు. ఇక ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోకుడా ఒక దిశ పోలీస్ స్టేషన్ ఉండాల న్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మనం 18వరకు దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు.

ఈ కేసులను వాదించడానికి ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లును అందుబాటులో ఉంచామ న్నారు. యాప్ వినియోగంపై అవగాహన కలిగించే దిశలో విద్యాసంస్థల్లో తరచు అవగాహన సదస్సులు ఏర్పాటు జరగాలన్నారు. అంతేకాకుండా ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేసి మహిళా ప్రభుత్వ ఉద్యోగినిలకు ప్రత్యేక భద్రత కల్పించాలన్నారు. సచివాలయంలో మహిళలపై వేధింపుల నివారణ కమిటీని ఏర్పాటు చేసేదిశలో చర్యలు తీసుకు న్నామన్నారు.

# తడిసిన ధాన్యం కొంటాం

≫ వారికి పూర్తి స్థాయిలో అండగా నిలవాలని ఆదేశించారు. వర్షాలతో రైతులకు కలిగిన పంట సహా ఇతర నష్టాలను గ్రామ సచివాలయాల స్థాయి నుంచే నిరంతరం వివరాలు తెప్పించుకోవాలని సిఎం జగన్ సూచించారు.రంగుమారిన,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.ఇది పూర్తి స్థాయిలో జరగాలన్నారు.ఎన్యుమరేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత నష్టపోయిన రైతుల జాబితాలను గ్రామ సచివాలయాల్లో సామాజిక తనిఖీ కోసం పెట్టాలన్నారు.ఎవరైనా మిగిలి పోయినా, వెంటనే అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంద న్నారు. పంట నష్టపోయిన ఏ రైతు కుడా తమకు నష్ట పరిహారం అందలేదనే మాట రాకూడదన్నారు.రబీ సీజన్‌కు ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు.రైతులకు ఎమైనా ఇబ్బందులు, ఫిర్యాదులు ఉంటే వాటిని నివేదించేం దుకు ఓ టోల్ ఫ్రీ నెంబర్‌ను కుడా ఏర్పాటు చేయాలన్నారు.ఈ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షను నిర్వహించాలన్నారు.రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలన్నారు.రబీ ధాన్యాన్ని తడిసినప్పటికి కొనుగోలు చేయాల న్నారు. కల్లాల్లో తడిసిన మిర్చి కొనుగోలు విషయంలో మార్కెటింగ్ శాఖ అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు.

వానలకు దెబ్బతిన్న మామిడి,అరటి తోటల రైతులను ఆదుకునే దిశలో కచ్చితమైన కార్యచరణ ప్రణాళికతో వ్యవహరించాలన్నారు.పంట నష్టం అంచనా సమయంలో అధికారులు రైతుల పట్ల మానతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. కూరగాయల తోటలు,ఇతర పంట నష్టంపైన దృష్టి పెట్టి ఆ రైతులకు అండగా నిలవాలన్నారు. తమకు భారీగా పంట నష్టం జరిగినా అధికారులు తగిన రీతిలో అంచనా వేయలేదనే భావన రైతుకు రాకూడదన్నారు.

ప్రతి రైతుకు అండగా ఉండాలన్నారు.వారికి ఆ దిశలో అధికారులు నమ్మకం,భరోసా కల్పించాల న్నారు. భారీ వానలకు ఎక్కడైనా రోడ్లు దెబ్బతిన్నా, ఇతరత్రా ఇబ్బందులు వెంటనే స్పందించాలని సిఎం జగన్ పునరుద్ఘాటించారు.



మదురైలో జరుగుతున్న చిత్తిరై ఫెస్టివల్‌లో గురువారం 'ఎదిర్‌సేవై'లో అసంఖ్యాకంగా పాల్గొన్న భక్తజనం

# సంపన్నుల చేతుల్లోనే

≫ పూర్తి స్థాయిలో పునరావాసం,నష్ట పరిహారం చెల్లించిన తరువాతే పోలవరం నిర్మాణాన్ని చేపట్టాలని చట్టం చెపుతుంటె దానికి తూట్లు పొడిచి ప్రజలను నట్టేట ముంచుతున్నారని ఆమె అన్నారు.ఒక్కసారి వరదల్లో మీ ఇండ్లు మునిగితె నిర్వాశిత ప్రజల కష్టాలు ఎలా ఉంటాయో మీకు అర్ధం అవుతుందని, ఇక్కడ నిర్వాశితులను కనీసం మనుషుగా కూడా చూడటం లేదని విమర్శించారు.ప్రతి నిర్వాశితుడికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని,ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కాని దానికి వ్యతిరేకంగా మూడు సెంట్లు ,5సెంట్లు భూమి ఇస్తామని చెప్పటం పాపం అన్నారు. అటవి హక్కుల చట్టం అమలు జరగటం లేదని,అడవుల్లో నివశించే ప్రతి గిరిజనుడికి భూమి మీద హక్కు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.అటవి హక్కుల చట్టాని అమలు చేయించటానికి ఎర్రంజెండా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో చేపట్టిన ఉద్యమం అక్కడి ప్రభుత్వాల్లో చలనం సృష్టించిందని ఇక్కడి ప్రజలు కూడా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# విద్యుత్ ప్రాజెక్టు

≫ పిస్తున్నాయి.మరొక వైపు విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కాబోతోందన్న ముందస్తు ప్రణాళికతో రాయలేస్టేట్ దందా రెచ్చిపోతుంది.గుట్టు చప్పుడు కాకుండా రైతుల వద్దనుంచి తక్కువ ధరకే భూములను కోనుగోలు చేసి ప్రైవేట్ సంస్థలకు అక్రమంగా ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని ఆరోపనలు ఉన్నాయి.దీంతో రైతులు జీవన విధానంపై దెబ్బపడే అవకాశం ఉంది. ప్రసుతం ఉన్న విద్యుత్ ప్రాజెక్ట్‌లు రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు లీజు రూపంలో చెల్లిస్తున్నారు. దీని వెనుక కూడా తెరచాటు రాజకీయం జరుగు తుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్త మీదుగా విద్యుత్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనున్న ప్రైవేటు సంస్థలు రైతుల జీవితాల గూర్చి ఆలోచించి ముందుకెళ్లాలని ప్రజా సంఘాలు,రైతులు కోరుచున్నారు.

# బంకర్‌లోకి రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, మే 4:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చేఅవకాశాలు కనిపిస్తున్నాయి. మాస్కో నడిబొడ్డున ఉన్న క్రెమ్లిన్ భవనాలపైకి డ్రోన్లు దూసుకువచ్చిన ఘటనపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. డ్రోన్లను క్షిపణులతో కూల్చేసిన రష్యా తమ అధ్యక్షుడు పుతిన్‌ని బంకర్‌లోకి తరలించింది. నోవో ఒగరెవో ప్రాంతంలోని పుతిన్ నివాసంలోనే ఈ బంకర్‌ను నిర్మించారు. ఇక నుంచి పుతిన్ తన కార్యకలాపాల్ని అక్కడి నుంచే నిర్వహిస్తారని స్థానిక మీడియా పేర్కొంది. డ్రోన్లతో దాడికి యత్నించ డంపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ అమెరికాపై విమర్శలు గుప్పించారు. 'ఎక్కడెక్కడ దాడి చేయాలో అమెరికా ఎంపిక చేస్తుంది. వాటిని ఉక్రెయిన్ అమలు చేస్తోంది. ఆ యత్నాల గురించి రష్యాకుతెలుసని వాషింగ్టన్ తెలుసుకోవాలి. ప్రతీ కారం తీర్చుకునే హక్కు రష్యాకు ఉందన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:04/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 143435
2nd Prize Rs.7000/- 15691
3rd Prize Rs.3500/-
31092 31381 34750 55552 69842
76337 93370 93555 94062 99162
4th Prize Rs.200/-
0448 0730 1035 1270 1854 2050 3458
4472 6792 7858
5th Prize Rs.100/-
0509 0976 1627 3894 6280 6567 7585
7977 8103 9751
6th Prize Rs.50/-
0042 1680 2860 5175 6824 8149 9429
0138 1709 3135 5344 6902 8171 9490
0212 1822 3222 5431 6910 8174 9517
0437 2139 3224 5550 6926 8466 9547
0513 2175 3335 5625 7167 8527 9577
0639 2183 3905 5661 7226 8566 9586
0693 2254 3979 5685 7345 8805 9596
0821 2343 4016 5738 7405 8919 9601
0908 2420 4090 5822 7431 8937 9813
0917 2435 4153 5981 7459 9081 9925
1052 2464 4290 6054 7549 9092
1120 2552 4690 6073 7561 9159
1247 2768 4781 6254 7630 9176
1285 2792 4948 6556 7783 9362
1457 2824 5065 6582 7997 9408

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 978483
2nd Prize Rs.7000/- 73781
3rd Prize Rs.3500/-
21949 27402 30174 46367 46763
62882 85605 86766 87340 88586
4th Prize Rs.200/-
0759 1576 1718 3055 4208 4346 4463
8136 8202 9562
5th Prize Rs.100/-
0474 2413 2565 3477 3973 4448 4477
4733 7044 7328
6th Prize Rs.50/-
0121 1751 3435 4361 5564 6585 8583
0165 1926 3615 4544 5693 6602 8622
0247 2102 3616 4666 5725 6880 8724
0249 2120 3800 4751 5732 7078 8875
0273 2229 3817 5036 5802 7189 9060
0370 2252 3838 5045 5947 7405 9330
0513 2408 3866 5185 6004 7627 9556
0522 2546 3884 5199 6059 7761 9755
0627 2575 3916 5209 6085 7878 9787
0724 2637 3941 5240 6248 7936 9844
0862 2652 4016 5263 6250 8098
1139 2785 4239 5341 6363 8118
1609 2867 4282 5387 6455 8258
1618 3309 4302 5413 6456 8273
1658 3431 4322 5537 6575 8367

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:04/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 232571
2nd Prize Rs.7000/- 59081
3rd Prize Rs.3500/-
02477 27115 34814 40878 61263
63169 74394 75331 82110 98137
4th Prize Rs.200/-
0601 0652 1543 2605 3688 4286 5361
6544 8167 9439
5th Prize Rs.100/-
1611 2496 3654 4006 5180 5970 7462
7773 7832 9134
6th Prize Rs.50/-
0358 1708 2557 3629 5429 7100 8558
0411 1836 2589 3730 5572 7132 8605
0500 1865 2652 3734 5649 7155 8629
0745 1896 2797 3746 5717 7191 8927
0747 2000 2809 4221 5732 7488 8965
0814 2009 2856 4724 5837 7514 9122
0835 2016 2862 4727 5965 7542 9522
0941 2027 2882 4760 6045 7648 9568
0965 2044 3011 4802 6073 7676 9616
1309 2115 3041 4856 6428 7735 9685
1331 2149 3113 4998 6470 7767
1481 2166 3201 5048 6582 7849
1569 2388 3257 5221 6673 7889
1627 2418 3295 5235 6768 8158
1642 2431 3353 5243 6823 8218

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 644849
2nd Prize Rs.7000/- 31306
3rd Prize Rs.3500/-
00028 07500 10723 18373 24420
30522 33704 54317 56124 84731
4th Prize Rs.200/-
0160 1458 2220 2224 2382 2651 2764
4479 7464 7905
5th Prize Rs.100/-
0637 1499 2089 3735 4964 5169 7553
8055 8196 9042
6th Prize Rs.50/-
0157 1409 3156 4812 5967 7772 8966
0195 1471 3326 4870 6081 7909 9060
0209 1482 3605 5038 6364 8026 9065
0217 1511 3706 5385 6442 8150 9068
0656 1537 3823 5424 6584 8164 9458
0906 1559 3997 5430 6606 8166 9554
1052 1619 4135 5587 6712 8296 9587
1054 1966 4355 5616 6909 8302 9761
1055 2198 4453 5668 7017 8335 9791
1112 2200 4493 5674 7018 8426 9972
1161 2625 4497 5712 7193 8556
1260 2632 4690 5745 7264 8587
1276 2911 4768 5791 7335 8785
1377 3041 4774 5818 7562 8792
1406 3127 4800 5849 7648 8946

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:04/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 534628
2nd Prize Rs.7000/- 14287
3rd Prize Rs.3500/-
16803 19936 27947 31221 34839
46220 46873 53698 62501 85968
4th Prize Rs.200/-
3514 3651 3832 3834 5211 7068 7138
7477 7644 7712
5th Prize Rs.100/-
0711 1390 2705 3060 4148 5033 5752
5847 6013 9667
6th Prize Rs.50/-
0027 0841 2212 3781 5239 7105 8483
0127 0848 2227 3953 5645 7108 8592
0203 0924 2306 3988 5740 7121 8874
0206 0954 2342 4101 5947 7131 9361
0257 0974 2343 4382 5996 7519 9529
0352 1113 2529 4749 6111 7549 9686
0398 1234 2535 4766 6238 7844 9716
0451 1235 2596 4781 6240 7858 9824
0556 1425 2603 4833 6455 7870 9928
0559 1474 2724 4848 6458 8023 9940
0580 1745 2774 5014 6504 8309
0630 1788 2841 5043 6516 8386
0648 1789 2965 5125 6531 8416
0653 1953 3307 5139 6963 8440
0668 2142 3555 5162 7034 8476

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 925956
2nd Prize Rs.7000/- 48391
3rd Prize Rs.3500/-
21122 27407 29489 55773 61132
61434 67022 81225 87496 91836
4th Prize Rs.200/-
0431 0749 2032 2617 3237 5237 7189
7630 9147 9435
5th Prize Rs.100/-
1387 1471 2120 4202 5476 5558 5904
7520 7721 8732
6th Prize Rs.50/-
0038 1822 3193 4418 5729 7062 8964
0063 1858 3221 4657 6166 7222 9005
0108 1930 3273 4658 6236 7233 9128
0128 2034 3467 4887 6282 7369 9274
0164 2083 3562 4927 6340 7494 9359
0430 2114 3565 5003 6351 7700 9454
0529 2287 3759 5017 6551 8179 9651
0558 2463 3892 5020 6620 8334 9672
0761 2556 3903 5080 6656 8499 9770
0943 2728 4061 5205 6741 8663 9975
1044 2749 4148 5327 6780 8684
1218 2848 4187 5368 6789 8784
1389 3092 4251 5479 6850 8792
1725 3158 4322 5512 6943 8827
1763 3192 4417 5680 7060 8927

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:04/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 519515
2nd Prize Rs.7000/- 39978
3rd Prize Rs.3500/-
02804 10324 13203 16614 24271
35872 37839 38492 41945 42364
4th Prize Rs.200/-
0530 1973 2333 2855 5916 6136 6896
8899 9820 9917
5th Prize Rs.100/-
1063 3779 4058 4799 5484 5685 7562
8230 9316 9508
6th Prize Rs.50/-
0037 1209 2520 3910 5598 6988 8554
0048 1509 2814 3940 5670 7078 8719
0077 1549 2851 4122 6023 7100 8785
0176 1597 2938 4166 6077 7231 8934
0179 1699 3003 4289 6083 7232 9015
0261 1700 3043 4514 6095 7235 9317
0318 1968 3164 4690 6132 7289 9332
0773 2037 3351 4741 6151 7866 9637
0876 2057 3471 4809 6435 8131 9854
0920 2076 3604 5058 6608 8236 9985
1002 2078 3618 5172 6632 8248
1034 2187 3673 5188 6645 8377
1036 2190 3691 5206 6691 8419
1117 2236 3721 5442 6711 8487
1159 2366 3864 5485 6829 8512

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 649707
2nd Prize Rs.7000/- 43834
3rd Prize Rs.3500/-
11158 24647 25709 28510 44122
67224 68656 69810 76986 95605
4th Prize Rs.200/-
1406 2443 3875 3957 5005 5697 7990
8121 8699 9599
5th Prize Rs.100/-
1088 2205 2676 2687 3370 4434 4776
5710 5773 6845
6th Prize Rs.50/-
0027 1382 3270 4223 5199 7159 8880
0110 1886 3460 4225 5217 7487 9095
0291 2076 3582 4238 5262 7677 9160
0346 2163 3705 4242 5634 7710 9298
0412 2186 3763 4266 5715 7716 9464
0437 2239 3777 4335 5945 7857 9702
0500 2269 3820 4365 5965 7996 9788
0593 2301 3870 4406 6560 8106 9887
0612 2364 3890 4492 6577 8198 9987
0674 2480 3914 4833 6632 8224 9995
0874 2526 3928 4835 6782 8246
0931 2779 3932 4866 6786 8364
1122 3149 3960 4891 7038 8435
1247 3161 4133 5017 7041 8593
1364 3241 4181 5074 7097 8771

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:04/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 653139
2nd Prize Rs.7000/- 37642
3rd Prize Rs.3500/-
04199 30874 36213 41343 50778
67502 72011 85035 89938 94947
4th Prize Rs.200/-
0850 1651 2132 2535 4047 4856 5239
7470 7668 7672
5th Prize Rs.100/-
0244 0403 0662 1339 3277 3770 7671
8177 8591 9471
6th Prize Rs.50/-
0005 1300 2465 4972 6312 7620 8963
0063 1303 2628 5075 6434 7785 8989
0326 1449 2955 5167 6455 7822 9113
0407 1516 2962 5268 6510 7877 9227
0414 1673 3272 5386 6587 7979 9263
0445 1854 3351 5396 6639 8084 9460
0492 2009 3559 5454 6737 8133 9629
0706 2033 3570 5495 6870 8194 9644
0725 2070 4030 5530 6919 8301 9650
0747 2176 4337 5645 7053 8424 9957
0942 2225 4350 5676 7184 8448
0982 2258 4497 5781 7438 8460
1116 2267 4551 5831 7555 8819
1205 2272 4670 5909 7599 8829
1289 2430 4948 6276 7615 8950

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 936406
2nd Prize Rs.7000/- 56928
3rd Prize Rs.3500/-
14624 55017 57432 66255 66513
77786 78386 80747 92948 99032
4th Prize Rs.200/-
0204 0548 1029 1030 1838 3187 3246
4201 6342 6958
5th Prize Rs.100/-
0988 3090 4358 5681 5928 5996 6347
7232 9282 9552
6th Prize Rs.50/-
0125 1683 3193 4210 6102 7219 8875
0311 1987 3387 4269 6171 7680 8895
0371 1994 3412 4444 6173 7760 9342
0449 2220 3491 4457 6250 7763 9422
0465 2581 3609 4459 6512 7803 9445
0632 2617 3619 4526 6550 7852 9562
0707 2673 3647 4645 6695 8118 9666
0847 2760 3664 4683 6733 8191 9674
0888 2828 3713 4840 6753 8347 9726
1169 2882 3743 5129 6776 8397 9834
1356 2918 3808 5171 6807 8478
1375 3034 3814 5425 6945 8643
1434 3047 3883 5714 6966 8649
1535 3069 3974 5907 7025 8698
1598 3173 3979 6005 7137 8841

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:04/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 468680
2nd Prize Rs.7000/- 79218
3rd Prize Rs.3500/-
13225 24321 35512 46498 57937
68326 79730 81102 81611 92455
4th Prize Rs.200/-
0063 1104 2550 2712 2817 4483 4849
7099 7355 8926
5th Prize Rs.100/-
1224 2539 2616 4055 6254 6555 6959
8593 9126 9385
6th Prize Rs.50/-
0071 1564 2619 4327 5897 7081 8629
0098 1688 2671 4349 6071 7144 8668
0253 1724 2931 4360 6137 7159 9084
0382 1803 2960 4372 6197 7347 9119
0395 1843 3217 4403 6296 7547 9143
0406 1883 3275 4463 6543 7600 9187
0432 1897 3294 4576 6603 7650 9327
0679 1978 3338 4627 6626 7652 9397
0854 2028 3968 4832 6666 7759 9523
0866 2303 4010 5252 6706 7856 9598
0961 2352 4025 5414 6817 7932
0978 2384 4037 5671 6822 7945
1073 2493 4114 5763 6845 8146
1458 2549 4206 5764 6884 8427
1492 2596 4253 5824 6958 8431

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 745778
2nd Prize Rs.7000/- 89926
3rd Prize Rs.3500/-
12459 23142 23660 34901 45509
56174 56811 67958 78864 91556
4th Prize Rs.200/-
0287 1083 3298 5516 6155 6158 7120
7450 9416 9437
5th Prize Rs.100/-
2000 3234 4778 4819 5022 5089 7464
7508 8676 9004
6th Prize Rs.50/-
0007 1809 2916 4387 6056 7393 9187
0078 1823 2984 4611 6200 7458 9189
0138 1844 3085 4615 6327 7546 9202
0196 1969 3488 4753 6366 7575 9227
0466 1970 3553 4868 6416 7577 9381
0571 2008 3560 4921 6481 7600 9586
0746 2078 3782 4952 6572 7677 9685
0940 2133 3822 5087 6686 7897 9883
1048 2310 3837 5115 6771 8080 9993
1117 2363 3855 5186 6873 8294 9996
1352 2398 4147 5349 6949 8444
1392 2537 4157 5421 7054 8614
1439 2556 4194 5517 7152 8625
1539 2802 4282 5783 7160 8670
1687 2886 4383 5842 7175 8906

# జీవో నెంబరు1ని సమర్ధవంతంగా అమలు చేయాలి: సిఎం జగన్

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జీవో నెంబరు1ని సమర్ధవంతంగా అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్ పోలీసు అధికారు లకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు.ఈ జీవోను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి సిఎం జగన్ సూచించారు. పోలీసు శాఖకు సంబంధించి సీఎం జగన్ గురువారం కొన్ని కీలకాదేశాలు ప్రత్యేకంగా ఇచ్చారు.రోడ్లపై మీటింగ్‌లతో మనుషులు చనిపోయే పరిస్థితి ఉండకూడదన్నారు, కొందరు నేతలు తక్కువ మంది జనం తమ కార్యక్రమాలకు వస్తున్నారనే విషయాన్ని మరో విధంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.వాటిని ఎక్కువ మంది వచ్చినట్లుగా చూపించుకునేందుకు ఇరుకు ప్రదేశాల్లో,రోడ్ల కూడళ్ళలో సమావేశాలు నిర్వహిస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు.గతంలో చంద్రబాబు ఇలాగే పెట్టిన రెండు బహిరంగసభలు అమాయకులు ప్రాణాలు కొల్పోయారన్నారు.లా అండ్ ఆర్డర్ కచ్చితంగా అమలు కావాలన్నారు.జీవో నెంబరు 1ని అమలు చేసే విషయంలో వెనక్కు తగ్గవద్దన్నారు.

ఈ విషయంలో ఎవ్వరైనా చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించాలన్నారు. ప్రజల ప్రయోజనం కోసమే జీవో నెంబరు 1ను జారీ చేసామన్నారు.ఈ విషయంలో వెనక్కుతగ్గేది లేదని స్పష్టం చేసారు.

# వరి రైతుకు ఉరి వేసుకునే దుస్థితి

≫ రాసులను, మొలకలు వచ్చిన ధాన్యం గింజలను, నేలకొరిగి వర్షంలో తడిసి ముద్దయిన వరి చేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను పరామర్శించి వారితో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిని ఓదార్చారు. ప్రభుత్వ వైఫల్యమే ఈ దుస్థితికి కారణమని విమర్శించారు. వర్షాలు కురిసి పంట నష్టపోయి రైతు నిండా మునిగిపోతే వైఎస్సార్సీ ప్రభుత్వం చోద్యం చూస్తోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదని, ఇక్కడకు వచ్చి నష్టాలను చూసి రైతులతో మాట్లాడవలసిన బాధ్యత లేదా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఇటువంటి అసమర్ధ, చేతగాని ముఖ్యమంత్రి మనకు అవసరమా..అని ప్రశ్నించారు. ఏప్రిల్ నెల ఆరంభంలోనే గోనె సంచులు సిద్ధం చేసుకుని ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం అలా చేయలేకపోవడంతో నేటికీ సగం చేలు కూడా కోతలు కాలేదన్నారు. కోతలు ఆలస్యం కావడం,.వర్షాలు రావడంతో రైతు నిండా మునిగిపోయాడని ఆవేదన వ్యక్తం చేసారు. వరి రైతు ఉరి వేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ సమన్వయం చేసుకుని రైతులను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని చంద్రబాబు విమర్శించారు. ప్రభుత్వం గోనె సంచులను కూడా సరఫరా చేయలేకపోయిందని, సరఫరా చేసిన వాటిలో కూడా చిల్లులు పడిన గోనె సంచులు ఉన్నాయన్నారు. బాధ్యత లేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ఈ జిల్లాలోనే ఉన్న పౌర సరఫరాల మంత్రి చేతకాని మంత్రి, కనీసం తన నియోజకవర్గంలో కూడా ధాన్యం కొనుగోలు చేయలేని చేతగానితనం ఆ మంత్రిది అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి రావాలి.. క్షేత్రస్థాయిలో తిరగాలి...అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి....అని డిమాండ్ చేసారు. రైతులకు న్యాయం జరిగేవరకు తెలుగేదేశం పోరాటం ఆగదని హెచ్చరించారు. గోనె సంచులు, రవాణా, తేమ, నూకలు శాతం పేరుతో రైతులను దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అసమర్ధతతో కౌలు రైతులు ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. రైతుల కష్టాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని చంద్రబాబు కోరారు. ఈ విపత్తు నుంచి రైతాంగాన్ని ఏ విధంగా కాపాడతారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేసారు. మారుమూల గ్రామం రైతులకు న్యాయం జరిగేంతవరకు తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకుని రైతులు మరణ శాసనం రాసుకునే పరిస్థితికి వచ్చారని టిడిపి అధినేత చంద్రబాబు విమర్శించారు. ముఖ్యమంత్రి నిర్దిష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు, ఉండి ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, రామరాజు, మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, గన్ని వీరాంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, పార్టీ నాయకులు గొర్రెల శ్రీధర్, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు, నందమూరు గ్రామ సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబు ఇంకా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**5-5-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
పూర్ణిమ రా.10-42; స్వాతి రా.09-30
వర్జ్యం రా.03-06 ల 04-42
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వాహన యోగం. కుటుంబ సౌఖ్యం.

**వృషభం:** గృహ సౌఖ్యం. కుటుంబ పేరు ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** మానసికంగా చింతిస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**సింహం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభదాయకం. ఇతరులకు ఖర్చులధికం.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పెద్దలను కలుసుకుంటారు.

**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం.

**మకరం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందు లుంటాయి. విద్యార్థులకు విజయం.

**కుంభం:** స్వల్ప ధన నష్ట సూచనలు న్నాయి. ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మీనం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇళ్ల పట్టాల స్కాంపై ఎటువంటి చర్యలు?



రాజీవ్‌నగర్‌లోని ఉద్యోగి ఇంట్లో పరిశీలిస్తున్న సిఐ మల్లికార్జున

### విచారణ సజావుగా సాగుతుందా?
### పోలీసు కేసుతో సరిపెడతారా?
### ఉన్నతాధికారులు స్పందించరేం?

**శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిరుపేదలకు చెందా ల్సిన వేల ఇళ్లస్థలాలు కొందరు దళారులు, రాజ కీయ ముసుగు కప్పుకున్న వారి చేతిలో చేరాయి. ఏళ్ల తరబడి ఈ పట్టాల విక్రయ వ్యాపారం సజా వుగా దళారులు కొందరు రెవెన్యూశాఖలోని ఉద్యో గుల సహాయంతో సాగిస్తుంటే నాలుగేళ్లుగా కనబడని అవినీతి, అక్రమాలు ఒక్కొసారిగా బయట పడటానికి కారణా లేమిటని జనం చర్చించుకుంటున్నారు. అయితే ఈ పట్టాల భాగోతంపై జిల్లా ఉన్నతాధికారి పెదవి విప్పకపోవటంపై ప్రజల్లో ఈ కేసు కేవలం 'పోలీసుఫిర్యాదుతో' సరిపెడతారా?అనేది చర్చనీయాంశంగా మారింది. ఒకటా రెండా? 1621 పట్టాలు ఓ ఉద్యోగి ఇంటిలో బయట పడింది. ఆ ఒక్కడే ఈస్కాంకు పాల్పడటం సాధ్యమా?

**అధికారుల సీళ్లు లభ్యం:**

శ్రీకాళహస్తిలో మూడు రోజుల పాటు రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులను శాసనసభ్యుని ఆదేశాలతో అక్రమ పట్టాల విక్రయాలకు సంబం ధించి విచారణ జరపగా 1621 పట్టాలు దొరికాయి. అయితే వీటితో పాటు ఆతని ఇంటిలో పట్టాలతో పాటు జిల్లా కలెక్టర్,ఆర్‌డిఓ, తహశీల్దార్లు, కమిష నర్‌ల సీళ్లు గుట్టలు గుట్టలుగా పట్టాలు బయట పడ్డాయి. ఇది ఏమిమిస్టరీ అనేది చర్చనీయాంశంగా మారింది.అయితే గత మూడేళ్లుగా రాజీవ్‌నగర్‌లో అక్రమ వ్యాపారాలు విచ్చల విడిగా మారింది. ఈ విక్రయాల్లో కొందరు అధికార పార్టీకి చెందిన అనుయా యులు, కొందరు మీడియా వారు కీల కంగా మారారు.ఈ విక్రయాలు తారాస్థాయికి చేరుకొని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ తతం గంలో ఒక్క మున్సిపల్ ఉద్యోగియే కాదు. ఆయనకు అండదండలుగా ఉన్న వారెవరో విచారణలో తేలాల్సి ఉంది.

**ఒక్క రాజీవ్‌నగర్ ఏమిటి?**

శ్రీకాళహస్తి సమీపంలోని రాజీవ్‌నగర్‌లో పట్టాల భాగోతం వెలుగు చూసింది. ఇది సుమారు రూ.64కోట్లు కుంభకోణంగా మారింది. అయితే ఒక్క రాజీవ్ నగర్ ఏమిటి? ఆ పరిసరాల్లోని కైలాసగిరి కాలనీ, ఉపాధ్యాయనగర్, టైలర్స్ కాలనీ, నాయిబ్రాహ్మణ కాలనీల్లో గతంలో నిరుపేదలకు ఇచ్చిన పట్టాలపై కూడా కొందరు అధికార పార్టీ అంటూ హంగామా సృష్టిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. ఇప్పటికే టైలర్స్ కాలనీలో కొన్ని ఇంటి స్థలాలను రిజర్వ్ చేసుకున్నట్లు సమాచారం ఇక నాయి బ్రాహ్మణ కాలనీల్లో 1997లో 151మందికి పట్టాలు ఇచ్చారు. ఇక్కడకూడా రిజర్వ్ చేసుకున్నట్లు వాపోతున్నారు. మరి విచారణ ఇక్కడ జరగదా? అని చర్చించుకుంటున్నారు.టైలర్స్ కాలనీలో అధికార పార్టీ ముసుగులో ఓ టైలర్ ఎక్కడ ఖాళీ కనబడితే అక్కడ పాగావేయమని చక్రం తిప్పుతున్నారు. విచ్చల విడిగా అమ్ము కుంటూ కోట్ల ఖర్చుపెట్టి ఇళ్లు నిర్మించుకుంటూ కార్లు కొనుక్కోవటం ఆ వర్గాల్లోనే కుత కుత లాడుతుంది.మరి ఈ అక్రమాలపై విచారణ జరగదా? అని ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ఈ అక్రమాలు, ఆక్రమ ణలు కనబడవా?అని ప్రశ్నిస్తున్నారు.

**కొనుగోలు చేసిన వారి గుండెల్లో రైళ్లు:**

శ్రీకాళహస్తికి చెందిన నిరుపేదలు రాజీవ్‌నగర్ పరిసరాల్లోని జగనన్న కాలనీల్లో కారుచౌకగా ఇంటి స్థలాలు దొరుకుతున్నాయని కొందరు నిరుపేదలు కొనుగోళ్లు చేసారు. అయితే అమ్మిన వారికి పటా ట్లేదు. కొనుగోలు చేసినవారికి ఆధారాల్లేదు. ఓ అగ్రిమెంట్ కాగితాల్లో వ్యాపాం ్లావాదేవిలు సాగించటం దాని ఆధారంగా విఆర్‌ఓను మేనేజ్ చేసి సర్టిఫికేట్ తీసుకొని విద్యుత్‌శాఖకు మామూళ్లు ముట్టజెప్పి ఒక్కొక్క కనెక్షన్‌కు రూ.30వేలు విద్యుత్‌శాఖకు ఇచ్చి విద్యుత్ కనెక్షన్లను తీసుకొన్నారు. పక్కాగృహాలు నిర్మించుకున్నారు.ఈ తతంగంలో నిరుపేదల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**విచారణలో తగ్గేది లేదు:**

ఈ పట్టాల భాగోతం గురించి పరిశీలిస్తున్న ఓ ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారిని వివరణ కోరగా పట్టాల భాగోతం తన దృష్టికి వచ్చింది. విచారణ చేయమని ఆదేశించామన్నారు. అయితే ఒక్క మున్సిపల్ ఉద్యోగియే కాదు. మరో దళారి కూడా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని అయితే ఆతని గురించి ఎవరూ రాతమూలకంగా ఫిర్యాదు చేయ లేదని వివరణ ఇచ్చారు.అయితే విచారణలో 'తగ్గేది లేదని' తనఅభిప్రాయంగా చెప్పారు. ఎట్టకేలకు రెవెన్యూ శాఖ చిరుద్యోగిపై పోలీసులకు ఫిర్యాదు చేసారు.

---

Ref:No. B1/259 /2022, date: 26 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం. VII**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.2.50 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, వి.ఆర్.పురం మండలం, కొల్లూరు (డి. పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.2.50 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం : వి.ఆర్.పురం | గ్రామం : కొల్లూరు (డి.పట్టాభూమి)

| క్రమ సంఖ్య | సర్వే నెం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | తరగతి | పట్టాదారు పేరు | అనుభవదారు/ ఆసక్తి గల వారు | సరిహద్దులు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు మరియు కట్టడము వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 6/2 | 2.50 | 2.50 | మెరక | సూర్రెడ్డి పండరెడ్డి తండ్రి వీరపురెడ్డి | సూర్రెడ్డి లక్ష్మి భర్త పండరెడ్డి | 3 | 7 | 8 | 6/1 | -- |
| | | | 2.50 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-1, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ,చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

---

Ref:No. B1/326 /2022, date: 29 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం. VII**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.7.42 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ క్రింద అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, ఏ.వీరవరంగ్రామం నందలి ముంపు భూమిని ప్రజాహిత కార్యాలయాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురియగు నిమిత్తము భూములు అవసరమైనట్లు ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, భూసేకరణ, నష్టపరిహారం,పునరావాస, పునరుపాధి కల్పన చట్టం-2013 నందలి 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.7.42 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం : దేవీపట్నం | గ్రామం : ఏ. వీరవరం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | వర్గీకరణం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | సంభందిత ఆసక్తి గల ఆసామిపేరు మరియు చిరునామా | దిక్కులు వివరములు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు/ కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1. | 106/2ఎ | రైతు పుంజ | 4.15 | 2.79 | బదిరెడ్డి రాజబాబు (తండ్రి) జోగయ్య | 106/1 | 107 | 110 | 106/1 | -- |
| 2. | 107/1 | రైతు పుంజ | 2.77 | 2.72 | తాతి బుల్లియమ్మ (భర్త) గంగన్న | 107/1 | 108, 110 | 108, | ఆర్.ఎఫ్ | -- |
| 3. | 123/2ఎ | వేస్ట్ | 5.53 | 1.91 | నల్లా బుల్లమ్మ (భర్త ) పోసియ్య | 137 | 141 | 137, 141 | 123/1 | -- |
| | | మొత్తం | | 7.42 | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం. లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ సేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరూ.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ,చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

---

Ref:No. B1/262 /2022, date: 29 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం. VII**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.2.00 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, వి.ఆర్.పురం మండలం, శ్రీరామగిరి (డి. పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్‌లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.2.00 సెంట్ల భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం : వి.ఆర్.పురం | గ్రామం : శ్రీరామగిరి (డి.పట్టాభూమి)

| క్రమ సంఖ్య | సర్వే నెం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | తరగతి | పట్టాదారు పేరు | అనుభవదారు/ ఆసక్తి గల వారు | సరిహద్దులు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు మరియు కట్టడము వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 9 | 2.00 | 2.00 | మెరక | గెడ్డం నాగయ్య తండ్రి బుచ్చయ్య | గెడ్డం సుందర రాముడు తండ్రి : నాగయ్య గెడ్డం సత్య నారాయణ తండ్రి నాగయ్య కాకర్ల సీతా రత్నం భర్త పుల్లారావు గెడ్డం వెంకన్న తండ్రి నాగయ్య | ఆర్. యఫ్ | 9/3 | 6 | 9/1 | -- |
| | | 4.50 | 4.50 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

---



గుహల్లో బండరాళ్లను తొలగిస్తున్న గ్రామస్థులు

### 'గుండం ఆంజనేయస్వామి' సమీపంలో
# బయల్పడిన గుహలు'
### కిలోమీటరు మేర గుహ ఉన్నట్లు గుర్తింపు

**కోరుమానుపల్లె(కొలిమిగుండ్ల), మే 4, ప్రభాత వార్త:** మండలంలోని కోరుమానుపల్లె సమీపంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుండం అంజనేయస్వామి సమీప కొండల్లో గుహలు బయటపడ్డాయి. దీంతో మండలంలో గుహలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. గుండం అంజనేయస్వామి అలయంలో పూజలు చేసే శివస్వామి కొండవైపు వెళ్లి వుండగా, కొండకు గుహలాంటి మార్గం కనిపించింది. అయితే పెద్ద బండరాళ్లు అడ్డుగా వుండడంతో అవి గుహలు అన్న విషయం ఇంత కాలం గుర్తించలేదు. శివ స్వామి గ్రామస్థులు కొండయ్యగౌడు, రామక్రిష్ణా రెడ్డి, పలువురు గ్రామపెద్దలు అక్కడికి చేరుకొని బండరాళ్లు తొలగించే పక్రియ చేపట్టారు. దీంతో గుహలకు దారి కనిపించింది. దీంతో గ్రామస్థుల ఆధ్వర్యంలో గుహలోని దారిలో అడ్డుగా వున్న రాళ్లను తొలగిస్తున్నారు. సుమారు కిలోమీటరు మేర దారి కనిపించిందని గ్రామస్థులు పెర్కొంటు న్నారు. మరింత అభివృద్ధి చేస్తే గుహలు ఎంతమేర వున్నాయన్న విషయం బయటికి వస్తుందని తెలిపారు. గుండం అంజనేయ స్వామి సమీపంలో గుహలు బయట పడ్డాయని తెలియడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గుహలు చూడటానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

---

## మచిలీపట్టణం మెడికల్ కాలేజీలో తరగతుల ప్రారంభానికి కేంద్రం అనుమతి

### ఈ విద్యాసంవత్సరం నుంచే కళాశాల ఆరంభం: మాజీమంత్రి పేర్ని నాని

**విజయవాడ, మే4, ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్టణంలో ప్రభుత్వ వైద్యకళాశాలల్లో తరగ తుల ప్రారంభానికి కేంద్రం అన్ని అనుమతులను ఇచ్చింది. 2023-24 విద్యాసంవత్సరం నుంచి ఈ కళాశాల్లో తరగతులు ఆరంభమవుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) తెలిపారు.ఈ విద్యా సంవత్సరం 150 సీట్లతో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమవుతాయని నాని వివరించారు.మచిలీపట్టణంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు ప్రతిపాదన 25 ఏళ్లకు పూర్వమే వచ్చింది. అయితే కార్యచరణకు నోచుకోలేదు. ప్రజాసంకల్ప యాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో మచిలీపట్టణంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. అనుకున్నట్లుగా శరవేగంతో మచిలీ పట్టణంలో 67 ఎకరాల విస్తీ ర్ణంలో రూ.550కోట్లతో వైద్యకళాశాల కోసం భవన సముదాయాన్ని నిర్మాణాన్ని పూర్తి చేసారు.బందరు బ్రిటిష్ కాలం నాటి నుంచి రాజకీయ సామాజిక ప్రాధాన్యత కలిగి వుంది.కీలక సముద్ర రవాణా కేంద్రంగా వున్న మచిలీపట్టణం పలు విధాలుగా ప్రసిద్ధి చెందింది. భౌగోళికంగా సముద్రతీ రంలో కృష్ణాజిల్లాకు శివారుఉండటంతో జిల్లాకేంద్రమైన్పటికి అంతగా అభివృద్ధి చెందలేదు. ఒకప్పుడు రోల్డుగోల్డునగలకు ఇప్పుడు వన్‌గ్రామ్‌గోల్డు జ్యూయ లరీకి గుర్తింపు పొందిన మచిలీపట్టణం ఇప్పుడి ప్పుడు విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్యకళాశాల అందుబాటు లోకి వచ్చింది. బందరులో మెడికల్ కాలేజీ ఏర్పా టుకు సహకరించిన సిఎం జగన్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే నాని మీడియా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 22న బందరు పోర్టు నిర్మాణా నికి సిఎం జగన్ శంకుస్థాపన చేస్తారని నాని తెలిపారు.

---

## రంగన్నకు తీవ్ర అస్వస్థత
### హైదరాబాదుకు తరలింపు

**పులివెందుల, మే 4, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. రంగన్నకు అస్మా, వయసు పైబడటం, తదితర కారణాలతో అనారోగ్యం పాలయ్యాడు. ఈ మధ్యకాలంలో ఆరోగ్యం క్షీణించడంతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి రెండు రోజుల క్రితం తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్ కు తలరించారు. అక్కడ కూడా ఆరోగ్యంలో ఎలాంటి మార్పులు రాకపోవడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజున నిందితులు లోపలికి వచ్చిన విషయంలో రంగన్న ప్రధాన సాక్షిగా ఉన్నాడు. దీంతో రంగన్న ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఈ కేసులో ఎటువంటి మలుపులు రావడానికి కారణం అవుతుందోనన్న సందేహాలు వినిపిస్తున్నాయి.

---

Ref:No. B1/315 /2022, date: 29 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం. VII**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.7.26 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తం, భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.7.26 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం : దేవీపట్నం | గ్రామం : వేలకోట

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | వర్గీకరణం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | పట్టాదారు పేరు | సంభందిత ఆసక్తి గల ఆసామిపేరు మరియు చిరునామా | దిక్కులు వివరములు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు/ కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) |
| 1. | 104-2 | రైతు పుంజ | 2.45 | 1.07 | తెల్లం సంకురు దొర తండ్రి చంట బ్బాయి | కలగల జానకీ రామయ్య (తండ్రి) పుల్లయ్య కలగల గంగయ్య (తండ్రి)పుల్లయ్య కలగల వెంకన్న (తండ్రి)పుల్లయ్య కలగల వీరన్న (తండ్రి)పుల్లయ్య కరగ శ్రీనివాస రావు (తండ్రి )వీరన్న | స.నె 105 | స.నెం 100, 101, 102 | స.నెం 107 | స.నె 103 | --- |
| 2. | 112-2 | త.క.గ | 5.53 | 5.53 | కదుల సీతమ్మ (భర్త) వెంకట రెడ్డి కదుల | చెదల నరసారెడ్డి (తండ్రి) కన్నారెడ్డి కదుముల మాగిరెడ్డి వలల | కొండ స.నెం | స.నెం 111 స.నెం | స.నెం 116 స.నెం | స.నెం 107 | --- |
| 3. | 116/1ఎ | త.క.గ | 0.98 | 0.66 | భద్రరెడ్డి (తండ్రి) నరసారెడ్డి | నరసారెడ్డి | 117 | 113 | 116/పార్ట్ | కొండ | --- |
| | మొత్తం | | | 7.26 | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం. లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ సేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరూ.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ,చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

---

Ref:No. B1/261 /2022, date: 28 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం. VII**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ - 25, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.4.50 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, వి.ఆర్.పురం మండలం, కల్తనూరు (డి. పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్‌లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.4.50 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా: అల్లూరి సీతారామరాజు | మండలం : వి.ఆర్.పురం | గ్రామం : కల్తనూరు (డి.పట్టాభూమి)

| క్రమ సంఖ్య | సర్వే నెం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | తరగతి | పట్టాదారు పేరు | అనుభవదారు/ ఆసక్తి గల వారు | సరిహద్దులు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు మరియు కట్టడము వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 12/1 23 | 3.00 | 3.00 | మెరక | కొండ్ల ధర్మరాజు రెడ్డి తండ్రి తమ్మిరెడ్డి | కొండ్ల ధర్మరాజు రెడ్డి తండ్రి తమ్మిరెడ్డి | ఆర్. యఫ్ | 13 | 11 | 12/1 ఎ | జీడితోట మామిడి-2 తాడి-21 |
| 2. | 13/2 | 1.05 | 1.05 | మెరక | కొండ్ల ధర్మరాజు రెడ్డి, తండ్రి తమ్మిరెడ్డి | కొండ్ల ధర్మరాజు రెడ్డి, తండ్రి తమ్మిరెడ్డి కెచ్చల సన్యాసమ్మ కదల నారాయణమ్మ మరియు కొండ ప్రాంతం | ఆర్. యఫ్ | 15 | 14 | 13/1 | |
| 3. | 17/2 | 0.45 | 0.45 | మెరక | కెచ్చల కోటిరెడ్డి తండ్రి సన్యాసిరెడ్డి | కెచ్చల కోటిరెడ్డి తండ్రి సన్యాసిరెడ్డి కదల గోపిరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | ఆర్. యఫ్ | ఆర్. యఫ్ | 18 | 17/1 | తాటి-24 |
| | | 4.50 | 4.50 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

వార్త

రాజకీయాలు సాధువుల కోసం,
సన్యాసుల కోసం కాదు.

-లోకమాన్య బాలగంగాధర్ తిలక్

# 'చూసే' వారే కానీ చేసేవారేరి?

అవసరానికి రాని చుట్టాన్నే కాదు దేవుడిని సైతం వదిలివేయలేమని సుమతీ శతకకారుడు అన్నారు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలివి. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాల్సిన బాధ్యత గుర్తు చేసేందుకే సుమతీ శతక కారుడు ఈ వ్యాఖ్యలు చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రజానాయకుల అందరిపై ఉంది. హోదా అనేది సౌకర్యాలు అనుభవించడానికే కాదు, అంతకుమించిన బాధ్యత ఉంటుంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి సృష్టిస్తున్న బీభత్సంతో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను ఆదుకోవడంలో ప్రజాప్రతినిధులు మాటలు తప్ప చేతలు అంతగా చూపడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత రెండు,మూడు వారాలుగా కురుస్తున్న అకాల వర్షాలతో చేతికి అందాల్సిన పంట నీటిపాలైంది. ఒకటి, రెండు కాదు, వందలు, వేలుకాదు తెలంగాణలోని దాదాపు పది లక్షల ఎకరాలు నీటమునిగినట్లు ప్రాథమిక అంచనాను బట్టితెలుస్తున్నది. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. పెట్టుబడి అంతాపెట్టి చేయాల్సిన కష్టమంతా చేసిన తర్వాత ఇక పంటలు నూర్పిడిచేసి మార్కెట్‌కు తీసుకువెళ్లి అమ్ముకుందామనుకున్న దశలో ఈ అకాల వర్షాలతో నీటిపాలయ్యాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కళ్లముందే నీటిలో కొట్టుకుపోతుంటే ఆ అన్నదాతలు పడిన, పడు తున్న వేదన వర్ణించలేం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థికసహాయం ప్రకటించింది.ఈ నెలపన్నెండో తేదినుండి పంపిణీ చేయబోతున్నారు. అయితే నష్టపోయిన రైతుల గుర్తింపులో కొందరు అధికారులు సమగ్రంగా వివరాలు సేకరించలేక పోతు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముప్పైశాతం నష్టపోతే ఎలాంటి పరిహారం ఉండదని కొన్నిప్రాంతాల్లో చెప్తున్నట్లు సమాచారం. మరి కొన్ని ప్రాంతాల్లో రాజకీయ ఒత్తిడిలకు లోబడి నిర్ణయాలు తీసుకుంటుండడంతో అర్హులైన కొందరు రైతులు నష్టం జరుగుతున్నదని ఆరో పణలు వస్తున్నాయి. ఇక కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. చాలామంది కౌలురైతులు రికార్డుల్లో నమోదు చేసుకోలేదు. భూయజ మానులు అందుకు అంగీకరించకపోవడంతో నోటిమాట పైనే కౌలుకు తీసు కొని సాగుచేసుకున్నారు. రికార్డుల్లో లేకపోతే తాము ఏమీచేయలేమని కొందరు అధికారులు స్పష్టం చేస్తున్నా రు. దీంతో వారిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక కేంద్ర పెద్దలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు గురిచేస్తున్నాయి. ఇంత పెద్దఎత్తున నష్టం జరిగి రైతులు అష్టకష్టాలుపడుతుంటే కనీసం ఆకాశ మార్గంలోనైనా వచ్చి హెలికాప్టర్‌లో నుంచి తొంగిచూసే సమయం, తీరిక కూడా లేకపోవడంపై తీవ్రవిమర్శలు వస్తున్నాయి. కష్టాల కడలిలో ఉన్న వారిని ఆదుకునేందుకు కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి తాత్కాలిక సహాయం కూడా ప్రకటించక పోవడం దురదృష్టకరం. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు తాత్కాలిక సహాయం ప్రకటించిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. ఈసారి ఆ కోణంలో ఆలో చించి, చేయూతనందించకపోడం దురదృష్టకరం. ఇక ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు ఆయా జిల్లా కలెక్టర్లు ఎంతో చొరవ తీసుకొని పరిస్థితులను పరిశీలించి అన్నార్తులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టేవారు. అవ సరం అనుకుంటే అక్కడక్కడే కొన్ని నిధులు మంజూరు చేసి ఆదుకునే ప్రయత్నం చేసేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అన్నింటికి పై అధికారుల ఆదేశం కోసం ఎదురుచూస్తున్నారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపో తున్నారు.దీంతో కొన్నిప్రాంతాల్లో పరిస్థితి విషమిస్తున్నది. ప్రజాప్రతినిధులెందరో పరామర్శల పేరుతో బాధితులను ఓదార్పులతో వాచావాత్సల్యం చూపిస్తున్నారు. దీనికితోడు స్వచ్ఛంద సంస్థలను సమాయత్తపరిచి కార్యోన్ముఖులను చేసి రంగంలోకి దించడంలో కూడా అధికా రులు ఆశించిన మేరకు పనిచేయడంలేదనే చెప్పొచ్చు.మరో రెండు,మూడు రోజులు ఈవర్షాలు కొనసాగడంతోపాటు బంగాళాఖాతం లో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారి విరుచు కుపడే అవకాశాలున్నట్లు వాతావరణ పరిశోధనా కేంద్రాలు ఇప్పటికే హెచ్చరిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ, అతి భారీవర్షాలు కురిసే సూచనలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. ఈ వార్తలు బాధితులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే నీళ్లల్లో నాని నామ మాత్రంగా నిలిచి ఉన్నఇళ్లు ఈ తుఫాన్‌దాటికి తట్టుకోగలు గుతాయా అనేది అనుమానంగా ఉంది. ఇక రోజువారీ కూలీల పరిస్థితి చిన్నాచితక వ్యాపారుల పరి స్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇలాంటి పరిస్థితు ల్లో వారికి కావాల్సింది తక్షణ సహాయం. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన సమయమిది. ముందుగా ధాన్యం కొనుగోలును యుద్ధప్రాతిపదికపై పూర్తి చేయాలి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించ డం ఆహ్వానించదగిన పరిణామం. రబీ సీజన్ ఈ నెలతో ముగుస్తుంది.మళ్లీ ఖరీఫ్‌కు సమాయత్తం కావాల్సిన తరుణమిది. ఈ దశలో వారికి సాగుకు పెట్టుబడి అవసరం. అందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. నష్టపోయిన రైతులకు కొంతమేరకైనా రుణాలు మాఫీతోపాటు రీషెడ్యూల్ చేయాలి. కొత్త రుణాలు మంజూరు చేయించాలి. ఇలా ఎన్నో సమస్యలు వారిని వేధిస్తున్నాయి. దీన్ని రాజకీయంగా వాడుకునేందుకు కొందరు నాయకులు, పార్టీలు ఉండనే ఉన్నారు. ముఖ్యంగా కేంద్రప్రభుత్వం చొరవచూపాలి. మీనమేషాలు లెక్క పెట్టకుండా పరామర్శలతో ముగించకుండా ఆపదలో ఉన్న అన్నదాతలకు చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా అక్కరకు రాని చుట్టం... ప్రజలకు గుర్తురాక తప్పదు.

> తాను చెప్పిన మాటలపై
> రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు
> కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే
> అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

> రచయిత మేధావిలా ఆలోచించాలి
> కానీ, సగటు మనిషికి
> అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### అమరావతికి కూడా శంకుస్థాపన!

**నాలుగు** సంవత్సరాలుగా చేష్టలుడిగి, ఇప్పుడు గత ప్రభుత్వంలోఅన్ని ఏర్పాట్లుచేసుకున్నా, శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరల శంఖుస్థాపన చేయడం, పత్రికల్లో భారీ ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. పనిలోపనిగా అమరావతికి కూడా ఓ శంఖుస్థాపన రాయివేస్తే ప్రజలకు రాజధాని లేదన్న ఆందోళన తొలగిపోతుంది. ఎన్నికల్లో గెలిపిస్తే బ్రహ్మాండమైన రాజధాని నిర్మిస్తామని నమ్మబలకవచ్చు. అక్కడ సొంతంగా ఇల్లు కలిగి ఉండడం, నాలుగేళ్లుగా అక్కడి నుంచే మచ్చలేని పాలన ఇచ్చినందున ధైర్యంగా ముందుకు వెళ్లవచ్చు. కాపురాలు ఎక్కడ పెట్టుకున్నా ప్రజలకు పట్టింపు లేదు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ముంచుకొస్తున్న నీటి ఎద్దడి!

**అధికవర్షాలు,** అకాల వర్షాలు,వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు తాగునీటి సమస్య చాలా జటిలంగా మారింది. కోస్తా జిల్లాల్లో నగరాల నుండి వస్తున్న మురుగు నీరు అంతా కాలువల ద్వారా గ్రామాల్లో చెరువులకు చేరడం,అదే నీటిని సరిగాశుద్ధి చేయకుండా గ్రామీణులకు సరఫరా చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కామెర్లు, ఇతర వ్యాధులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సముద్ర తీరప్రాంతంలోని వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. అలాగే మెట్ట ప్రాంతాలలోని గ్రామాలకు కూడా నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ట్యాంకర్లతో సరఫరా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.పాలకులు గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే తాగునీటిజలాశయాలను, ట్యాంకులను తరచూ శుద్ధి చేయాలి. ఆధునికసాంకేతిక పరిజ్ఞానంతో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### న్యాయస్థానాల తీర్పులు గౌరవించాలి

**రాష్ట్రంలో**అమరావతి రాజధాని గ్రామాల్లో కోర్టుతీర్పులకు విరుద్ధంగా సి.ఆర్.డి.ఎ అధికారులు ఇళ్ల స్థలాల పనులను ప్రారంభించడం సబబుకాదు. ఈఅధికారులు న్యాయస్థానాల తీర్పులు గౌరవించకపోతే కోర్టుమెట్లు ఎక్కాల్సి ఉంటుందని గ్రహించాలి.ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులను మరింత క్షోభకు గురిచేయడం పాలకుల రాక్షస సంస్కృతికి అద్దంపడుతున్నది. ఈ పోకడలుప్రజాస్వామ్యవ్యవస్థకుమంచిదికాదు. న్యాయ స్థానాల తీర్పులుఉల్లంఘిస్తే తగినమూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టెట్ ఉత్తీర్ణులు

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు ఇస్తుండటంతో ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైనవారు గంపెడాశలు పెట్టుకున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ఖాళీల భర్తీకి టీచర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ కూడావెలువడుతుందని భావించారు. నోటిఫికేషన్ వెలువడే సూచనలులేకపోవడంతో వారంతా నిరాశానిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం2016 నుంచి ఇప్పటివరకు మూడుఉపాధ్యాయ అర్హతపరీక్షలు నిర్వహించింది. 2016,2017ల్లో నిర్వహించిన టెట్‌లలో రెండు లక్షల మందికిపైగా ఉత్తీర్ణులయ్యారు. 2022 జూన్‌లో నిర్వహించిన టెట్‌లోమరో రెండులక్షల మందికిపైగా ఉత్తీర్ణులయ్యారు. మూడుపరీక్షల్లో నాలుగు లక్షల మందికి పైగా అర్హత సాధించినా ఇప్పటివరకు ప్రయోజనం లేకుండాపోయింది. ఏడేళ్లుగా టీఆర్టీ నోటిఫికేషన్ కొరకు ఎదురుచూస్తూనే ఉన్నారు. వెంటనే నియామక నోటిఫికేషన్ ఇవ్వాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బస్సుల సమాచారం

**టిఎస్ఆర్టీసీ** ప్రయాణికుల సౌకర్యం బస్సుల రాకపోకల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ట్రోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలి. ఏ బస్సు ప్పుడు వస్తుంది, ఎన్ని గంటలకు వస్తుంది, బస్సు ప్రస్తుత లోకేషన్ వంటి సమాచారం ప్రయాణికులకు అందుబాటులో ఉండాలి.బస్సుల నంబర్లు టిఎస్ఆర్టిసియాప్ ద్వారా లోకేషన్ తెలుసుకునే విధంగా ఉండాలి. రైళ్ల సమాచారం ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలుసుకునే విధంగా అదేతరహాలో ప్రయాణికులకు బస్సుల సమయపాలన వివరాలు తెలుసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పెరుగుతున్న నేరాలు

నేరాలు,హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి.తమకి, తమ కుటుంబానికి అన్యాయంచేశారనే కారణంవల్ల, ప్రేమవ్యవహారాలవల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలోటెక్నాలజీ బాగా అభివృద్ధిచెందింది. తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలు చేస్తూ ఉండవచ్చు. కానీ సెల్ ఫోన్ లోకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి హత్య అనే ఆలోచన రాకుండా బతకడం మంచిది.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరుద్యోగితపై అన్ని ప్రభుత్వాలది అదే వైఖరి!

**ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమంలో ఉపాధి ఉద్యోగాల కల్పన ప్రధానమైన అంశంగా,అజెండగా మారనంతకాలం నిరుద్యోగానికి పరిష్కారం దొరకదు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్టు ప్రకారం రాబోయే ఐదేళ్లలో 1.4 ఉద్యోగాలకు కోతపడే అవకాశం ఉందని చెబుతున్న నేపథ్యంలో ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఏర్పడే ఛాయలు కనిపిస్తున్న సందర్భంలో ఉపాధికల్పన ప్రభుత్వాలకు కత్తిమీద సాము లాంటిదే. కానీ జాబ్‌లెస్ గ్రోత్ ఈజ్ జాయ్ లెస్ గ్రోత్. కాబట్టి ఉపాధి కల్పన విషయంలో ప్రభుత్వాలు మరింత పటిష్టమైన ప్రణాళికతో ముందుకు రావలసిన అవసరం ఉంది.**



డాక్టర్ తిరునహరి శేషు

అన్ని సమస్యలకు మూలం ఆర్థిక సమస్యలే అని మార్క్స్ భావించాడు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలకు ఎదురవుతున్న అత్యంత ప్రధానమైన తీవ్రమైన ఆర్థిక సమస్యలలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన ఒకటి. 17వ శతాబ్దానికి ముందు ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణ ఉద్యోగిత ఉంటుందని ఆర్థికవేత్తలు భావించారు. కానీ 1929లో అమెరికాలో వచ్చిన ఆర్థిక మాంద్యం తర్వాత నిరుద్యోగం అనేది దేశాలకు ఒక కొరకరాన్ని కొయ్యగా మారిందనే చెప్పాలి. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకి నిరుద్యోగం ఒక సమస్య కానీ ఆ సమస్య తీవ్రతలో మాత్రమే తేడాలున్నాయి. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో దేశంలో ఎనిమిది శాతంకంటే ఎక్కువ నిరుద్యోగితారేటు నమోదు అయితే కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్నా నిరుద్యోగిత రేటు ఏడు శాతంకంటే ఎక్కువగానే ఉంటుందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ లాంటి సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఉపాధి రహిత వృద్ధి (జాబ్‌లెస్ గ్రోత్) కొనసాగడం జనాభా అధిక రేటులో పెరగడం ప్రభుత్వాలు రూపొందించిన ఉపాధికల్పన విధానాలు,స్వయం ఉపాధి కోసం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు పథకాలు సత్ఫలితాలు ఇవ్వకపోవడమే నిరుద్యోగానికి ప్రధాన కారణాలు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. భారతదేశంలో సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత ప్రైవేట్ రంగం మూలధన సాంద్రత పద్ధతులను ఉపయోగించడం వలన ఆశించి స్థాయిలో ఉపాధి ఉద్యోగఅవకాశాలను విస్తృతపరచలేకపోయింది. మరొకవైపు ప్రభుత్వరంగం కుచించుకుపోవడం ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం వలన గత 45 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత స్థాయికి నిరుద్యోగిత పెరిగిపోయిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ అభిప్రాయపడింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న మాంద్యపరిస్థితుల వలన వేలాది మంది ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోతుంటే ప్రభుత్వరంగంలో ఏర్పడుతున్న ఖాళీలను ప్రభుత్వాలు భర్తీ చేయకపోవడం వలన దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతున్నది. కేంద్ర ప్రభుత్వ శాఖలలో 2021నాటికి దరిదాపు 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని లోక్‌సభ సమావేశాలలో ప్రభుత్వమే ప్రకటించింది. అలాగే 2024 నాటికి కేంద్ర ప్రభుత్వశాఖలలో దరిదాపు 15 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలుఏర్పడతాయి అనేది ఒక అంచనా. అలాగే వివిధ రాష్ట్రాలలో కూడా లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీని ఆర్థిక భారంగా భావించి భర్తీ చేయడం లేదనేది వాస్తవం. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే క్యాడర్ స్ట్రెంత్ ప్రకారంగా ఒక లక్ష 95వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని బిశ్వాల్ కమిటీ చెబుతుంటే ప్రభుత్వం మాత్రం వాటిలో సగం ఉద్యోగాలభర్తీకిమాత్రమే ముందుకు వచ్చింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ ఉపాధి కల్పన విధానాల వలన దేశంలో 7.4 శాతం నిరుద్యోగితా రేటు నమోదయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తన 2023 రిపోర్టులో ప్రకటించింది. జాతీయ సగటు కంటే 12 రాష్ట్రాలలో నిరుద్యోగితా రేటు ఎక్కువ. అలాగే హర్యానా, రాజస్థాన్, బీహార్, ఢిల్లీ, జార్ఖండ్



రాష్ట్రాలలో నిరుద్యోగిత రేటు 20 శాతం కంటే ఎక్కువగా ఉంది అని సిఎంఐఈ ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. దేశంలో ఏ ఎన్నికలు జరిగినా నిరుద్యోగ ఉపాధి కల్పన, ఉద్యోగాల భర్తీ ప్రధాన అజెండాగా నిలుస్తుంది.అంటే దేశంలో రాష్ట్రాలలో నిరుద్యోగ సమస్య ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే కేంద్రప్రభుత్వ హామీతోపాటు రాష్ట్రాలు కూడా లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలు ఎన్నికల వాగ్దానాలుగా మిగిలిపోవడం ప్రభుత్వాలు ఆ విధంగా ఉద్యోగాల కల్పనకి ప్రణాళికలు, విధానాలు సిద్ధం చేయకపోవడంతో దేశంలో నిరుద్యోగం ఒక పెద్ద సమస్యగా మారిపోయింది. భారతదేశంలోని రాజకీయ పార్టీలు నిరుద్యోగాన్ని ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఒక రాజకీయ అస్త్రంగా మలుచుకొని రాజకీయాలు చేస్తున్నాయి. రోజ్‌గార్ మేళాలు కొలువుల జాతరలు నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించలేవు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకుముందు 80వేల ప్రభుత్వఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నిర్వహించిన పోటీ పరీక్షలలో అవినీతి పేపర్ల లీకేజీ వలన నిరుద్యోగులకు ప్రభుత్వంపై అపనమ్మకం ఏర్పడటమే కాకుండా లక్షలాది మంది నిరుద్యోగులు నిరాశకు గురైనారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైతే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దాన్ని రాజకీయ అవకాశంగా మలుచుకుంటున్నాయి. కానీ బిజెపి అధికారంలో ఉన్న హర్యానాలో 37 శాతం నిరుద్యోగిత కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో 28 శాతంతో దేశంలో ఆ రెండు రాష్ట్రాలు నిరుద్యోగితలో మొదటి రెండు స్థానాలలో ఉన్నాయని సెంటర్‌ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ తన నివేదికలో పేర్కొంది. అంటే దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో విఫలమైనాయి అనేది వాస్తవం. అదనపు జనాభా ఒక ఆర్థిక నరకాన్ని సృష్టిస్తుందని ప్రఖ్యాత జనాభా ఆర్థికవేత్త మాల్తస్ అభిప్రాయపడ్డారు. చైనాలో కూడా జనాభా 142 కోట్లకుపైగా ఉన్నా అది ఆదేశ అభివృద్ధికి ఆటంకంగా మారకపోవడానికి ప్రధాన కారణం ఆ దేశం నైపుణ్యాలు కలిగిన జనాభాను కలిగి ఉండటమే. తమ దేశంలో 90 కోట్లకుపైగా నైపుణ్యం కలిగిన వారు ఉన్నారు కాబట్టి నిరుద్యోగం అనేది చైనాకు ఒక సమస్యకాదని ప్రభుత్వం భావిస్తుంది. భారతదేశం ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థికవ్యవస్థగా ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగినా ఉపాధి ఉద్యోగ అవకాశాలను విస్తృతపరిచి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించలేకపోతే సాధించిన అభివృద్ధి నిష్ప్రయోజనమే. నిరుద్యోగ సమస్యను రాజకీయ అవకాశాలను సృష్టించే సమస్యగా కాకుండా ఉపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను క్రమం తప్పకుండా భర్తీ చేయడం ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ప్రాధాన్యత ప్రోత్సాహకాలు ఇవ్వడం స్వయం ఉపాధి కార్యక్రమాలను చేపట్టడం నైపుణ్యాలను పెంచడం లాంటి చర్యల ద్వారా కొంత మేరకు నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించే అవకాశంఉంది.కానీ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమంలో ఉపాధి ఉద్యోగాల కల్పన ప్రధానమైన అంశంగా అజెండగా మారనంతకాలం నిరుద్యోగానికి పరిష్కారం దొరకదు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్ ప్రకారం రాబోయే ఐదేళ్లలో 1.4 ఉద్యోగాలకు కోతపడే అవకాశం ఉందని చెబుతున్న నేపథ్యంలో ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఏర్పడే ఛాయలు కనిపిస్తున్న సందర్భంలో ఉపాధి కల్పన ప్రభు త్వాలకు కత్తిమీద సాము లాంటిదే. కానీ జాబ్‌లెస్ గ్రోత్ ఈజ్ జాయ్ లెస్ గ్రోత్. కాబట్టి ఉపాధి కల్పన విషయంలో ప్రభుత్వాలు మరింత పటిష్టమైన ప్రణాళికతో ముందుకు రావలసిన అవసరంఉంది.●

# పెరుగుతున్న జనాభాతో వనరులపై ఒత్తిడి!

పసుపులేటి వెంకటేశ్వరరావు

భారతదేశంలో జనాభా పెరుగుతూనే ఉంది. ఈ యేడాది మధ్య నాటికి భారత్ జనాభా 142 కోట్ల 86 లక్షలకు చేరుకోనుందని, ఇది చైనా జనాభా కంటే 29 లక్షలు ఎక్కువగా ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి. పెరుగుతున్న జనాభాతో, దేశ వనరులపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. కాబట్టి విధాన రూపకల్పనకు సంబంధించి సవాళ్లు పెరుగుతాయి.ఒత్తిడిని తగ్గించేందుకు గృహ, రవాణా, ఆరోగ్యం, విద్యాసౌకర్యాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను విస్తరించాల్సి ఉంటుంది. పెరుగుతున్న జనాభా కారణంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారిసంఖ్య పెరగవచ్చు. భారతదేశ వృద్ధుల జనాభా 65 ఏళ్లపైబడిన వారు. మొత్తం జనాభాలో కేవలం ఏడుశాతం మాత్రమే ఉన్నారు. వృద్ధులకు ఆరోగ్య సౌకర్యాలు పెద్ద సవాలుగా మారుతాయి. ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ యేడాది మధ్య నాటికి ప్రపంచంలో చైనా కంటే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించనుంది. సంవత్సరం మధ్యనాటికి, భారతదేశ జనాభా 142 కోట్ల 86 లక్షలకు చేరుకుంటుందని, ఇది చైనా జనాభా కంటే 29 లక్షలు ఎక్కువగా ఉంటుందనిఅంచనా. 2011 సంవత్సరం నుంచి భారతదేశంలో జనాభా గణన జరగలేదు. కాబట్టి ఈ సమయంలో భారతదేశ జనాభా గురించి అధికారిక సమాచారం అందుబాటులో లేదు. కానీ 2020 సంవత్సరంలో నేషనల్ కమిషన్ ఆన్ పాపులేషన్ జనాభా అంచనాలపై ఒక నివేదికను విడుదల చేసింది. 2011, 2036 మధ్య అంటే 25 సంవత్సరాలలో భారతదేశ జనాభా 121 మిలియన్ల నుంచి 152 మిలియన్లకు పెరుగుతుందని పేర్కొంది. దీని ఫలితంగా జనాభా సాంద్రత చదరపు కిలోమీటరుకు 368 నుంచి 463 మందికి పెరుగుతుంది. అయితే భారతదేశంలో మునుపటి కంటే ఎక్కువ మంది ఎక్కువ కాలం జీవిస్తున్నారని, దేశంలో తక్కువ మంది పిల్లలు పుడుతున్నారని, దీని కారణంగా భారతదేశ జనాభా వృద్ధి రేటు తగ్గుతోందని నిపుణులు అంటున్నారు. వృద్ధి రేటు తగ్గినప్పటికీ భారతదేశ జనాభా పెరుగుతూనే ఉంది.అటువంటి పరిస్థితిలో దేశం అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంది. నానాటికీ పెరుగుతున్న జనాభా కారణంగా ఉత్పన్నమయ్యే అతిపెద్ద సవాలు సహజ వనరులపై పెరుగుతున్న ఒత్తిడి. సహజ వనరులలో భూమి, నీరు,అడవులు, ఖనిజాలు ఉన్నాయి. జనాభా పెరుగుదల కారణంగా ఈ వనరులు అవసరానికి మించి ఉపయోగిస్తున్నారు. ఫలితంగా వ్యవసాయ ఉత్పాదకతతోపాటు నీటికొరత ఏర్పడడమేకాకుండా పర్యావరణం



కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. పెరుగుతున్న జనాభా కారణంగా గృహ, రవాణా, ఆరోగ్యం, విద్యాసౌకర్యాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను విస్తరించాల్సిన అవసరం కూడా పెరుగుతుంది. భారీ జనాభా అవసరాలను తీర్చడం చాలా కష్టమైన పని అవుతుంది. జనాభాలో ఎక్కువమంది ప్రజలు దుర్భరమైన పరిస్థితుల్లో జీవించవలసి వస్తుంది. అధిక జనాభా కారణంగా పనిచేయగల సామర్థ్యం ఉన్నవారు కూడా పెద్ద సంఖ్యలో ఉంటారు. ఇంత మందికి ఉపాధి కల్పించడం పెద్ద సవాల్‌గా మారింది. నేటికీ భారతదేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోంది. నానాటికీ పెరుగుతున్న జనాభా కారణంగా భవిష్యత్తులో ఈ సమస్య తీవ్రరూపం దాల్చవచ్చని తద్వారా కరువు కాటకాలు ఏర్పడుతాయి. ఉపాధి లేకపోవడం వల్ల ఆర్థిక అసమానత, పేదరికాన్ని పెంచడానికి పనిచేస్తుంది. దీని కారణంగా సామాజిక అశాంతి వ్యాప్తి చెందుతుంది. అధిక జనాభాకు విద్య,నైపుణ్యం కల్పించడం పెద్దసవాలే. ఎందుకంటే విద్యాసంస్థలు కాలక్రమేణా అవసరమైన వ్యక్తుల సంఖ్యకు అవగాహన కల్పించే నైపుణ్యం కల్పించే సామర్థ్యాన్ని కలిగిఉండకపోవచ్చు. దీని కారణంగా విద్యలో నాణ్యత లోపించి మెరుగైన ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. పేదరికం, అసమానత, పెరుగుతున్న జనాభా కారణంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య పెరగవచ్చు. దీనితోపాటు ఆదాయ అసమానతలు కూడా పెరిగే ప్రమాదం ఉంది. పేదరికాన్ని తగ్గించే ప్రయత్నాలను కానీ, పథకాలను కానీ సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేయడం కూడా పెద్ద సవాలుగా మారుతుంది. మొత్తం మీద ఇది ప్రజల జీవన ప్రమాణాలలో లోతైన అసమానతలకు దారితీస్తుంది. వారి ఆరోగ్యం, విద్యను పొందగలుగుతుంది. పర్యావరణ సమస్యలు పెరుగుతాయి. పెరుగుతున్న జనాభా కారణంగా పర్యావరణంపై కూడా ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. పర్యావరణ పరిరక్షణకు అటవీ నిర్మూలన, వాయుకాలుష్యం, నీటి కాలుష్యం ప్రధాన సవాళ్లుగా మారుతాయి. భారతదేశ జనాభా పెరుగుదల రేటు మందగిస్తుంది. అయితే అటువంటి పరిస్థితిలో ప్రజల కోసం సమర్థవంతమైన విధానాలు, ప్రణాళికలను రూపొందించడం, అమలు చేయడం ప్రభుత్వాలకు పెద్ద సవాలు. భారతదేశంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా, వనరులను సమానంగా పంపిణీ చేసేలా, సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించగలిగేలా విధానాలు, ప్రణాళికలను రూపొందించడం ప్రభుత్వాలకు మరింత కష్టమవుతుంది. పెరుగుతున్న జనాభాకుసంబంధించిన ఆందోళన కారణంగా అనేకరకాలసామాజిక సవాళ్లు ఉత్పన్నమవుతాయి.అధిక జనాభా రద్దీని పెంచడమే కాకుండా పట్టణీకరణ పెరిగినప్పటికీ దీని కారణంగా నేరాలు పెరుగుతాయి. శాంతిభద్రతలను నిర్వహించడం కూడా కష్టమవుతుంది. భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు సంబంధించి వివిధఆందోళనలు లేవనెత్తుతున్నాయి.ఏదేమైనా ముందస్తు ప్రణాళికలతో ఆయాసవాళ్లను ఎదుర్కొనే దిశగా పలుకీలక నిర్ణయాలను పాలకులు అమలుచేయాల్సిన అవసరం ఎంతైనాఉంది.●

# సింగరేణి గనికార్మిక జీవితాలు చీకటిమయం!

జె. సీతారామయ్య

నేటి సింగరేణి మండలం అనిపిలిచే కారేపల్లి మార్పు బొగ్గుగనుల వల్లనే అనేది స్పష్టం. బ్రిటిష్‌పాలన కాలంలో 1871లో అడవులగుండా భద్రాచలం యాత్రకు పోతున్న ప్రయాణికులు బొగ్గుట్ట సమీపాన విశ్రాంతి కోసం ఆగినప్పుడు వంట చేసుకునేందుకు కట్టెలతో పొయ్యిరాళ్లను పెట్టుకొని వంటచేస్తున్న సమయంలో రాళ్లు మండడాన్ని వారు గమనించారు. ఆ విషయాన్ని విన్న బ్రిటిష్ ప్రభుత్వం ఆ రాళ్లను తెప్పించి సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ విలియం కింగ్ పరిశీలన చేసి బొగ్గును కనుగొన్నాడు. నల్లబంగారం దండిగా ఉన్నందుననే ఇల్లందు బొగ్గుట్ట అయింది. 1883లో బొగ్గుట్టలో బొగ్గు తవ్వకానికి భూగర్భ గనులను తెరిచారు. ఆనాడు ఇల్లందులో బొగ్గు తవ్వకం ప్రారంభమై నేటికీ 150 ఏళ్లు కావస్తున్నది.నేడు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కొమరం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు విస్తరించిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ విస్తరించినది. సింగరేణికి జన్మనిచ్చి ఇల్లందు నేడు పాలకులు అనుసరిస్తున్న తప్పుడు విధానాలతో మూసివేస్తే కార్మికులు లేక స్మశానంలో ఉన్నట్లు బోరున విలపిస్తున్నది. ప్రారంభంలో ఇల్లందులో 44 బొగ్గు బావులు తీయడం జరిగింది. 1991 ముందు వరకు కూడా ఇల్లందులో పదిహేను వేలమందికిపైగా బొగ్గుగని కార్మికులు ఆరు బొగ్గుబావులు ఉండేవి. నేడు 500కు మించి కార్మికులు లేరంటే సింగరేణి కన్నతల్లిబొగ్గుట్ట పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. బావుల మూసివేతకు కార్మికులు లేకపోవడానికి ప్రధాన కారణం యాజమాన్యం, ప్రభుత్వాలకు ఉపరితల గనులు (ఓపెన్‌కాస్ట్)లపై ఉన్న మోజువల్లనే జరిగింది. 1991లో పివి నరసింహారావు ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలు, నూతన పారిశ్రామిక విధానాల పేరుతో తెచ్చిన సరళీకరణ విధానాల ఫలితంగా బొగ్గురంగంలో అనవసర యాంత్రీకరణ కొరకు అవసరం లేని ఓపెన్‌కాస్టలను ప్రవేశపెట్టారు. మనదేశంలో భూగర్భగనులతో చేసే బొగ్గు తవ్వకాన్ని గాలికి వదిలిన ప్రభుత్వాలు 200 మీటర్లపైన ఉండే బొగ్గు తీయగలిగిన ఓపెన్ కాస్టలను అనుసరిస్తున్నారు.ఓపెన్ కాస్టలలో అధునాతన యంత్రాలను తెచ్చి తక్కువ మంది కార్మికులను వినియోగించి పంట పొలాలు, పర్యావరణాన్ని దెబ్బతీసి తీవ్రనష్టం చేసే ఓపెన్‌కాస్టలతో కొంతకాలం బొగ్గు తవ్వకాలు జరిగాయి. నేడు కోయగూడెం ఓపెన్‌కాస్ట్ మొదలుకొని అనేక ఓపెన్ కాస్టలను ప్రైవేట్ సంస్థలకు ప్రభు



త్వాలు అప్పగించాయి. ఇందులో బొగ్గు తవ్వకంతోపాటు గనిలో ఉన్న అన్ని పనులను కాంట్రాక్టర్ల ద్వారా చేయించి కేవలం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అనే బోర్డు మాత్రమే పెట్టి సూపర్వైజర్ చేసేందుకు కొందరు అధికారులను నియమించడం జరుగుతుంది. ఓపెన్‌కాస్టల కారణంగా పైపైనున్న బొగ్గును తవ్వి తదుపరి మూసివేయడం జరుగుతుంది. ప్రస్తుత ఓపెన్ కాస్ట్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 21 ఏరియా, 24 ఏరియా, స్టటిఫిట్ రియా, కొత్త పూసపల్లి, పాత పూసపల్లి, చెరువు కట్ట ఏరియా తదితర అనేక గ్రామాలు ఓసి వల్ల సమాధి చేయబడుతున్నాయి. ఈ గ్రామాలలో నివసిస్తున్న సుమారు 25వేల మంది ప్రజలు నిర్వాసితులు కానున్నారు. అంతేకాకుండా పంటలు పండించే 3,000 ఎకరాల భూములను ఓసితో కోల్పోవడం జరుగుతుంది. ఓపెన్ కాస్ట్‌కు సంబంధించి వేలాది ఎకరాల భూములు కోల్పోయి, ఇండ్లు కోల్పోయి, నిర్వాసితులుగా మారుతున్న రెండు జిల్లాల ప్రజలకు న్యాయం జరిగేది శూన్యం మాత్రమే. నష్టపరిహారం ఇస్తామనే మాటలు దగాకోరు పలుకులు మోసంతో కట్టె నీటి మూటలు మాత్రమే. ఇంతనష్టం జరిగినా ఓసి కొరకు 300 కోట్లు ఖర్చు పెట్టి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించే ఈ ఓసి జీవితకాలం ఐదు సంవత్సరాలు మాత్రమే. ఈ ఓపెన్ కాస్ట్ వల్ల నిర్వాసితులైన ప్రజలకు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నష్టపరిహారం చెల్లించబడలేదు. నష్టపరిహారం కోసం ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తున్నది. సింగరేణిని బతికించుకునేందుకు సింగరేణికి జన్మనిచ్చిన బొగ్గుట్టను కాపాడుకునేందుకు పూనుకోవాలని ఇల్లందు ప్రాంత ప్రజలు, కార్మికులు కోరుకుంటున్నారు. ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ఇందుకు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. సింగరేణికి జన్మనిచ్చిన ఇల్లందుకు ద్రోహం తలపెట్టవద్దని, ఇల్లందు ప్రాంతంలో భూతల్లి గర్భంలో దాగి ఉన్న బొగ్గును తవ్వేందుకు ఓపెన్ కాస్టల ఆలోచన మాని భూగర్భ గనులు తీసేందుకు సిద్ధం కావల్సిన అవసరం ఉంది. దీని ద్వారా బొగ్గుట్టలో జిల్లాలో తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ యువతీ యువకులకు సింగరేణిలో ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో ఆడుకొంటున్నాయి.ఎన్నికల సందర్భంలో తమ మేనిఫెస్టోలో యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ, తెలంగాణలో ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తామని కెసిఆర్‌లు అనేక సందర్భాల్లో హామీలు ఇచ్చారు. బొగ్గుట్టలో భూగర్భగనులను తవ్వకానికి పూనుకుంటే నిరుద్యోగ సమస్యను కొంత పరిష్కరించిన వారవుతారు. ప్రజాప్రయోజనాలు, దేశ ప్రయోజనాలు, సమాజప్రయోజనాల దృష్ట్యా భూగర్భ గనులవైపు ఆలోచనచేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

## సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సీతంరాజు సుధాకర్



విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన చేయనున్న సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ కలిశారు. అనంతరం ఆయన విశాఖపట్నం రాజకీయ పరిస్థితులను సీఎంకు వివరించారు.

## మీ కోసం.. మీ భరత్ కార్యక్రమం

### విశాఖ పార్లమెంటరీ ఇన్‌చార్జి శ్రీభరత్

విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

మీ కోసం మీ భరత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు మీ కోసం మీ భరత్ కార్యక్రమంలో భాగంగా 34వ వార్డులో ఉదయం అచ్చంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి లక్ష్మీదేవిపేట, జెండా చెట్టు, భూపేష్‌నగర్, తారకరామకాలనీ వరకు జరుగును. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్, విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొననున్నారు.




## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలి

### మహిళా పోలీసులతో సీపీ త్రివిక్రమ వర్మ సమావేశం






8లో

## భారతీయ అమెరికన్ల విలువ పెంచిన ప్రపంచ బ్యాంక్ అధ్యక్షునిగా అజయ్ బంగా ఎన్నిక



విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

ప్రపంచ దేశాలు అనేక ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్న సమయంలో వాటికి దిశానిర్దేశం చేసే ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా భారతీయ అమెరికన్ అజయ్ బంగా ఎన్నికవడం ఇండియా కు గర్వకానణం. ఇండియాలోని పుణె కంటోన్మెంటులో పంజాబీ సిక్కు సైనికాధికారి కుటుంబంలో జన్మించిన 63 ఏళ్ల అజయ్ పాల్ సింగ్ బంగా తరా వ్రత దేశంలోని అనేక నగరాల్లో విద్యాభ్యాసం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో కూడా చదివిన బేగా కిన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లి స్థిరప డ్డారు. అమెరికా పౌరుడయ్యారు. ఈ విషయం ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ దేశాలను ఆదుకోవడా నికి స్థాపించిన ప్రపంచ బ్యాంక్ గ్రూప్ అధ్యక్ష పదవికి కేవలే అమెరికన్లకు ఎన్నికయ్యే అవకాశం ఇవ్వడే, ఈ బ్యాంక్ జోడు సంస్థ అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సారధి పదవిని ఐరోపా దేశీయుడికే ఇవ్వడం ఆనవాయితీ. సాధారణంగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్ష పదవి బ్యాంకు బోర్డ్ ఆఫ్ గవన్నర్ల ఏకాభిప్రాయ సధనతో జరుగుతుంది. అయితే, ఈసారి 24 మంది బోర్డు సభ్యులు పాలొన్న ఓటింగ్ ద్వారా బంగా ఎన్నిక బుధవారం నిర్వహించారు. బోర్డులో సభ్యత్వం ఉన్న రష్యా ప్రతినిధి ఈ ఎన్నిక ఓటింగులో పాల్గొనలేదు. భారతదేశంలో పుట్టినాగాని కొన్నేళ్లు దేశంలో పనిచేసిన తర్వాత అమెరికా వెళ్లి అక్కడ పెప్సికో, మాస్టర్ కార్డ్ వంటి దిగ్గజ కంపెనీల్లో బంగా పనిచేశారు. అలా ఆయన అలా ఆయన అమెరికా పౌరుడుకావడం తో ప్రపంచ బ్యాంక్ సారధిగా ఎన్నికవడం వీలైంది.

### జూన్ 2 నుంచి ఐదేళ్లు పదవిలో

జూన్ 2 కొత్తపదవి స్వీకరించే బంగాను ఈ పదవికి బుధవారం ఎన్నుకునే ముందు సోమవారం ప్రపంచ బ్యాంక్ బోర్డు సభ్యులు నాలుగు గంటల పాటు ఆయనను ఇంటర్వ్యూ చేశారు. ఈ అత్యున్నత పదవికి బంగాను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫిబ్రవరి నెలాఖరులో ప్రతిపాదన రూపంలో నామినేట్ చేశారు. ఆయన నామినేషన్‌ను బ్యాంకు బోర్డు ఖరారు చేయడం భారతీయ అమెరికన్లతో పాటు భారతీయులకు గర్వకారణంగా భావిస్తున్నారు. గత పాతికేళ్లలో పలువురు భారతీయ మిగతా 7లో

## 7న ఏం కోడూరు మోదకొండమ్మ జాతర



7లో

## డిఫెన్స్‌కి సివిల్‌కి తేడా తెలియని సీఎం జగన్‌రెడ్డి

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

డిఫెన్స్‌కి సివిల్‌కి తేడా తెలియని సీఎం జగన్మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ ఆధాని డేటా సెంటర్లకు సీఎం జగన్ మళ్లీ శంకుస్థాపన చెయ్యడం సిగ్గుచేటని అన్నారు. అధికారంలోకి వచ్చిన 4ఏళ్ల తర్వాత రాజకీయ లబ్ధి కోసం శంకుస్థాపన చేశారు. అని అన్నారు. ప్రతిపక్షంలో జగన్ మాట్లాడిన మాటలకు ఆధికారంలో మాటలకు పొంతన లేదు అని ఎద్దేవా చేశారు. డిఫెన్స్ సివిల్‌కి తేడా జగన్‌కి తెలుసా అని ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రికి కనీస అవగాహన లేదనేది తెలుస్తుంది అని అన్నారు. ఊసరవెల్లి కూడా జగన్ లా రంగులు మార్చలేదు అని అన్నారు. పెట్టుబడుల సదస్సు జరిగి రెండు నెలలు అయ్యింది. ఇప్పటివరకు రివ్యూ కూడ నిర్వహించలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చెయ్యగల ధైర్యం ఉందా అని అడిగారు. దానిపై చర్చకు సిద్ధంగా ఉన్నాం మీరు సిద్ధమేనా అని అన్నారు. ప్రశ్నిస్తే టీడీపీ నేతల ఆస్తుల్ని ధ్వంసం




చేశారు. రుషికొండను ధ్వంసం చేశారు రాష్ట్రంలో రామోజీరావు ఆదిరెడ్డి లే చిట్ ఫండ్స్ కంపెనీలు నడుపుతున్నారా అని ప్రశ్నించారు. మిగతా వారు నడుపుతోంది కన్పించడం లేదా అని అన్నారు. ఇది ముమ్మాటికి కక్ష సాధింపు చేన్య ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది సిట్‌కు సంబందించిన మీకు అనుకూలంగా వచ్చిందని సంబరాలు చేసుకుంటున్నారు. చంద్రబాబు మిగతా 7లో

## ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిలో అదనపు వసతులు కల్పించాలి

### హార్బర్‌లో నియంతలా ప్రవర్తిస్తున్న ఫిషరీస్ జెడిను బదిలీ చేయాలి

విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్‌లో చూపడుతున్న అభివృద్ధి పనులు ఆస్తవ్యస్తంగా చేయడం జిల్లా మత్యశాఖ అధికారి నియంత ధోరణిపై మత్యకారులు పడుతున్న ఇబ్బందులను తెలియజేయడానికి గురువారం ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ వాసుపల్లి జానికీరామ్ సమావేశ ఏర్పాటు చేయడం జరిగింది. ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి కోసం తయారుచేసిన (డిపిఆర్) ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో మత్స్యకారుల అవసరాలను పరిగణలోకి తీసుకోకుండా కనీసం ప్రజాభిప్రాయం సేకరణ కూడా జరగకుండా తయారుచేసిన ముసాయిదా వలన ఫిషింగ్ హార్బర్ బోట్ యాజమానులకు మత్స్యకారులకు ఉపయోగం తక్కువగా ఉంటుందని, స్థలాభావం వలన అనేక సమస్యలతో ఉన్న మత్యపరిశ్రమలో మత్యకారులకు అవసరమైన నాలుగు అదనపు ఫింగర్ జెట్టీలు నిర్మించి బలవంతంగా మత్స్యకారులకు అండకట్టడానికి చూస్తున్నారని హుధూద్ సునామీ లాంటి ప్రకృతి విపత్తులను ఫిషింగ్ హార్బర్ లో తట్టుకొని నిలబడాలి అంటే కచ్చితంగా కాంక్రీట్ జెట్టీలు నిర్మించవలసిన అవసరం ఉందని దీనికిగాను డీపీఆర్లో మార్పులు చేయాలని అధ్యక్షుడు అసోసియేషన్ అధ్యక్షుడు జానకీరామ్ కోరారు. అంతేకాకుండా జిల్లా మత్స్యశాఖ అధికారిని నియంతృత్వ ధోరణి మత్స్యకారులకు కనీసం మిగతా 7లో



## స్నాప్ చాట్ ఖాతాను హ్యాక్ చేసి మహిళకు వేధింపులు

న్యూడ్ వీడియో కాల్,
సెక్సువల్ చాట్
చేయమని బ్లాక్ మెయిల్
-రంగంలోకి దిగిన సైబర్
క్రైమ్ పోలీసులు -ఎన్టీఆర్
జిల్లాకు చెందిన
నిందితుని అరెస్ట్



8లో

## తుపాను ముప్పు -మరి కొద్దిరోజులు భారీ వర్షాలే



విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో సైక్లోన్ ముప్పు పొంచి ఉంది. మరో నాలుగు రోజుల్లో మోచా తుఫాను ముంచుకు రానుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ఏడాది ఏర్పడనున్న తొలి సైక్లోన్ గురించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. ఓ వైపు ఆకాల వర్షాలు, మరో వైపు ముంచుకొస్తున్న తుఫానుతో మరి కొద్దిరోజులు ఏపీకు భారీ వర్షాలు తప్పదని తెలుస్తోంది ప్రస్తుతం భూమిపై సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో తమిళనాడు కర్ణాటక మీదుగా ఉపరిత ఆవర్తనం కొనసాగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గత రెండ్రోజులుగా భారీ వర్షాలు నమోదయ్యాయి. విశాఖ అనకాపల్లి, పల్నాడు, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో నిన్న బుధవారం భారీ వర్షాలు నమోదుయ్యాయి. కృష్ణా జిల్లా కంకిపాడులో అత్యధికంగా 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తూర్పు గోదావరి జిల్లా బొక్కవోలులో 95, 75 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.ఫలితంగా మరి కొద్దిరోజులు రాష్ట్రంలో భారీ వర్షాలుతప్పవని తెలుస్తోంది. బంగాళాఖాతంలో ఈ ఏడాది అంటే 2023 తొలి తుఫాను ఏర్పడనుంది. 7వ తేదీ నాటికి అల్పపీడనంగా, 8నాటికి వాయుగుండంగా ఆ తరువాత తుపానుగా మారనుంది. ఈ తుఫాను కోస్తాంధ్రాను తాకవచ్చని అంచనా ఉంది. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో మరి కొద్దిరోజులు భారీ వర్షాలు తప్పవని తెలుస్తోంది. రేపు ఏపీలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడునున్నాయి.

క్యాబేజీ బుట్టల
మాటున గంజాయి
-పుష్ప సినిమా
తరహాలో గంజాయి
రవాణా -పెందుర్తి
పోలీసుల
అదుపులో ఇద్దరు
నిందితులు

8లో

## వాళ్ళ రూటే... సపరేటు..!

ఇటీవలి కాలంలో సినిమాలను చూసి ఎంతోమంది అక్రమార్కులు ప్రభావితం అవుతున్నారన్న విషయం తెలిసిందే. సినిమాలో చేసినట్టుగానే గంజాయిని తరలించేందుకు ప్రయత్నిస్తున్నారు. పుష్ప సినిమా తరహాలో పోలీసులను పక్కదారి పట్టించి క్యాబేజీ మాటున గంజాయి రవాణా చేస్తే పోలీసులు గుర్తు పట్టలేరులే అని అనుకున్నారు. కానీ అనూహ్యంగా పోలీసుల తనిఖీల్లో గంజాయి ముఠాకు చెక్ పడింది.



## రొయ్య పిల్లలు ఉత్పత్తి కేంద్రాలు (హేచరీస్) తనిఖీలు

### కోస్టల్ ఆక్వా కల్చర్ అధారిటీ అధికారులు



7లో






విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం గురువారం కారు, బైక్‌లను అద్దెకు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభం చేసిన రైల్వే డిఆర్ఎం అనూప్‌సత్పతి

## పిచ్చుకలను పరిరక్షించుకుందాం : మేయర్ గొలగాని



గోపాలపట్నం, మే 4, (ప్రభాతవార్త):

పర్యావరణ సమతుల్యానికి ఉపయోగపడి, మానవాళి మనుగడకు సహకరించే పిచ్చుకల సంతతిని పరిరక్షించుకునే భాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో గ్రీన్ క్లైమేట్ టీమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పిచ్చుకల సంతతి పెరగడానికి కృషి చేద్దాం' అన్న కార్యక్రమంలో పాల్గొన్న ఆమె సంస్థ ఏర్పాటు చేసిన పిచ్చుక గూడులను, మట్టి పాత్రలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నానాటికి పిచ్చుకల సంతతి అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఎండల మండిపోతున్న ప్రస్తుత తరుణంలో చిన్నపాటి పక్షులైన పిచ్చుకలు దాహార్తితో అలమటించిపోతున్నాయన్నారు. వాటి దాహార్తిని తీర్చేలా ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్ల బాల్కనీలు, మేడలపై త్రాగునీటితో పాటు ఆహార గింజల సదుపాయాన్ని కల్పించాల్సి వుందన్నారు. పరి వంటలను నాశనం చేసే నల్లి పురుగులను, ఇళ్లల్లో హాని కలిగించే క్రిమి కీటకాలను భుజించడం ద్వారా పిచ్చుకలు మానవులకు ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. పూర్వం ఇంటి ముందు వరి కంకులను వేళ్లాడదీసేవారని, ఆ పద్ధతిని అమలుపరిస్తే పిచ్చుకలకు ఎంతో మేలు చేసిన వారిమవుతామన్నారు. ఈ విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సంస్థ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జెవి.రత్నం, జివిఎంసి కార్యనిర్వాహణాధికారి స్వరాజ్య లక్ష్మీ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## మండల గ్రామాలలో విద్యుత్ అంతరాయం నేడు

పాయకరావుపేట రూరల్, మే 4 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో 5వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ అంతరాయం కలుగనున్నట్లు అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ గురువారం తెలియచేసారు. 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నందు మరమ్మత్తుపనులలో భాగంగా పేట మండలం పిఎల్పురం, సీతారాంపురం, నామవరం, గుంటపల్లి గ్రామాలలో విద్యుత్‌సరఫరాకు అంతరాయం వాటిల్లనుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా ఎఈ రాజశేఖర్ ఈసందర్భంగా కోరారు.

## ఇకెవైసి వారికి తప్పనిసరి

పాయకరావుపేట, మే 4 ప్రభాతవార్త

పాయకరావుపేట ట్రెజరీ పరిధిలో ఫించన్లు పొందుతున్న లబ్దిదారులంతా తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని సబ్‌ట్రెజరీ అధికారి గురువారం తెలియచేసారు. చేయించుకోనివారు వెంటనే తమ ఆధార్‌కార్డు అలాగే గతంలో ఇచ్చిన ఫోన్ నెంబర్‌తో ట్రెజరీని సంప్రదించాల్సిందిగా ఈసందర్భంగా తెలియచేసారు.

## గ్రంథాలయాల్లో వేసవి శిక్షణా శిబిరాలు

పాయకరావుపేట, మే 4 ప్రభాతవార్త

పౌరగ్రంథాలయాలలోనూ ఈనెల 8వతేదీనుండి వచ్చేనెల జూన్ 11వతేదీవరకూ వేసవిశిక్షణా శిబిరాలు జరగనున్నట్లు హెచ్ఎం నరేష్ తెలియచేసారు. రాష్ట్రవ్యాప్తంగా పౌరగ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో 10నుండి 15సంవత్సరాల వయస్సుగల విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం 8నుంచి 12గంటలవరకూ వేసవిశిక్షణా శిబిరాల నిర్వహణ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంనకు సంభందించి కరపత్రాలను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయపరిషత్ చైర్మన్ మందపాటిశేషగిరిరావు ఎపిపౌరగ్రంథాలయశాఖ సంచాలకులు డాఎంఆర్ ప్రసన్నకుమార్ ఆవిష్కరించినట్లు తెలిపారు. గతంలో వేసవిశిక్షణా శిబిరాలు నిర్వహణ స్ఫూరితో ఆంధ్రప్రదేశ్ పౌరగ్రంథాలయశాఖ విద్యార్థులతో గ్రంథాలయాలపై అవగాహన తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈనెల 8వతేదీనుండి వచ్చేనెల జూన్ 11వతేదీవరకూ పాఠశాలలో ఉండే పిల్లలకు 2023 వేసవిశిక్షణా శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేసారన్నారు. విద్యార్థులు వేసవిశెలవులను సక్రమంగా వినియోగించుకుని వారికి ఆసక్తి గల రంగాలలో అభివృద్ధి సాధించేందుకు స్థానికంగా ఉన్న ఉద్యోగులు ప్రజాప్రతినిదులు స్థానిక నాయకులు రిటైర్డు ఉద్యోగులు ఉపాధ్యాయులు విశ్రాంతి ఉపాధ్యాయులు స్వచ్ఛందసంస్థల సహకారంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల అంగీకారంతో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. వేసవిశిక్షణా శిబిరాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉదయం 8నుండి 8.30వరకూ కథలు వినడం, 8.30నుండి 10గంటల వరకూ గ్రంథాలయాలలో పుస్తకాలు చదవడం, ఉ10నుండి 1010వరకూ విరామ సమయంగా చెప్పారు. తదుపరి 10.10నుండి 10.30వరకూ చదివిన పుస్తకంపై సమీక్ష ఉంటుందన్నారు. ఉగం10.30నుండి 11గంటలవరకూ కథలు చెప్పడం (చదవడం మాకిష్టం) కార్యక్రమం ఉ11నుండి మధ్యాహ్నం 12గంటలవరకూ స్పోకెన్ ఇంగ్లీషు డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్‌కార్డు డ్యాన్సు అతిదుల ప్రసంగాలు డ్రామా బొమ్మలు చేయడం తదితర అంశాలపై కార్యక్రమాలు జరగనున్నట్లు హెచ్ఎం నరేష్ ఈసంధర్భంగా తెలియచేసారు.

## ఆపదలో ఉన్న స్నేహితుల్ని ఆదుకుందాం

పెందుర్తి, ప్రభాతవార్త



సింహాచలం దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. 1987-88 సంవత్సరం 10వ తరగతి చదువుకుని 35 ఏళ్ల తరువాత కలుసుకున్న స్నేహితులంతా ఆప్యాయంగా పాలకరించుకున్నారు. పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లోకంలో స్నేహం కన్న గొప్పది మరోకటి లేదని అటువంటి స్నేహాన్ని చిరకాలం కొనసాగించుకోవాలన్న అభిప్రాయాలను అందరూ వ్యక్తపరిచారు. తమతో పాటు చదువుకున్న లండ కృష్ణ అనారోగ్యం ఉన్నాడని తెలుసుకుని స్నేహితులంతా ఇంటికి వెళ్ళిపరామర్శించి కుటుంబ సభ్యలకు ధైర్యం చెప్పి ఆర్థికసాయం అందజేశారు. ముందుగా వీరంతా కొండకు వెళ్లి సింహాచలేశుని దర్శనం చేసుకున్నారు. ప్రశాంతి బంగారు రాము, రామశాస్త్రి, ఇజ్జురోతు వరలక్ష్మి, పాలూరి. నర్సింగరావు, సారధ్యం వహించి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

## 'అల్లూరి వర్ధంతి' రోజున రక్తదాన శిబిరం

### నిర్వాహకుడు విఆర్పీ యూనియన్ నేత బల్లాప్రసాద్



కొయ్యూరు, మే 4, ప్రభాతవార్త

ఈనెల7 అల్లూరి సీతారామరాజు వర్ధంతి సంధర్భంగా మండలకేంద్రంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు సౌజన్యంతో ఇండియన్ రెడ్‌క్రాస్ బ్లడ్ డొనేషన్‌క్యాంపు నిర్వహించనున్నట్టు నిర్వాహకుడు, విఆర్పీలసంఘ నేత బల్లాప్రసాద్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు. నలుగురిలో బతికేవాడు కాకుండా నలుగురినీ బతికించేవాడు రక్తదాత అని, అటువంటి గొప్పదానానికి ప్రతీఒక్కరూ ముందుకొచ్చి మరికొంతమందిని బతికించాలని నిర్వాహకసహాయకులు లకెసురేష్, నత్తూరుసోమన్నదొర, సురబోయినచిన్ని, డి.శ్రీను, పాటిశేఖర్, జన్నినాగేంద్ర, నానాజి, జి.లక్ష్మణ్, లాలంశేఖర్, కె.రాజు, డిఎ కురుజుప్రసాద్, వాసు, జి.చిన్ని, డి.కిరణ్ తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమానికి రక్తదాతలు ముందుకొచ్చి మహోన్నతలక్ష్యాన్ని చేరుకునేందుకు తమవంతు సాయమందించాలని నిర్వాహకులు కోరారు.

## ఎస్సీ స్టీరింగ్ కమిటీలో అనితకు చోటు



పాయకరావుపేట, మే 4 ప్రభాతవార్త

ఎస్సీ స్టీరింగ్ కమిటీలో రాష్ట మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడిఅనితకు చోటుకల్పించారు. టిడిపి జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు రాష్ట్రపార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెనాయుడు 5గురుతో స్టీరింగ్‌కమిటీని నియమించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తనను నియమించిన చంద్రబాబునాయుడు, అచ్చెనాయుడుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు చెప్పారు.

## టీవీఎస్ క్యూబ్ మెగా డెలివరీ మారథాన్ ప్రారంభం

విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

ప్రముఖ వాహనాల తయారీ సంస్థ టీవీఎస్ మోటర్ కంపెనీ తన మోగా డెలివరీ చాటుతూ 10రోజులలో 10 నగరాలు వేయి వాహన డెలివరీ లు మారథాన్ నను వైజాగ్ లో నిర్వహించింది. ఈసందర్భంగా నగరంలో వంద టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎఐఎస్ 156 పేస్ 2కి విజయవంతంగా మారాయని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ వి ప్రయాణం దిశగా టీవీఎస్ మోటార్ కంపెనీ మూడు ప్రాథమిక సూత్రాల ద్వారా ప్రేరణ పొందిందన్నారు. వినియోగదారులకు కనెక్ ట చేయబడిన సామర్థ్యాలు, ఛార్జర్‌లు, రంగుల కోసం ఎంపిక యొక్క శక్తి ని అందిస్తుందన్నారు. నిబంధనల కు కట్టుబడి ఉంటూనే డెలివరీ వాగ్దానానికి దారితీసే మొత్తం కొనుగోలు అనుభవంఅందిస్తూ ఉండటం ద్వారా వాహన భద్రతకు సంబందించి టీవీఎస్ ఐక్యూబ్ ని నిర్వహించడంలో సరళత వున్నాయన్నారు.

## కేడిపేట'అల్లూరి పార్కు' అల్లూరి జిల్లాలో విలీనం

### డిప్యూటీ సిఎంకు లేఖరాస్తా- శతవర్ధంతి సక్సెస్‌కై కృషి- ఐటిడిఎపిఓ అభిషేక్

కొయ్యూరు, మే4, ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా, గొలుగొండమండలం, కృష్ణదేవి పేటలో ఉన్న మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు స్మారకపార్కును అల్లూరిసీతారామరాజుజిల్లాలో విలీనంచేసేందుకు ప్రతిపాదిస్తూ డిప్యూటిసిఎం, గిరిజనసంక్షేమ శాఖామంత్రికి లేఖ రాయనున్నట్టు పాడేరు ఐటిడిఎపిఓ అభిషేక్ తెలిపారు. ఈనెల7 అల్లూరిసీతారామరాజు వర్ధంతి సంధర్భంగా నిర్వహించనున్న శతవర్ధంతి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించేందుకు గురువారం ఐటిడిఎపిఓ మండలానికి విచ్చేసారు. ఈ సంధర్భంగా ఆయన స్థానిక ఎంపిపి బడుగురమేష్, టిడబ్ల్యుఇఇ రాజు, డిఇ చాణక్య,



తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ మేరీరోజ్, ఎంఇఓ బోడంనాయుడు, జెఇ రామకృష్ణ, ఇఓఆర్‌డి ఆర్పినాయుడు ఇతర అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిసి రాజేంద్రపాలెం అల్లూరిపార్కును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అటుపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు, అధికారులతో సమావేశమై అల్లూరిశతవర్ధంతి ఉత్సవాల విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అటుపై విలేకరులతో మాట్లాడుతూ-ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న నేషనల్‌హైవే రోడ్డు నిర్వాసితరైతులకు ఇప్పటికే రూ.50కోట్లు మంజూరుచేసినట్టు వివరించారు. ఏజన్సీలోని చాపరాతిపాలెం తదితర జలపాతాలఅభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. జలపాతాలను పూలమొక్కలుతో కూడిన గార్డెన్‌లతో సుందరీకరించనున్నట్టు వివరించారు. ప్రస్తుతం అపిడమిక్‌సీజన్‌లో వ్యాధుల తీవ్రత అంతగాలేదని అభిప్రాయపడ్డారు. చికిల్‌సెలేమియా కు సంభధించి సుమారు 53వేలమందికి పరీక్షలు నిర్వహించామని, వారిలో 2161మందిని గుర్తించామని, మరలా రెండోపరీక్ష నిర్వహించి వ్యాధి నిర్ధారణైనవారికి నెలకు రూ.10వేలచొప్పున వారి బ్యాంకుఖాతాల్లో జమచేయనున్నట్టు వివరించారు. అలాగే రాజేంద్రపాలెంలో సిసిరోడ్ల నిర్మాణ వివాదాన్ని పరిష్కరించారు. గడపగడప కార్యక్రమంలో మిగతారోడ్ల నిర్మాణాలకు నిధులు వెచ్చించవచ్చునని ఆయన సూచించారు. కాగా ఈ శతవర్ధంతి ఉత్సవాలకు రాష్ట్రమంత్రులతోపాటు, ఎమ్మెల్యే,ఎంపిలు విచ్చేయనున్నట్టు ప్రసారం సాగుతున్న దరిమిలా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ వాయిదా

కొయ్యూరు, మే 4, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు వర్ధంతి సంధర్భంగా మండలకేంద్రంలో ఈనెల3నుండి నిర్వహించాల్సిన జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నమెంటును పస్తుతం మండలంలో భారీవర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ఈనెల7న వర్ధంతిరోజు డ్రాతీసి, ఈనెల10నుండి నిర్విరామంగా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు అనిశెట్టిచిరంజీవి, పిడి అంబటినూకరాజు గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ మార్పును క్రీడాకారులు గుర్తించి సహకరించాలని కోరారు.

## సంక్షేమ పథకాలు ప్రజారోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలి

### ఎంపిడిఓ కె.బాపన్నదొర



రాజవొమ్మంగి, మే 4, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలుతో బాటు ప్రజారోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని రాజవొమ్మంగి యంపిడిఓ కె.బాపన్నదొర సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పథకాల ప్రగతిపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌డిజి సర్వే, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ తనిఖీలు, ఆరు రిజిష్టర్లు, తాగునీరు, శానిటేషన్, జిపిడిపి, ఆరోగ్యం, మిషన్ వాత్సల్య, ఉపాధిలో జీడిమామిడి సాగుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎమ్‌లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో రెండు కోవిడ్ పాజిటివ్ కేసులు

### డా.సుజి

రాజవొమ్మంగి, మే 4, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో గురువారం నాలుగు కోవిడ్ పరీక్షల్లో రెండు పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని డా.సుజి తెలిపారు.

## 6వ తేదీ శనివారం పాడేరు మండల హెడ్‌క్వార్టర్స్‌లో

### ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేత

పాడేరు, మే 4,ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీ(శనివారం) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకూ పాడేరు మండల హెడ్ క్వార్టర్స్‌లో గల 11 కెవి లైన్లు మరియు ఎల్‌టి లైన్లు నిర్వాహణ పనులు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎపిఈపిడిసిఎల్ విద్యుత్ శాఖ పాడేరు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎవిఎన్ఎం అప్పారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావునా పాడేరు మండల కేంద్రంలో గల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించవలసిందిగా ఈఈ అప్పారావు విజ్ఞప్తి చేసారు.

## నేటినుంచి పాడేరు అమ్మవారి మూలవిరాట్‌కు రంగులు

### భక్తులకు అమ్మవారి ఉత్సవ విగ్రహాలు మాత్రమేదర్శనం

### 10వ తేదీన అమ్మవారు పునఃదర్శనం

పాడేరు, మే 4,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు రంగుల అలంకరణ ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించనున్నామని భక్తులకు అమ్మవారి ఉత్సవ విగ్రహాలు మాత్రమే దర్శనం ఉంటుందని ఈ విషయాన్ని భక్తులు గమనించాలని పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులకు అమ్మవారి పునదర్శనం ఈనెల 10వ తేదీ బుధవారం సాయంత్రం నుంచి ఉంటుందని ఈ విషయాన్ని భక్తులు గమనించి సహకరించాలని ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు కోరారు.

## పాడేరు మండలంలో ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం

### కింద 1499 గృహాలు మంజూరు నిర్మాణ దశలో గృహాలు

### పేమెంట్లపై లబ్దిదారుల్లో అవగాహన హౌసింగ్ ఈఈ బాబు

పాడేరు, మే 4,ప్రభాతవార్త



ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద లబ్దిదారులకు మంజూరైన గృహా నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని గృహాలకు సంబందించిన బిల్లులు ఎప్పటి కప్పుడు లబ్దిదారుల ఖాతాలో పడుతున్నాయని గృహనిర్మాణ సంస్థ పాడేరు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ డి.బాబు పేర్కొన్నారు.పాడేరు మండలంలో మంజూరైన గృహా లబ్దిదారుల వద్దకు ఈఈ బాబు,జెఈ రాజబాబు,సిబ్బంది వెళ్లి గృహా నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని వీటికి సంబందించిన పేమెంట్ బిల్లులు వెంటవెంటనే ఖాతాదారుల పడుతున్నాయని లబ్దిదారులకు వివరిస్తూ వారిలో అవగాహన కలిగిస్తూ గృహాలు మంజూరైన గ్రామాల్లో పర్యటిస్తున్నారు.పాడేరు మండలంలో ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం 1499 గృహాలు మంజూరు అయ్యాయని ఈఈ బాబు తెలిపారు.పంచాయితీల వారీగా మంజూరైన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఐనాడ పంచాయితీకి 34 గృమాలు,బడిమెల పంచాయితీకి 45 గృమాలు,బర్సింగి 16 గృహాలు,చింతలవీధి పంచాయితీకి 171 గృహాలు,దేవాపురం పంచాయితీకి 93 గృహాలు,డోకులూరు పంచాయితీకి 53 గృహాలు,గబ్బంగి పంచాయితీకి 37 గృహాలు,గొండెలి పంచాయితీకి 72 గృహాలు,గొందూరు పంచాయితీకి 11 గృహాలు,గుత్తులపుట్టు పంచాయితీకి 7 గృహాలు,ఇరడాపల్లి పంచాయితీకి 91 గృహాలు,కాడెలి పంచాయితీకి 49 గృహాలు,కించూరు పంచాయితీకి 70 గృహాలు,కిండంగి పంచాయితీకి 22 గృహాలు,కుజ్జెలి పంచాయితీకి 58 గృహాలు,లగిశపల్లి పంచాయితీకి 33 గృహాలు,మినుములూరు పంచాయితీకి 21 గృహాలు,మోదాపల్లి పంచాయితీకి 40 గృహాలు,ముంచంగిపుట్టు పంచాయితీకి 26 గృహాలు,పాడేరు పంచాయితీకి 90 గృహాలు,సలుగు పంచాయితీకి 63 గృహాలు,తుంపాడ పంచాయితీకి 60 గృహాలు,వంజంగి పంచాయితీకి 76 గృహాలు,వంతాడపల్లి పంచాయితీకి 12 గృహాలు,వంట్లమామిడి పంచాయితీకి 157 గృహాలు,వనుగుపల్లి పంచాయితీకి 92 గృహాలు మంజూరు అయ్యాయని ఈ గృహాలన్నీ నిర్మాణదశలో ఉన్నాయని వాటిని త్వరిత గతిన పూర్తి చేయడానికి లబ్దిదారుల్లో బిల్లులు చెల్లింపులపై అవగాహన కల్పిసస్తూ నిర్మాణాలను వేగవంతతం చేయడానికి చర్యలు తీసుకున్నామని హౌసింగ్ ఈఈ బాబు పేర్కొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చింతూరులో సిపిఎం-సిపిఐ ప్రచారభేరి సభ

### - సాంప్రదాయ నృత్యాలతో నాయకులకు ఘన స్వాగతం

### - పోలవరం నిర్వాసితులకు నిండా ముంచుతున్న ప్రభుత్వాలు

చింతూరు మే 4 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చింతూరులో గురువారం సిపిఎం-సిపిఐ ఆద్వర్యంలో ప్రచారభేరి సభ నిర్వహించారు. ఈ సభకు విచ్చేసిన సిపిఎం, సిపిఐ నాయకులకు ఎర్రజెండాలతో, గిరిజనుల డోలుకోయ్యల సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.చింతూరు సంతపాకల నుండి పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం వరకు భారీ ర్యాలీ



నిర్వహించారు.ఈ సభలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్, సిపిఐ కేంద్రకమిటీ సభ్యులు రావులపల్లి వెంకయ్య, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాంలు పాలక ప్రభుత్వాల నిరంకుశ విధానాలపై నిప్పులు చెరిగారు.సిపిఎం పొలిట్ బ్యురో సభ్యురాలు బృందాకారత్ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వినాశకర,ఆర్థిక, సామాజిక విధానాలపై పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బిజేపిని సాగనంపుదాం,దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో దేశవ్యాప్తంగా గతనెల 14 నుండి ప్రారంభించిన ప్రచార భేరి కార్యక్రమం 30న ముగిసింది. ఈ సందర్భంగా గురువారం చింతూరులో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ దేశసంపదలో 40శాతం ఒక్కశాతం ఉన్న సంపన్న వర్గాల చేతుల్లోనే ఉందని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో పేదలకు మూడు పూటల తిండికూడా దోరికే పరిస్దితి లేకుండా పోయిందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్ అన్నారు.గురువారం నిర్వహించిన సిపిఎం,సిపిఐ ప్రచారభేరి ముగింపు సభకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిప్పులు చేరిగారు.ధరలు పెరిగిపోవటంతో పేదలు కొనుగోలు శక్తి లేక రెక్కలు ముక్కలు చేసుకుంటు మండుతున్న కడుపుకు కాలుతున్న గంజి అన్నట్టు పచ్చడి మెతుకులతో బ్రతుకు ఈడుస్తున్నారని,వారి జీవితాల్లోకి తోంగి చూడాలని ఆమె డిమాండ్ చేశారు.100సార్లు మన్‌కిబాత్ నిర్వహించాను అని చెప్పుకుంటున్న ప్రధాని మోది ఒక్కసారి అయినా జన్‌కిబాత్ నిర్వహిస్తె బావుటుందని ఆమె అన్నారు.పేదలు రెక్కలు ముక్కలు చేసుకున్నా నెలకు రూ॥10వేలు సంపాధించే పరిస్దితి లేదని కాని రెండేళ్ళలో ఆదాని ప్రపంచ కుబేరుల్లో రెండవవాడిగా ఎదిగాడని అది కేవలం మోది వల్లే సాధ్యం అయ్యిందని ఆమె విమర్శించారు.మోది కళ్ళుజోడు పేదలను చూడటం లేదని,కేవలం ఒక్క శాతం ఉన్న అంబాని ,ఆదాని వంటి వారికి వేలకోట్లు టాక్సుల్లో రాయితీలు కల్పించటంలో మునిగితేలుతున్నారని అన్నారు.పేదలకు ఆహార



పదార్దాల్లో సబ్‌సీడిలో ఇవ్వాల్సిన వాటిలో బడ్జెట్‌లో 30వేల కోట్లు కోతబెట్టిన ప్రధాని,సంపన్న వర్గాలకు 30వేల కోట్లు టాక్సుల్లో రాయితీలు ఇచ్చారని,ముసలి,వితంతు ఫెంక్షనుల్లో ఒక్క రూపాయి కూడా పెంచటానికి ప్రధానికి చెయ్యిరాలేదని విమర్శించారు.పోలవరం ప్రాజెక్టు వల్ల, నిర్వాశితులు అవుతున్న ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారని ,పోలవరం నిర్మాణం వల్ల నిర్వాశితులు అయ్యే మూడు లక్షల మందికి పూర్తి స్తాయిలో పునరావాసం,నష్ట పరిహారం చెల్లించిన తరువాతే పోలవరం నిర్మాణాన్ని చేపట్టాలని చట్టం చెపుతుంటె దానికి తూట్లు పొడిచి ప్రజలను నట్టేట ముంచుతున్నారని ఆమె అన్నారు.ఒక్కసారి వరదల్లో మీ ఇండ్లు మునిగితె నిర్వాశిత ప్రజల కష్టాలు ఎలా ఉంటాయో మీకు అర్దం అవుతుందని ,ఇక్కడ నిర్వాశితులను కనీసం మనుషుగా కూడా చూడటం లేదని విమర్శించారు.ప్రతి నిర్వాశితుడికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని,ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కాని దానికి వ్యతిరేకంగా మూడు సెంట్లు ,5సెంట్లు భూమి ఇస్తామని చెప్పటం పాపం అన్నారు.అటవి హక్కుల చట్టం అమలు జరగటం లేదని,అడవుల్లో నివశించే ప్రతి గిరిజనుడికి భూమి మీద హక్కు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.పోరాడి సాధించుకున్న అటవి హక్కుల చట్టం గురించి ఆమె వివరించారు.మోడి నాయకత్వంలోని బిజేపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు ప్రయోజనం కల్పొంచే విధానాలు అవలంభిస్తున్నారని,గిరిజనులు వంట చెరుకు కూడా అడవి నుండి తెచ్చుకునే పరిస్దితి లేకుండా చేశారని ,మోడి చట్టాలను నాశనం చేసే బుల్డోజర్ అయితె జగన్ దానికి డ్రైవర్‌ల వ్యవహరిస్తున్నాడని ఆమె విమర్శించారు.అటవి హక్కుల చట్టాని అమలు చేయించటానికి ఎర్రంజెండా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో చేపట్టిన ఉద్యమం అక్కడి ప్రభుత్వాల్లో చలనం సృష్టించిందని ఇక్కడి ప్రజలు కూడా పోరాటాలకు సిద్దంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.సిపిఐ కేంద్రకమిటి సభ్యులు రావులపల్లి వెంకయ్య మాట్లాడుతూ మతం పేరుతో మారణహోమం సృష్టించేటందుకు బిజేపి ప్రయత్నం చేస్తుందని,రాజ్యాంగానికి,ప్రజా స్వామ్యానికి వ్యతిరేకంగా మోడి పాలన సాగిస్తున్నాడని ఆయన విమర్శించారు.దేశంలో 9 రాష్ట్రాల్లో ప్రజా ప్రభుత్వాలను పడగొట్టి బిజేపి ప్రభుత్వాలను ఏర్పాటు చేయటం ఉధాహరణగా అభివర్ణించారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా ఆనాడు జరిగిన పోరాటంలో 32 మంది అసువులు బాసితె విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయ్యిందని ఆయన గుర్తు చేశారు.అటువంటి పరిశ్రమను కారుచౌకగా కట్టబెట్టె ప్రయత్నం జరుగుతుందని,ఆ ప్రయత్నాన్ని అందరు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.మోడి ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని స్దితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు.పోలవరం ముంపు ఈ ఏడాది ముందుగానే వచ్చే సూచనలు ఉన్నట్టు పత్రిల్లో ,టివిల్లోవచ్చిందని ,మే చివరకే బుతుపవనాలు కేరళను తాకుతాయని వాతవరణ శాఖ సూచించిందని ,గత వరదలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లేకుంటె ప్రభుత్వాలను నమ్ముకుంటె నట్టేట మునగటం ఖాయమని నాయకులు మంతెన సత్యనారాయణ అన్నారు.ఈ బహిరంగ సభకు రంపచోడవరం సిపిఎం జిల్లా కార్యదర్శి బోప్పెన కిరన్ అధ్యక్షత వహించగా ఈ బహిరంగ సభలో వి.వెంకటేవర్లు,కుంజా సీతారామయ్య,మర్లపాటి నాగేశ్వరరావు,లోత రామారావు,మట్ల వాణిశ్రీ,పూనెం సత్యనారాయణ,ఎంపిపి కారం లక్ష్మి,సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్,పల్లపు వెంకట్,ఐ.వి,ఎర్రంశెట్టి శ్రీనివాస్,కోమరం పెంటయ్య,ఆర్ పిచ్చయ్య తదితరులు పాల్గోన్నారు.

## బొర్రా వరహాలమ్మకు ప్రముఖులు ఘన నివాళి



పాడేరు,మే 4,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు సోదరుడు బొర్రా నూకరాజు భార్య,నాగరాజు వదిన పాడేరు పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కీ.శే.బొర్రా వరహాలమ్మ సంస్మరణ సభ గురువారం పాడేరు మండలం కిండంగి గ్రామంలో నిర్వహించారు.ఈ సంస్మరణ సభకు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్,పెదబయిలు జెడ్పీటిసి బొంజుబాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కీ.శే.బొర్రా వరహాలమ్మ చిత్రపటం వద్ద ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకర్యాదర్శి పాడేరు మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి,రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి సొనాయి గంగరాజు,స్థానిక సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి,వైసిపి నాయకులు కూడా సురేష్‌కుమార్, విశ్వనాధం, జగదీష్,మర్లమణి,వివిద పార్టీకి చెందిన నాయకులు,కార్యర్తలు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనకు అఖిలభారత కిసాన్ సభ పూర్తి మద్దతు

### రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు

నక్కపల్లి, మే 4 ప్రభాతవార్త

ఢిల్లీలో రెజ్లర్లు చేస్తున్న ఆందోళనకు అఖిలభారత కిసాన్‌సభ పూర్తిమద్దతు తెలియచేస్తున్నట్లు ఎపి రైతుసంఘం అనకాపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు తెలిపారు. రెజ్జర్లుపై ఆసంస్థ అధ్యక్షులు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ లైంగిక వేదింపులకు పాల్పడ్డారని రెజ్జర్లు వారాలతరబడి దేశరాజధాని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న కేంద్రప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత భాదాకరమైన విషయం అన్నారు. ఢిల్లీపోలీసులు కేవలం కేసులు నమోదుచేసి ఉంచుకుంటున్నారని ఈ విధంగా అయితే వారు ఏవిధంగా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. రెజ్జర్లుపై లైంగిక వేదింపులకు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ పాల్పడ్డారని రెజ్జర్లు వీడియో ఆడియో ఆధారాలు చూపిస్తుంటే ఇంతకంటే ఏవిధమైన ఆధారాలు కావాలని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి బ్రిజ్‌భూషణ్ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేయాలని వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్ చేసారు. మన ఆడబిడ్డలు రెజ్జర్లు అలాగే వివిధక్రీడలలో ప్రతిభకనపరచి పోటీలలో గెలిచి మనదేశం యొక్కఖ్యాతిని ప్రపంచంలో నిలబెట్టినప్పుడు ఏవిధంగా సంతోషం అభివృది వ్యక్తంచేస్తున్నామో ఈరోజు వారికి జరిగిన అన్యాయంపై ఢిల్లీ నడివీదిలో న్యాయం కోసం గళమెత్తిన ఈకష్టకాలంలో కూడా దేశప్రజలకు అందరూ అండగా నిలవాలని కోరారు.

## ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిలో అదనపు వసతులు కల్పించాలి

5వ పేజీ తరువాయి

సమాచారం ఇవ్వకుండా షిషింగ్ హార్బర్ లో రోడ్లను తవ్వించిన వ్యవస్థను స్తంభింప చేసిన పరిస్థితిపై మత్స్యశాఖ జెడి ఫిషరీస్ వారిని ప్రశ్నిస్తే నియంతలా దుర్భాషలాడుతూ మత్స్యకారులకు బోటు యాజమానులకు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా ప్రవర్తిస్తున్న తీరు మత్స్యకారులను అరిష్ట చేస్తూ మాని వెదిరిస్తుండడంతో ఈ దోరణిపట్ల ప్రజాస్వామ్య వ్యవస్థలో కాకుండా బానిస బ్రతుకులు బ్రతుకుతున్నామా అని మత్స్యకారులు ప్రశ్నించుకునే పరిస్థితి జెడి ఫిషరీస్ తీరు వలన అనిపిస్తుందని మత్స్యకారులు అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా ఆమె తీసుకుంటున్న చర్యల వలన మత్స్యకారులు అంధ బ్రతుకులు పడుతున్నారు. కాబట్టి ఈరోజు మత్స్యకారులు రోడ్డుపై కొచ్చి నిరసన తెలియజేసే పరిస్థితి ఉంది కాబట్టి వెంటనే ప్రస్తుతం ఇన్ఛార్జిగా కొనసాగుతున్న మత్స్యశాఖ అధికారి ని ఆమె మాతృస్థలానికి తిరిగి పంపించి ఇక్కడే ఒక పర్మినెంట్ ఫిషరీస్ జెడి నియామకం చేయాలని అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ కోరారు. అదేవిధంగా అదనపు వసతులను డిపిఆర్లోని అదనంగా పొందుపరిచి వాటిని మంచినీటి వసతి, కరెంటు సౌకర్యం చిరు వ్యాపార దగ్గర నుంచి పెద్ద వ్యాపారం చేసుకునే మత్స్యకార యువతకు అదనంగా ప్యాకింగ్ సెనిటీల్ స్టేర్లని అందుబాటులోకి తీసుకొని రావాని ముగినిపోయినటువంటి వెస్సెల్సు బయటకు తీయించాలని జెట్టీలు మరమ్మత్తులు చేయాలని బీచింగ్ పాయింట్ నిచపాయం క్రేన్ నిచపాయం కల్పించాలని, హార్బర్లో విశ్రాంతి భవనం ఒకేస్ వేల వేలం కేంద్రం పూర్తి స్థాయిలో నిర్మాణాలని ముందుకు అవసరమైన పనులను మొదటి విడత్లోని పూర్తి చేయలని ప్రధానంగా వేల విక్రయ కేంద్రంలో పెద్ద జట్టీలను మరమ్మత్తులు వాటిని మొదటిగా పూర్తిచేసి తర్వాత డిపిఆర్లో ఉన్న పనులను పూర్తి చేసుకోవాలని ఈ అంశంపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయి వివరణ చేసి జెడి ని బదిలీ చేసి మత్స్యకారులకు అనుకూలమైన పనులను ముందుకు సమాచారం ఇచ్చి చేపట్టాలని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మత్స్యకారులకు న్యాయం చేయాలని జానకిరామ్ కోరారు. ఈసమావేశంలో ఏపీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలిపల్లి నరసింహులు డాల్ఫిన్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ వీరన్న, కోస్టల్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్రి కొండ ఉపాధ్యక్షులు గుంటు దానయ్య దూడ పోలయ్య గనగళ్ల రాజేష్, అధిక సంఖ్యలో బోటు యాజమానులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## భారతీయ అమెరికన్ల విలువ పెంచిన ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా అజయ్ బంగా ఎన్నిక

5వ పేజీ తరువాయి

గర్వకారణంగా భావిస్తున్నారు. గత పాతికేళ్లలో పలువురు భారతీయ అమెరికన్లు అనేక అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు, సంస్థల అధినేతలుగా నియమితులై, విజయవంతంగా వాటిని నడుపుతూ మంచి పేరు సంపాదిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుత బ్యాంక్ అధ్యక్షుడు డేవిడ్ మాల్పాస్ జూన్ ఒకటి వరకూ పదవిలో ఉంటారు. ఆయన గతంలో అమెరికా ఆర్థికశాఖలో ఉన్నతోద్యోగిగా పనిచేసిన గొప్ప అర్థికవేత్త. మాల్పాస్ మాదిరిగానే బంగా కూడా వేల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ గా సదవిలో జూన్2 నుంచి కొనసాగుతారు. 1944 నుంచి ఇప్పటి వరకూ ప్రపంచ బ్యాంక్ ప్రెసిడెంట్ పదవిని 13 మంది అమెరికన్లు నిర్వహించారు. బంగారు ముందు ఆసియా దేశమైన దక్షిణ కొరియాలో పుట్టిన జిమ్ యాంగ్ కిమ్ (2012 -2019) కూడా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా పనిచేశారు. బంగా మాదిరిగానే 1959లో జన్మించిన యాంగ్ ఐదేళ్ల వయసులో తన కుటుంబంతో పాటు అమెరికా వలసపోయి స్థిరపడి అమెరికా పౌరుడయ్యారు. గతంలో ఈ బ్యాంక్ అధ్యక్షులుగా పనిచేసిన ఆర్థికరంగ నిపుణుల్లో యూజీన్ ఆర్ బ్లాక్ (1949-1962), రాబర్ట్ ఎస్మెక్ నమారా (1968-1981) లు 12 ఏళ్లపాటి పదవిలో ఉండడం విశేషం. మెక్ నమారా కాలంలోనే ఆ అంతర్జాతీయ బ్యాంక్ తన కార్యకలాపాలు విస్తరించింది. బ్యాంకు నిబ్బందితో పాటు అనేక దేశాలకు రుణాలు ఇవ్వడం పెంచింది. పేదరిక నిర్మూలనపై దృష్టి పెట్టింది. మెక్ నమారా ఈ బ్యాంక్ ప్రెసిడెంట్ గా ఎన్నికవడానికి ముందు అమెరికా రక్షణ మంత్రిగా పనిచేశారు. మొదటిసారి ఒక భారతీయ అమెరికన్ ఆ ప్రతిష్టాత్మక పదవిని చేపట్టడం భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమని భావిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేదరికం తగ్గించి, నపవద విస్తరించడానికి కృషిచేసే అత్యంత ముఖ్యమైన సంస్థలో ఒకటైన ప్రపంచ బ్యాంక్ సారథిగా బంగా అత్యధిక సభ్యుల ఆమోదంతో ఎన్నికవడం హర్షణీయమని అమెరికా ప్రెసిడెంట్ బైడెన్ అభినందించడం భారతీయ అమెరికన్ల సమర్థతకు అద్దంపడుతోంది.

## రొయ్య పిల్లలు ఉత్పత్తి కేంద్రాలు (హేచరీస్) తనిఖీలు

### కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ అధికారులు

విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

నగరంలో ఉన్న రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలు లో నాణ్యత ప్రమాణాలు ఉన్నాయో లేవో తనిఖీలు చేశారు. చెన్నై నుంచి వచ్చిన కోస్టల్ ఆక్వాకల్చర్ ఆథారిటీ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీలు చేపేన వాటిలో బే ఆక్వాటెక్ అవంతి ఆక్వా మెరైన్, మీనాక్షి, గోల్డెన్ ఆక్వా రొయ్య పిల్లల కేంద్రాలు ఉన్నాయి.ఈ తనిఖీల్లో కోస్టల్ ఆక్వా కల్చర్ నుంచి ప్రత్యేక అధికారిగా రమేష్ అలాగే ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుంచి ఎంపెడ నుంచి ప్రత్యేక అధికారులు వచ్చి తనిఖీ చేశారు. వీళ్లతో పాటు ఉత్తరాంధ్ర రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలు అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, ట్రెజరీ గోగుల రామారావు, వేదలు దొరబాబు పాల్గొన్నారు. తనిఖీ చేపట్టిన అధికారులు సంతృప్తి చేపట్టిన అధికారులు సంతృప్తి చెందినట్లు చెప్పయన్నారు. రొయ్య పిల్లల నాణ్యత ప్రమాణాలు కూడా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో నాణ్యత ప్రమాణాలు కూడా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో నాణ్యత ప్రమాణాలు బాగున్నాయని కితాబ్ ఇచ్చారు. సంతృప్తి చెందిన అధికారులు రొయ్య పిల్ల ఉత్పత్తి కేంద్రాలు యాజమానులను అభినందించారు.

## డిఫెన్స్కి సివిల్కి తేడా తెలియని సీఎం జగన్రెడ్డి

5వ పేజీ తరువాయి

అరెస్ట్ అవ్వడం ఖాయమంటున్నారు. అతి మీ వల్ల కాదనేది అందరికి తెలుసు అని అన్నారు. హైదరాబాద్ డెవలప్మెంట్ గురించి గతంలో కేటీఆర్ మెచ్చుకున్నారు. ఇప్పుడు అదే విషయాన్ని రజనీకాంత్ చెప్పారు. చంద్రబాబుని మెచ్చుకోవడం తట్టుకోలేక వైసీపీ నేతలు కుక్కల్లా మొరుగుతున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ విచ్చలవిడిగా తయారవుతుంది దేశంలో ఎక్కడ దొరికినా ఏపీ మూలాలు బయటకు వస్తున్నాయి అని ఆక్షేపించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ సైకోలా తయారయ్యారు అన్నారు. హెలికాప్టర్లో వెళ్లే సీఎం కోసం 100 కిలోమీటర్ల రూట్ బ్లాక్ చేశారు. రూట్లోని ఏరియాలో నెలు రోజుల పాటు దుకాణాలు మూసేయడం దారుణం అని దుయ్యబట్టారు. 840 కేజీలతో నలుగురు యువకులు దొరకడం దారుణం అన్నారు. యువతకు ఉపాధి లేక గంజాయి రవాణా చేసే పరిస్థితి వచ్చింది అని అన్నారు. రెండు లక్షల గంజాయి దొరకడం రాష్ట్ర పరిస్థితి అర్థమవుతుంది ప్రభుత్వం మర్చిపోయింది అని వ్యంగ్యంగా అన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో యువత నిర్వీర్యం అయిపోయింది ఏపీ కాస్తా గంజాయి హౌస్గా మారిపోయింది యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టండి అని చెప్పారు. ఆధార డేటా కోసం ఔట్ రేట సెల్ చేసేసారు అని ఆరోపించారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ టీడీపీ హయాంలో 5 లక్షల పైగా ఉద్యోగాలు ఇచ్చారని మాజీ మంత్రి గౌతంరెడ్డి చెప్పారు. వైసీపీ హయాంలో వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చారని రెండు రోజుల్లో రిటర్నీయోర్లా ఉద్యోగాలు ఇచ్చారు అని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు ఏపీని గంజాయి వనంగా చేశారు. అని చెప్పారు. ఎమ్మెల్యే చిరంజీవిరావు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగులు నో ఛాన్స్ 26 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు అని అన్నారు. వాలంటీర్లకు ఉద్యోగం అని చెప్పి నెలకు 5వేలు జీతం ఇస్తున్నారు. కార్ డ్రైవర్ 18వేలు జీతం ఇస్తున్నారని అన్నారు. మరి 5వేల జీతమిచ్చే వాలంటీర్ ది ఉద్యోగమా రాష్ట్రంలో నిరుద్యోగులకు అవకాశాలు లేక బయటకు వెళ్లిపోతున్నారు ప్రస్తుత ప్రభుత్వ వేధింపుల వల్ల పరిశ్రమలు తరలిపోతున్నాయి అని ఆరోపించారు. ఈ కారణం వల్ల కూడా నిరుద్యోగ సమస్య బాగా పెరిగింది అని చెప్పారు. స్టార్ట్ అప్ల పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయని ఆరోపించారు. మోగా టాట్ ఇండస్ట్రీస్ గ్రోత్ 12 శాతంకు పడిపోయింది అని అన్నారు. దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశ పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ మొన్న వైజాగ్ వచ్చినప్పుడు కాపురం పెడతాను అని సీఎం జగన్మోహన్రెడ్డి అన్నారు. మరి ఆయన కాపురం పెట్టడం వలన ఐక్యత ఒరిగేది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంటి నజీర్ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి విశ్వం విజయబాబు భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సెబ్ వద్ద డీఆర్హెచ్పీ దరఖాస్తు చేసిన ఫిన్కేర్

విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

గ్రామీణ పట్టణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని పరిమితి బ్యాంకు సేవలు లభించే వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న డిజిటల్ ఫస్ట్ ఎస్ఎఫ్ బి ఫిన్కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు లిమిటెడ్ తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వద్ద సమర్పించింది. తన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా 10రూపాయలు ముఖ విలువ కలిగిన 625కోట్ల రూపాయల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయడంతో పాటు ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్ హోల్డర్లు చెందిన 17లక్ష ఈక్విటీ షేర్లను విక్రయానికి అందుబాటులో ఉంచనుంది. బివిసివిసి సెక్యూరిటీస్ లిమిటెడ్ ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ఐ ఈఐఎఫ్ఎల్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## 7న ఏంకోదూరు మోదకొండమ్మ జాతర

మాడుగుల మే 4 ప్రభాతవార్త

ఈ ప్రాంత ఇలవేల్పు ఎంకోదూరు శ్రీ మోదకొండమ్మ వారి జండా పండుగ మహోత్సవము ఈనెల 7వ తేదీన నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఉత్సవ కమిటీ ప్రతినిధులు గురువారం తెలిపారు. ఇందుకు సంబంధించి గతంలో ఆరవ తేదీన అమ్మవారు కొలువును ఏర్పాటుచేశారు. సుమారు నెలరోజులపాటు ప్రజలు అమ్మవారిని శతకం పట్టి వచ్చే దర్శించుకున్నారు. జెండా పండుగగా పిలవబడే ఈ అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు గ్రామ ప్రజలు దాతల సహాయ సహకారాలతో పండగ రోజు వివిధ సంస్కృతి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు వచ్చే భక్తులకు ఎటువంటి సంఘటనలు ఇబ్బందులు ఎదురు కాకుండా అందరు సహకరించాలని తాగునీరు ఏర్పాటు చేసినట్టు ఆయన అన్నారు. పండుగ రోజు సాయంత్రం 101 డప్పులు 101 కాగడాలతో మంది గుండు సామాగ్రి తో విద్యుత్ కాంతులతో అమ్మవారి తిరువీధి ఉత్సవము ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. కాబట్టి ఈ పండుగను జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## 69వ వార్డులో గడప గడపకు వైసీపీ కార్యక్రమం

గాజువాక, మే 4, ప్రభాతవార్త.



జీవీఎంసీ 69వ వార్డులో గడపగడపకు వైసీపీ కార్యక్రమం వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ స్టేట్ సివిల్ సప్లయి డైరక్టర్ బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్రెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. కొన్ని సమస్యలను అక్కడిక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పక్షపాతి సీఎం జగన్మోహన్రెడ్డి అని నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని కాబట్టి రానున్న ఎన్నికల్లో కూడా ప్రజలు ఆయననే సీఎంగా చూడాలని ఆశపడుతున్నారన్నారు.



కార్యక్రమంలో నాయకులు కాకి అప్పలరెడ్డి, వాకాడ దుర్గారెడ్డి, మద్ది గోవింద్రెడ్డి, అంగాబాబూరావు, గిడుతూరి పోలిరాజు, గొందేశి రామిరెడ్డి, కొల్లి వినోద్రెడ్డి, వాకాడ రాము, కొల్లి అప్పలరెడ్డి, బొడ్డి శ్రీరాములు, మల్ల కుమార్, కాకి ఉదయ్కుమార్రెడ్డి, వాకాడ అప్పలరాజు, వాకాడ లక్ష్మణ్రెడ్డి, మామిడి వెంకటలక్ష్మి, చట్ల శంకర్రెడ్డి, విరోతి రాము, సాలాపు వెంకటరావు, జీరు క్రాంతికుమార్, దల్లి విజయ్భాస్కర్రెడ్డి, సీహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తుంగ్లాంలో కార్పొరేటర్ కార్యాలయం ప్రారంభం

గాజువాక, మే 4, ప్రభాతవార్త.



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో కార్పొరేటర్ గోవిందరెడ్డి ప్రజా సమస్యలను సేకరించడానికి నూతన కార్యాలయం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ప్రజలు నేరుగా తమ కార్యాలయానికి వచ్చి సమస్యలను వివరించవచ్చని అన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డికి స్థానిక ప్రజలు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొల్లి అప్పలరెడ్డి, ఎన్.సింహాచలం, కొల్లి వినోద్రెడ్డి, అర్జున, నందీశ్వరరావు, కె.రామిరెడ్డి, కుంచారావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పరుశురాంకు ఆడారి ఆనంద్ పరామర్శ

### సీఎం సహాయ నిధి ఇప్పిస్తానని హామీ



గాజువాక, మే 4, ప్రభాతవార్త.

ప్రజాస్వామ్య వ్యవస్థలో 4వ మూలస్తంభంగా ఉన్న మీడియాలో జర్నలిస్టు సంక్షేమానికి, సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న సామాజిక స్పృహ గల పరశురాంకు సీఎం సహాయనిధి నుండి సహకారం అందించేందుకు కృషి చేస్తానని ఏపీ ఎంఎస్ఎంఈడీసీ ఛైర్మన్ ఆడారి ఆనంద్కుమార్ హామీ ఇచ్చారు. గురువారం పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు దుర్గానగర్లో అతని స్వగృహంలో హెర్నియా శాస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న పరశురాంని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోల్కోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కార్యక్రమంలో సోమునాయుడు, గుడాల బాబూరావు, సూర్యనారాయణ, పలువురు వైసీపీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ

అనకాపల్లి, ఏప్రిల్ 4,ప్రభాతవార్త



అనకాపల్లి వల్లూరుగ్రామంలో శ్రీశ్రీశ్రీ మరిడితల్లి అమ్మవారు పండుగ సందర్భంగా అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలాగోవింద సత్యనారాయణ, బిసి సాధికార సమితి రాష్ట్ర గవర ఇన్చార్జి మల్ల సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యనారాయణ, సూరప్పారావు,కసిరెడ్డి సత్తిబాబు,కటారిశ్రీను, రవి పాల్గొన్నారు.

## అగనంపూడి ప్రభుత్వ కళాశాల నాడు నేడు సర్వశిక్ష అభియాన్ పనులు పర్యవేక్షించిన ఎఇ శేషారత్నం



అగనంపూడి, మే 4,ప్రభాతవార్త

అగనంపూడి ప్రభుత్వ కళాశాల నాడు-నేడు పనులను సర్వశిక్ష అభియాన్ ఇంజనీరింగ్ ఎఇ ఈ శేషారత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాలేజీ అభివృద్ధి కార్యక్రమాలు నిమిత్తం నాడునేడు 61 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన ఆర్వో ప్లాంట్ టాయిలెట్స్ ప్రహరీ గోడ పెయింటింగ్స్ వేయించడం జరుగుతుందని నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికగా చేయడం జరుగుతుందని ఆర్వో ప్లాంట్ ఎక్విప్మెంట్ వచ్చిందని, మరికొద్దిరోజుల్లో బిగించడం జరుగుతుందని సిమెంట్ వచ్చినందున నిర్మాణపుపనులు ప్రారంభిస్తామన్నారు.ఇటీవల కాలేజీ ఇంటర్మీడియేట్ సెకండియర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలువచ్చినందుకు అభినందనలుతెలిపారు. ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ పెద్దలుఎంతోశ్రమించి ఈ కాలేజీని తీసుకురావడం జరిగిందని రాజకీయాలకు అతీతంగా ఎవరు అధికారంలో ఉన్నప్పటికి వారుకాలేజీ అభివృద్ధికిఎంతోకృషిచేస్తున్నందుకు ధన్యవాదాలుతెలిపారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కాలేజీ అభివృద్ధి పనులునిర్వహించడానికి నాడు-నేడు పథకంద్వారా 61 లక్షలు నిధులుతీసుకురావడంజరిగిందన్నారు. కాలేజీలో సోలార్ పవర్నిమిత్తం విశ్వాఖ ఎంపి ఎం.వి.వి.సత్యనారాయణ ద్వారా కృషిచేస్తున్నారని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు కృషితో కాలేజీకి నట్కో ఫార్మాసిటీ కంపెనీల ద్వారా 2 లక్షల 50 వేలనిధులతో ల్యాబ్ ఎక్విప్మెంట్ తీసుకురావడం జరిగిందన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ వి.సుశీలకుమార్ మాట్లాడుతూ పేద పిల్లలుచదువుతున్న ఈ కాలేజీ అభివృద్ధికి పెద్దలుసహకారం మరువలేనదనిఈ కాలేజి నిర్మాణ పనులు అనంతరం పదో వార్షికోత్సవం పెద్దలు సహకారంతో చేస్తామని కాలేజీ ప్రాంతం లోతట్టువల్ల ఎవరైనా ఇళ్ళపనులు చేసుకుని రబ్బిష్ ఉన్నట్టయితే కాలేజీ ఆవరణలో వేయాలని కోరారు. ఎడిసి చైర్మన్బలిరెడ్డి సత్యనారాయణ నాలుగు ట్రాక్టర్లతో రబ్బిష్ వేయించడం జరిగిందని వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. వైఎస్సార్సీపి నాయకులు మామిడి సోమినాయుడు , తెలుగు యువత నాయకులు బండారు చందురమేష్ పాల్గొన్నారు.

## ఇది నా ప్రజలకు ఇచ్చే గౌరవం

### -ముక్తకంఠంతో వద్దన్నా అనుమతులు ఎలా వస్తున్నాయి.

### -మా అభిప్రాయాలకు విలువలేనిప్రజాభిప్రాయ సేకరణ ఎందుకు

### -మాకొద్దు ఈ పరిశ్రమలు

అనకాపల్లి, మే 4,ప్రభాతవార్త



ప్రజల అభిప్రాయాలకు అధికారులు ఇచ్చే విలువ ఇదేనా.మాకు వద్దు బాబోయ్ అంటున్నా, క్వారీ పర్శిమలకు అనుమతులు ఎలా వస్తున్నాయి. అధికారులు ఆయా యాజమాన్యాలకు అమ్ముడుపోయి ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్నారని మామిడిపాలెం, మార్టూరు, బావులువాడ ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అనకాపల్లి జిల్లాభూగర్భ గనుల శాఖపరిధిలో జిల్లా రెవెన్యూ అధికారి, కాలుష్యనియంత్రణ మండలి సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ పేరుకైనా ప్రజల అభిప్రాయాలకు విలువలేకుండా చేస్తున్నారని, వద్దన్నా, కాదు అన్నా అనుమతులు మాత్రం ఇస్తూనే ఉన్నారని అంటున్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో మా అభిప్రాయాలను చెప్పినప్పుడు రికార్డింగ్ చేస్తున్న ఆ వీడియోలు ,లిఖితపూర్వకంగా ఇస్తున్న ఫిర్యాదులు ఎటు పోతున్నాయో అర్థంకావడం లేదని, గ్రామం అంతా వద్దుఅన్నా మళ్ళీ మామూలుగానే అనుమతులు మంజూరు చేస్తున్నారని ఆయా ప్రాంత ప్రజలు మదనపడుతున్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇటువంటి దుర్మార్గపు అధికారులపై ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎన్టీఆర్ ఆసుపత్రిపై మంత్రి గుడివాడకు, ఎంపి సత్యవతికి సెల్ఫీచాలెంజ్ విసిరిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

అనకాపల్లి, మే 4,ప్రభాతవార్త



ఒక పక్క అంబులెన్స్లు లేక ప్రజల ప్రాణాలు పోతుంటే 40 లక్షలరూపాయల ఎంపి నిధులప్రజాధనంతో అంబులెన్స్ను మూలాన పెట్టడం దారుణం అని మాజీ శాసనసభ్యుడు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పీలా గోవిందసత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేసారు. కమిషన్లకోసం మంత్రిగుడివాడ అమర్నాథ్ ప్రైవేట్స్కానింగ్ సెంటర్లతో కుమ్మకైతే ఎంపి భీశెట్టిసత్యవతి ప్రైవేట్ అంబులెన్సులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. కమషన్లకోసమేవీరిద్దరూ ఎన్టీఆర్జిల్లా ఆసుపత్రిని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.నాలుగు సంవత్సరాల నుండిసిటీ స్కాన్పనిచేయడం లేదని మంత్రి గుడివాడ అమర్నాథ్కు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నెలకు లక్షల రూపాయలు ప్రైవేట్స్కానింగ్సెంటర్లనుండి మంత్రి గుడివాడ అమర్నాథ్కు కమిషన్లువెళ్లడం వల్లే ఎన్టీఆర్ ఆసుపత్రిని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఈ రోజు అనకాపల్లి పట్టణంలో ఎన్టీఆర్జిల్లా ఆసుపత్రిలో మంత్రి గుడివాడ అమర్నాథ్కు , ఎంప సత్యవతికి ఆయనసెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ప్రైవేటు అంబెలన్సులతో కుమ్మకై ప్రజలనూసుపత్రి సూపరింటెండెంట్ దోచుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే సిటీస్కాన్ను మరమ్మత్తులుచేసి ప్రజలకు అందుబాటులోకితీసుకురావాలని డిమాండ్ చేసారు. మంత్రి గుడివాడ అమర్నాథ్కు చేతకాకపోతేసొంత డబ్బులతో ఇసటీ స్కాన్ను మరమ్మత్తులు చేయిస్తాం అని అన్నారు.

## సర్వం కల్తీమయం.. రోగాల బారిన జనం

విశాఖపట్నం, ప్రభాతవార్త

తినడం నుంచి తాగడంవరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఅశతో ప్రజలు అరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు అరోపిస్తున్నారు. ఈరకమైన అక్రమార్కులు పట్ల, వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా అరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏప అహారపదార్థాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి,వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

### కల్తీవలన జరిగే నష్టం:

కల్తీ అహారపదార్థాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. అధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, అర్థికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం అందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం, పెద్దపేగు,గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే అందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్థాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్థాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

### కొంపముంచుతున్న కల్తీ అహారం:

నాన్వెజ్ వంటకాలు అకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువగా వాడుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మృతిచెందిన జంతువుల కొవ్వులు నుంచి తయారుచేసిన కల్తీనూనెలను ఎక్కువగా వినియోగించి వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. గతంలో పలునగరాలలో అహారనియంత్రణశాఖ నిర్వహించిన అకస్మికదాడులలో ఇటువంటి అక్రమాలను గుర్తించిన విషయాన్ని వీరు గుర్తుచేస్తున్నారు. అయినా అక్రమకల్తీదారులపై తూతూమంత్రంగానే చర్యలు తీసుకున్నారని, ఫలితంగా ఇంకా చాలాచోట్ల ఇటువంటి అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈనేపథ్యంలో బయట రెస్టారెంట్లలోను, ఫాస్టుఫుడ్ సెంటర్లలోను అహారంతినడం తగ్గించడం ఎంతోఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఇటువంటి కల్తీ అహారపదార్థాలు తినడంవల్ల క్యాన్సరు, ఉదరకోశ వ్యాధులు అధికంగా వచ్చే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లలో ఎదుగుదల లోపించడం, వృద్ధులలో నిద్రలేమి, అలసటవంటి అనారోగ్యాలు వస్తాయని, జీవనప్రమాణాలుపైకూడా కల్తీ ప్రభావంపడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీవ్యాపారులు ఉగ్రవాదులుకన్నా ప్రమాదకరమని న్యాయస్థానాలు అగ్రహంవ్యక్తంచేసినా కల్తీనిరోధానికి ప్రభుత్వశాఖలు చిత్తశుద్ధితో కృషిచేస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. కల్తీవ్యాపారుల ధనదాహానికి ప్రజలు బలవుతూ, అనారోగ్యాలను వంటపంటిచ్చుకుంటున్నారని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి ప్రజలు కల్తీ అహారపదార్థాలపట్ల అవగాహనతో, అప్రమత్తంగా వ్యవహరిస్తే రోగాలబారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని వినియోగదారుల హక్కుల పరిరక్షణసమితి హెచ్చరిస్తోంది.

### కల్తీ జరిగేది ఇలా:

సాధారణంగా అహారపదార్థాలు కల్తీ ఇలా జరుగుతుందని పలువురు అంచనావేస్తున్నారు. ఈరకమైన కల్తీ అహారపదార్థాలు నిత్యం అమ్మకాలు సాగించే దుఖానుదారులుకన్నా, సంతలలోను, గ్రామాలలో వాహనాలపై తిరుగాడే వ్యాపారులుఎక్కువగా సాగించే అవకాశముంటుందని వీరు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జనాలతో రద్దీగా ఉండే పండగ సమయాలలో ఎక్కువగా ఉంటుందని వీరు అంచనావేస్తున్నారు. ఒక్కొక్క అహారపదార్థాన్ని పరిశీలిద్దాం.

కారంపొడి: సాధారణంగా మిరపపంట రైతుకు వ్యయప్రయాసలతోకూడిన పంట. గట్టిగా వర్షాలు పడినా, వర్షాలు పడకపోయినా పెట్టుబడి డబ్బులుకూడా రావు. దీనితో ఈపంటసాగు అంతంమాత్రంగానే లాభసాటిగా ఉందని చాలమంది రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో కారంకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. దీంతో చాలామంది అక్రమదారులు కారంపొడిలో ఎక్కువగా రంపపుపొట్టు, రంగు వచ్చేలా కాంగోరెడ్ అనే కెమికల్ను కలుపుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈకెమికల్ పెట్రోలియం బైప్రొడక్టు. ఈ రకంగా కల్తీకి పాల్పడడంవలన వ్యాపారులకు డబ్బులు, కొనుగోలుదారులకు క్యాన్సరు వంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని కల్తీనిరోధకశాఖ, వైద్యశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

### దీనిని ఎలా గుర్తించాలి:

కారంపొడిని టీస్పూన్లో కొద్దిగా తీసుకుని, దానిలో బాత్రూం క్లీన్చేసే యాసిడ్(డైల్యూటెడ్ హెచ్సిఎల్) కొద్దిగా పోయాలి.దీనితో కారంపొడి మొత్తం గులాబీరంగులోకి మారిపోతోంది. కాసేపటి తర్వాత దానిలో కొన్ని నీళ్ళుపోస్తే మళ్ళీ ఎరుపురంగులోకి వస్తే అది నిజమైన కారంపొడి. ఒకవేళ రాకుండా రంగులుమారితే కల్తీచేసిన కారంగా అనుమానించవచ్చు.

పసుపు పొడి: పసుపు పంటకూడా అధికశ్రమ, ఖర్చుతో కూడిన వ్యవసాయసాగు. దీనితో దీనిని కూడా కల్తీ అక్రమార్కులు వారికి అనుకూలంగా మార్చుకుని, డబ్బులు సంపాదిస్తున్నారు. ఇతర పొడులకు మెటానిల్ ఎల్లో అనే రంగు కలిపి పసుపురంగులోకి మారుస్తున్నారు.దీన్ని ప్యాకెట్లలో పెట్టి పసుపుగా మార్కెట్లోకి విక్రయిస్తున్నారు.ఇదికూడా పెట్రోలియం బైప్రొడక్టే. ఈరకమైన కల్తీపసుపును వాడడంవలన పక్షవాతంవచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.

ఎలాగుర్తించాలి: ఈరకమైన పసుపు ఎక్కువగా వాడితే పక్షవాతం రావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పసుపుపొడిని కొద్దిగా ఒక టీస్పూన్లోకి తీసుకుని, దానికి బాత్రూంలు కడిగే యాసిడ్ను కలిపితే అదిగులాబి రంగులోకి మారుతుంది. దీనిలో నీళ్ళు పోస్తే గులాబిరంగుపోయి తిరిగి పసుపురంగులోకి వస్తే అదినిజమైన పసుపుపొడి.

## వాళ్ళ రూటే.. సపరేటు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అక్రమ రవాణాలో ఈ ముఠాది ఓ స్టయిల్.. పుష్ప సినిమా తరహాలో పోలీసులను పక్కదారి పట్టించేందుకు ఖతర్నాక్ ప్లాన్ వేశారు. బొలోరో వాహనం వాహనంలో క్యాబేజీ బుట్టల మాటున గంజాయి రవాణా చేస్తున్నారు. పలు ప్రాంతాలకు గుట్టుగా సాగే గంజాయి సరఫరా ఈ సారి మాత్రం మాత్రం పోలీసుల కంట పడింది. పోలీసులను బురిడీ కొట్టిస్తూ పుష్ప సినిమా తరహాలో గంజాయిని తరలిస్తున్న ముఠాను పెందుర్తి పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు పోలీసులు బుధవారం పెందుర్తి జంక్షన్లో వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో కోరాపుట్ నుండి క్యాబేజీ బుట్టలు లోడుతో వస్తున్న బొలోరో పెందుర్తి వైపుగా వస్తుంది. దీంతో పోలీసులు తనిఖీలు నిర్వహించగా క్యాబేజీ బుట్టలు కనిపించాయి. అనుమానం వచ్చి క్షుణ్ణంగా తనిఖీలు చేయగా అసలు వ్యవహారం బయటపడింది. క్యాబేజీ బుట్టల మాటున 14 బ్యాగుల గంజాయిని గుర్తించారు. గంజాయితో ఉన్న బొలెరో వాహనంతో పాటుగా చంద్ర బిసోయ్ (23)తోపాటు మైనర్‌ను అదుపులోకి తీసుకుని పెందుర్తి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. పెందుర్తి సిఐ గొలగాని అప్పారావు నేతృత్వంలో కేసు నమోదు చేసి నిందితుల్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## మజ్జిగ పంపిణీ



పీఎం పాలెం, మే 4, ప్రభాతవార్త

పౌర సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో నాగోతి సింగన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పౌర సంక్షేమ సంఘ అధ్యక్షులు నాగోతి సూరి ప్రకాష్ చలివేంద్ర కార్యక్రమం పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చంద్రంపల్లి హైస్కూల్ వద్ద బస్ స్టాప్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. మధురవాడ బస్ స్టాప్ నాగోది సింగన్న జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం పీఎం పాలెం సిఐ సందర్శించి ఆయన చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి ప్రకాష్‌రావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్.ఎస్.నాయుడు చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పౌరస సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్, పౌర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్, బెల్లపు పాపారావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, ఎన్.బాబ్జి, బ్రిక్స్ శ్రీనివాస్, టి.మోహన్ రావు, కాకి నాగేశ్వరరావు, ఆశాజ్యోతి, టి.ఆషా స్వరూప్, బి.సతీష్, డా.బి.ఎన్ రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్ష

పీఎం పాలెం, మే 4, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు శివనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సిబ్బంది అందరు ఉదయం 9గం.నుంచి సాయంత్రం 5గం. వరకు సమయపాలన పాటించాలని, ఎన్‌సిడి సర్వే, గర్భిణులను గుర్తించి టిటి అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలని కుటుంబ డాక్టర్ విధానం గురించి అందరికి తెలియజేసి వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు వేయాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలు అయ్యేలా ప్రోత్సహించాలని, శస్త్ర చికిత్స ప్రసవాలను తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తదుపరి వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది అందరూ డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు. ఈ సమీక్షలో యుపిహెచ్‌సీ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## చిట్టివలస రామాలయం గురుస్వామి భౌతిక కాయానికి తెదేపా ఇన్‌చార్జి నివాళి



భీమునిపట్నం, మే 4, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం తగరపువలస, చిట్టివలస రామాలయం అయ్యప్ప స్వామి గురుస్వామి నరసింహమూర్తి భౌతికాయాన్ని భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి రాజబాబు సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పా రు. ఆయన వెంట పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ సీనియర్ నాయకులు దేవుళ్ళు, నరవరామారావు, మద్దిల సుబ్బారావు, పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్ నివాళులర్పించారు.

## గృహాలు నిర్మించకపోతే పట్టాలు రద్దు

కోటవురట్ల - ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో గృహ నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారుల పట్టాలను తిరిగి వెనక్కి తీసుకొని కొత్తగా నిర్మించుకునేందుకు ముందుకు వస్తున్న వారికి అందజేయడం జరుగుతుందని కోటవురట్ల ఎంపీడీవో చంద్ర శేఖర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలోమాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజువారి కనీస వేతనం 272 కూలీలకు అందాలన్నారు. ఈఓపిఆర్‌డి, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలి

### -మహిళా పోలీసులతో సీపీ త్రివిక్రమ వర్మ సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మహిళా పోలీసుల సేవలు శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.సిఎం.త్రివిక్రమ వర్మ అన్నారు. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు విధులు నిర్వర్తిస్తున్న తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పోలీసులు తమ పరిధిలో విస్తృతంగా పర్యటించి ప్రజలతో సమావేశమై ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ మోసాలు, దిశా యాప్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ మరింత సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో మహిళా పోలీసులతో పాటూ, క్రైమ్ డిసిపీ నాగన్న, ఎస్.బి ఏడిసిపీ గంగాధరం, దిశా ఏ.సి.పి వివేకానందతో పాటూ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### హాకీ ఇండియా సబ్ జూనియర్ విమెన్ జాతీయ పోటీలకు

## అనకాపల్లి క్రీడాకారుల ఎంపిక



యలమంచిలి, మే 4, ప్రభాతవార్త

హాకీ ఇండియా సబ్ జూనియర్ విమెన్ జాతీయ పోటీలకు అనకాపల్లి జిల్లా నుండి శైలజ, రమ్య ఇద్దరు హాకీ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారని ఈ నెల నాలుగో తారీఖు నుండి నుండి ఒరిస్సా రాష్ట్రం రూర్కెలా జరుగుతున్న హాకీ పోటీల్లో వీరు ఆంధ్ర ప్రదేశ్ జట్టు తరుపున పాల్గొంటున్నా రని స్థానిక యలమంచిలి హాకీ అసోసియేషన్ కార్యదర్శి కొటారు నరేష్ తెలిపారు. హాకీ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఇద్దరినీ స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త ఎంపీపీ బోదుపు గోవింద్ శుభాకాంక్షలు తెలియజేశారు.



**విశాఖ జిల్లా, మధురవాడ ఐటి సెజ్‌లో అదానీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ టెక్నాలజీ బిజినెస్ పార్క్ శంకుస్థాపన నిమిత్తం విచ్చేసిన అదానీ గ్రూప్ ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ అదానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికిన 2వ వార్డు ప్రెసిడెంట్ చిల్ల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి (భీమునిపట్నం, ప్రభాతవార్త )**

## స్నాప్ చాట్ ఖాతాని హ్యాక్ చేసి మహిళకు వేధింపులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

స్నాప్ చాట్ ఖాతాని హ్యాక్ చేసి పర్సనల్ చాటింగ్, ఫొటోస్‌ని అడ్డం పెట్టుకొని టెలిగ్రామ్‌లో బెదిరింపు మెసేజెస్, న్యూడ్ వీడియో కాల్, సెక్సువల్ చాట్ చేయమని బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు విశాఖ నగరానికి చెందిన అవివాహిత మహిళకు సంబంధించిన స్నాప్ చాట్ ఖాతాకి ఒక లింక్ వచ్చింది. ఆ లింక్ తను క్లిక్ చేసిన తరువాత తన ఖాతా హ్యాక్ అయి లాగిన్ అవలేకపోయింది. తరువాత తనకి తెలియని టెలిగ్రామ్ అకౌంట్ నుంచి బాధితురాలు స్నాప్ చాట్ లో ఉన్న పర్సనల్ చాటింగ్, ఫొటోస్ ఉన్నాయని, సెక్సువల్ చాట్ అండ్ న్యూడ్ వీడియొ కాల్ చేయమని చేయకపోతే అది వాళ్ళ ఫ్రెండ్స్ అందరికి పంపుతానని బెదిరింపు మెసేజెస్ వచ్చాయి. బాధితురాలు ఫ్రెండ్స్ గ్రూప్‌లో చేరి బాధితురాల పర్సనల్ చాటింగ్, పర్సనల్ ఫొటోస్‌ని షేర్ చేశారు. విషయం తెలుసుకొని ఒక్కసారిగా షాక్ గురైన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. డిసిపి–1 విద్యా సాగర్ నాయుడు ఆదేశాలతో దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నిందితుడు ఎన్టీఆర్ జిల్లాకి చెందిన గొర్నెని మనోజ్ (27)గా గుర్తించి, అరెస్ట్ చేశారు. ముద్దాయి ఇంజనీరింగ్ చదివి మధ్యలో మానేసి ఒక కాల్ సెంటర్‌లో జాబ్ జాయిన్ అయ్యి, ఖాళీ సమయలో యూట్యూబ్‌లో సోషల్ మీడియా అకౌంట్స్‌ను ఫిషింగ్ లింక్ పంపి ఎలా హ్యాక్ చేయాలో నేర్చుకొన్నట్టు పోలీసుల విచారణలో తెలిసింది. ఎవరు కనిపెట్టలేరని, ఎలాంటి సమాచారం లభించని స్నాప్ చాట్ అకౌంట్ ఐడి క్రియేట్ చేసి నేరానికి పాల్పడినట్టు తేల్చారు. తెలియని వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఫేస్బుక్ వాట్సప్, స్నాపచాట్ నందు రిక్వెస్ట్ వచ్చిన, ఫిషింగ్ లింక్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లినక్స్ క్లిక్ చేయవద్దని మనవి. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్ క్రైం.జివోవి.ఇన్, టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 9490617917కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలనీ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## స్కూటర్ డిక్కీలో డబ్బు మాయం...

యలమంచిలి, మే 4, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మంగళవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నుండి నూతన గుంటపాలెం చెందిన వ్యక్తి లక్ష రూపాయలు నగదును బ్యాంకు నుండి విత్‌డ్రా చేసుకొని తిరుగు ప్రయాణమయ్యాడు. బ్యాంకుకు దగ్గరలోనే తన బండిలో నగదు పెట్టుకుని బయలుదేరాడు. సమీపంలోనే పాన్ షాప్ దగ్గర ఆగి వాటర్ బాటిల్ కొనుగోలు చేసి తిరిగి తన బండిని మీద తిరుగు ప్రయాణం అయ్యి సమయంలో బండిలోని లక్ష రూపాయలు నగదు లేకపోవడంతో లబోదిబోమంటూ స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. పట్టణంలో తరచు స్టేట్ బ్యాంకులో నగదును విత్ డ్రా చేసుకునే వినియోగదారులే తరచూ నగదును పోగొట్టుకుంటున్నారు. కొద్ది నెలల క్రితమే ఇదే తరహాలో స్కూటీని స్టేట్ బ్యాంక్ ఆవరణలో ఉండగానే నగదును దోచుకున్నారు. ఒక ప్రక్క పోలీసులు ఆటోలోనూ స్థానిక మాధ్యమాల్లోనూ బ్యాంకు నుండి నగదు డ్రా చేసుకుని పట్టుకెళ్లేటప్పుడు జాగ్రత్తలు వహించాలని చెబుతున్న పోలీస్ అధికారులు ఎంత చెబుతున్నా తరచూ చోరీలు జరుగుతూనే ఉన్నాయి. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## 13న నర్సీపట్నంలో బాంసెఫ్ క్యాడర్ క్యాంపు

నర్సీపట్నం, మే 4, ప్రభాతవార్త



ఈ నెల 13న నర్సీపట్నంలో జరగబోవు బాంసెఫ్ క్యాడర్ క్యాంప్ కరపత్రం స్థానిక బహు జన ఐక్య వేదిక కార్యాలయంలో బహుజన ఉద్యోగుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బహుజన ఐక్య వేదిక కన్వీనర్ బెట్టా నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీ ఉద్యోగుల హక్కులు కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, కావున అందరూ చైతన్యం పొందాలని అందుకోసమే బాంసెఫ్ క్యాడర్ క్యాంప్ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నర్సీపట్నం డివిజన్ గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ధనార్జన్ మాట్లాడుతూ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గిరిజన ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరి ధర్మరాజు, అప్పలరాజు, బహుజన ఉద్యోగుల సంఘం నుండి దేముడు మాస్టారు, చిట్టియ్య మాస్టారు, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ అప్పారావు, సత్య, పవన్, రాజుబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి జనం కోసం జనసేన కార్యక్రమం



### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, మే 4, ప్రభాతవార్త

ఈ నెల 10వ తేదీ నుంచి జనం కోసం జనసేన అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 10న మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామం నుండి ఇంటింటా ప్రచారం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు గ్లాస్ సింబల్కు ఓటు వేసి జనసేన పార్టీని గెలిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని చాటి చెప్పాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసైనికులు విజయవంతం చేయాలని కోరారు.

## రాయల్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

నర్సీపట్నం, మే 4, ప్రభాతవార్త



నర్సీపట్నంలో రాయల్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ను మున్సిపాలిటీలోని 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి ప్రారంభించారు. బుధవారం సాయంత్రం డ్రాగన్ ట్రైన్, చిల్డ్రన్ జెయింట్ వీల్ వంటి వాటిని ప్రారంభించారు. అలాగే పలు రాష్ట్రాల నుంచి వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేయబోతున్నామని, 45 రోజులపాటు ఎగ్జిబిషన్ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కర్రీ వినిల చైతన్య, కోనేటి రామకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ పలువురు పాల్గొన్నారు.

## పంచాయితీల్లో ఉన్న సమస్యలపై ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చిన ఎంపీటీసీ బోలెము రాంప్రసాద్





నర్సీపట్నం, మే 4, ప్రభాతవార్త

నర్సీపట్నం మండల పరిషత్తు జనరల్– బాడీ మీటింగ్‌ను గురువారం మండల పరిషత్తు మీటింగ్ హాల్ నందు మండల పరిషత్ అధ్యక్షురాలు రాజేశ్వరి శేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు తమ పంచాయితీల్లో ఉన్న సమస్యలపై ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. వేములపూడి ఎంపీటీసీ బోలెము రాంప్రసాద్ మాట్లాడుతూ మా పరిధిలో మూడు గ్రామాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగిపోయిందని దాని వలన రైతులు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. రేషన్ కార్డులు పెన్షన్లు డ్రైనేజీ సమస్యలు మంచినీటి సమస్యలు. గ్రామాల్లో బోర్లు వేయాలని తదితర సమస్యలు ఎంపీపీ దృష్టికి తీసుకురాగా, రెవెన్యూ అధికారి వాసు సమాధానం ఇచ్చారు. ఇందిరా కూరగాయల మార్కెట్లో షాపులు మార్గదర్శిగా ఇవ్వలేదని బినామీలు ఉన్నారని సరిచేయాలని ఎంపీటీసీ సభ్యులు నిలదీశారు. వీటికి సమాధానంగా అవగాహన లేకపోవడం వలన సమస్యలు వచ్చాయని మరొకసారి అలాగ జరగదని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయమాధవి, జడ్పిటిసి సుకల రమణమ్మ, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం రమణ, కుంద్రపు తాతబాబు, పరిపాలన అధికారి రమణబాబు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

### పాడేరు నుండి తునికి కబేళాలకు తరలిస్తుండగా అడ్డుకున్న

## రోలుగుంట బి.జె.పి (ఆర్.ఎస్.ఎస్) కార్యకర్తలు

నర్సీపట్నం, మే 4, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం స్థానిక పోలీస్ స్టేషన్ పరిసరాల్లో రోలుగుంటకు చెందిన బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాడేరు నుంచి తునికి బొలెరో పికప్ వ్యాన్ లో సుమారు 15 మూగజీవులను నిబంధనలకు విరుద్ధంగా కబేళాలకు తరలిస్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలో అడ్డుకోవడం జరిగింది. తక్షణమే ఈ మూగజీవులను ఆదుకోవాలని రోలుగుంట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నాగ కార్తీక్‌కు సమాచారం ఇవ్వడం జరిగిందని అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో హిందూ సంప్రదాయాన్ని కాపాడుకోవాలని మరలా ఇటువంటి మూగ జీవులను అన్యాయంగా తరలించడం ఆపేయాలని, తరలిస్తున్న యజమాను లపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని బిజెపి కార్యకర్తలు రమేష్, ఈశ్వరరావు డిమాండ్ చేశారు.

## 10 గ్రామాలకు లింకు తారు రోడ్డు మంజూరు

నర్సీపట్నం, మే 4, ప్రభాతవార్త



ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, జెడ్పీటీసీ ఎస్ గిరిబాబు సహాయ సహకారాలతో లింకు తారు రోడ్డు మంజూరు పాకలపాడు పంచాయతీ పరిధిలో శివారు గ్రామం వెంకట్రాంపురం నుండి పిఎన్‌డి పాలెం, పెసరాడ దిబ్బలూరు, నువ్వయు అప్పన్నపాలెం, కంటవరం, సుద్దుల్లావా, హడ్డన్నావా, పప్పు చెట్టి పాలెం, గ్రామం మీదుగా నర్సీపట్నం మెయిన్ రోడ్డు అనుకొని సుమారు పది గ్రామాలకు లింకు తారు రోడ్డు నర్సీపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్, అలాగే జడ్పిటిసి ఎస్ గిరిబాబు సహయ సహకారాలతో మంజూరైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ముందుగా జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా రోడ్డు ఇరువైపులా సైడ్ కాలువలు తీయుట రోడ్డు సదును చేయుట పర్మిషన్‌తో పనులు ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ ఎస్.గిరిబాబు, స్థానిక సర్పంచ్ బిడిజాన రాజేశ్వరి, వైఎస్సార్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుత్తడి గైరంపేట స్థానిక సర్పంచ్ పత్తి రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ కే రాజేశ్వరి గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం రోడ్డు విస్తరణ నేపథ్యంలో అవగాహన సమావేశం



నర్సీపట్నం, మే 4, ప్రభాతవార్త

నర్సీపట్నం పురపాలక సంఘంలో రోడ్డు విస్తరణలో భవనాల కోల్పోతున్న యజమానులతో గురువారం ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ అమరాన అప్పలనాయుడు అధ్యక్షతన భవన యజమానులతో మున్సిపల్ కమిషనర్ అధికారులు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి చైర్మన్ తమరాన అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అందరి సహకారంతో 100 అడు గులు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నర్సీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు నిత్యము ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్న కారణంగా నర్సీపట్నం శాసన సభ్యులు ఉమాశంకర్ గణేష్ ప్రత్యేక శ్రద్ధ వహించి స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడి రోడ్డు విస్తరణ నిధులు మంజూరు చేయించారని అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అందరికీ టిడిఆర్ బాండ్లు ఇస్తున్నామని నగదు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కొంత మంది భవన యజమానులు స్వయంగా తమ ఆమోదాన్ని తెలుపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కనకారావు మాట్లాడుతూ ప్రభుత్వము పారదర్శకంగా వ్యవహరిస్తుందని పట్టణ ప్రణాళిక అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు కార్యక్రమం చేస్తున్నామని ఇందులో మా ప్రమేయం ఏమీ లేదని పక్షపాతం లేదని తెలిపారు. పట్టణ ప్రణాళిక ప్రకారం రోడ్డు వెడల్పు తగ్గించడం గాని పెంచడం గాని జరగదని అంత ప్రణాళిక బద్ధంగానే జరుగుతాదని తెలిపారు. గతంలో కొంతమంది కోర్టులో కేసులు వేసారని పట్టణ అభివృద్ధికి వ్యాపారస్తులందరూ సహకరించాలని డిజిటల్ టెక్నాలజీ ద్వారా అవగాహన కల్పించారు. రోడ్డు విస్తరణలో భవనాల కోల్పోతున్న యజమానులు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవడానికి మరొక మారు సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. హైకోర్టు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డు వెడల్పుకు సహకరిస్తుందని దీనికి సంబంధించి నిధులు కూడా మంజూరయ్యాయని కమిషనర్ కనకారావు తెలిపారు. వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి పెద్ద బొడ్డుపల్లె వరకు, అభిద్ సెంటర్ నుండి పెద్ద బొడ్డేపల్లి మధుము వరకు రోడ్డు విస్తరణ జరుగు తుందని అందరూ సహకరించాలని కోరారు. సీనియర్ వైసీపీ నాయకులు కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి బోడపాటి సుబ్బలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు లగుడు స్వామి, కర్రీ వినీల చైతన్య, మున్సిపల్ డిఇ నారాయణ భవన యజమానులు పాల్గొన్నారు.

## అలరించిన ఆ పాత మధురాలు

జగదాంబ, ఏప్రిల్ 4,ప్రభాతవార్త



ఘంటసాల గాననిధిసంగీత సంస్థ ఆద్వర్యంలో గురువారం సాయంత్రం అల్లూరి విజ్ఞానకేంద్రం కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. పెమ్మరాజు రామారావు, నూకాల రామనరసింహం సమర్పణలో ఎంవిఆర్ నాగేశ్వరరావు సహ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఫణిస్వామి, షోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, నిర్వాహకులు జ్యోతిప్రజ్వలన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిన్న లేని అందమేదో శీర్షికన జరిగిన ఈ కార ్యక్రమంంలో ఆపాత మధురాలు గాయనీ గాయకులు శ్రీరంగంగణేష్, ఏ.వెంకట్రావు, గాయనీమణులు గంటిఉష, కె.పద్మావతి, ఎ.సుభాషిని తదితరులు తమ గానామృతంతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉషాచీరాల, చెన్నతిమలరావు,నగరానికి చెందిన పలువురు కళారంగ ప్రముఖులు పాల్గొన్నారు.

## జనరంజకంగా ఇళయరాజా సినీ గీతాలు



జగదాంబ, ఏప్రిల్ 4,ప్రభాతవార్త

సినీ మ్యాస్ట్రో ఇళయరాజా చిత్రగీతాల్లో 'సంధ్యారాగాలు' పేరిట ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. యువి.రమణ,జ్యోతి పాడిన మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు…,రామ్మోహన్, హైమా పాడినమాటే మంత్రమో, మధుసూధనరావు, పూర్ణిమ పాడిన శులేకరాసుకున్న, కూర్మారావు చంద్రకళ పాడిన గుంతలకిడి గుమందం, మోహన్, అనూరాధ పాడినొంపుల వైఖరి,చిరంజీవి, వైష్ణవి పాడిన ఎదలోతొలి వలపూ, రాంబాబు, పూర్ణిమపాడినసుందరి నీవేనంట, స్వాతి ముత్యామాలవంటి ప్రజాదరణ పొందిన పలు సినీ గీతాలు గాయనీ గాయకులు ఆలపించారు.ఈ కార్యక్రమానికి చంద్రకళ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కళాసంఘాల గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు,గీత్ సంగీత్ అధ్యక్షులు మహమ్మద్‌ఖాన్, ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నాతిరుమలరావు,సీనియర్ న్యాయవాది ఎసెస్ఎన్ రాజు, ఆధ్యాత్మికవేత్త ఎస్.ఫణిస్వామి, భూషణ్‌బ్రదర్స్ అధినేత బి.ఫణిభూషన్, గాయకులు పుండరీకుమార్, సంస్థ అధ్యక్షులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి వేడుకలు

జగదాంబ, ఏప్రిల్ 4,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర సినీ దర్శకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలుగు ఫిల్మ్ డైరెక్టర్‌స డే, డా.దసరి నారాయణరావు 76వ జయంతి వేడుకలు ఉషోదయ జంక్షన్‌లో గల వైజాగ్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ అండ్ స్టూడియోలో గురువారం జరిగాయి. స్థానిక రంగస్థల సినీ కళాకారులు పాల్గొని స్వర్గీయ దాసరినారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షులురాకేష్‌రెడ్డి కార్యదర్శి కారెం వినయ్‌ప్రకాష్, తమ సంప్రసంగంలో దాసరిని వేనోళ్ళ కొనియాడారు. కొత్తగాఈసినిమా రంగంలోకి వచ్చి రాణించాలంటే దాసరినారాయణరావు వంటి వారిని ఆదర్శంగా తీసుకుని మరిన్నివిజయాలు అందిపుచ్చుకోవాలన్నారు. రంగస్థల నటుడు, రంగసాయి నాటక గ్రంధాలయం వ్యవస్థాపకులు మాట్లాడుతూ డా.దాసరి నారాయణరావుతో తనకున్న అనుబంధాన్ని తెలిపారు. అలాగే 2018 మే 4వతేదీ నుండి ఆయనజన్మదినాన్ని తెలుగు ఫిల్మ్ డైరెక్టర్‌స డేగా విశాఖపట్నంలో ప్రకటించి హైదరాబాద్‌లో ఉన్న సినీ ప్రముఖులకు తెలియచేయడం జరిగిందని వివరించారు.ఆ తక్వాత సంవత్సరం నుండి తెలుగు ఫిల్మ్ డైరెక్టర్‌సడేగా అధికారికంగా ప్రకటించారన్నారు.కార్యక్రమంలో ప్రముఖకమెడియన్‌జబర్దస్త్ ప్రకాష్, దర్శకులు వైవియన్‌మూర్తి, నటులు జివి త్రినాధ్,జుమ్మాచినబాబు, యం.సూర్య, యంటి రాజు, పి.జనార్ధన్,కె.శ్రీవాత్సవ్, ఆదర్స్,నాని, కెమెరామన్ ఆశిష, ఎడిటర్ కాంతి,కొరియోగ్రాఫర్ సీతన్‌పాము తదితరులు పాల్గొన్నారు.

## 9న తెరువనున్న నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ఐపీఓ

విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను మే 9న తెరవనుంది. ఈ ఐపీఓ ద్వారా 32,000,00 మిలియన్ రూపాయలను సమీకరించనున్నారు.ఈ ఐపీఓలో భాగంగా 14లక్షల మిలియన్ రూపాయల విలువ కలిగిన షేర్లను తాజాగా జారీ చేయనుండగా 18లక్షల మిలియన్ రూపాయల షేర్లను విక్రయాలకు అందుబాటులో ఉంచనున్నారు. ఈ ఆఫర్ ప్రైస్ బ్యాండ్‌ను యూనిట్‌కు 95 రూపాయల నుంచి వంద రూపాయల నుంచి వంద నడుమ స్థిరీకరించారు. బిడ్ ఆఫర్ ముగింపు తేదీ 11మే కాగా యాంకర్ ఇన్వెస్టర్ల కోసం మే 8నుంచి బిడ్ తెరుస్తారు. హెడ్ ఆఫ్ రియల్ ఎస్టేట్ ఆసియా, బ్లాక్ స్టోన్ క్రిస్ హెడీ నెక్సస్ సెలెక్ట మాల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దలిప్ సెహగల్ మాట్లాడుతూ భాతరదేశ రిటైల్ ప్రయాణంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## ఇవిఎంలకు పటిష్ట భద్రత : కలెక్టర్ నాగలక్ష్మి



నెల్లిమర్ల, మే 4 ప్రభాతవార్త : ఇవిఎం గోదాముల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నెల్లిమర్లలో ఉన్న ఈవిఎం గొడౌన్లను ఆమె గురువారం తనిఖీ చేశారు. మొత్తం మూడు గోడౌన్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భవనంపై భాగంలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. భవనంలోని సిసి కెమెరాలను మరమ్మతు చేయించి వినియోగంలోకి తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, నెల్లిమర్ల తహశీల్దార్ రమణరాజు, ఎంపిడిఒ జి.గిరిబాల, మున్సిపల్ కమిషనర్ బాలాజీప్రసాద్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నీలకంఠరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం



గంట్యాడ, మే 4 ప్రభాతవార్త : గంట్యాడ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి పలు శాఖలు అధికారులు గైర్హాజరు అవ్వడంపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలోగురువారము ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో పలు శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం ఎంపీపీ హైమావతిమాట్లాడుతూ సమస్యలపై ప్రజలు ప్రజాప్రతినిధులు అందించే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని అధికారులకు ఎంపిపి హైమావతి సూచించారు. ఈ సమావేశంలో కొన్ని శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరావడంపై ఆక్షేపణ వ్యక్తం చేశారు. మండల సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి చర్యలు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎస్సి సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ జడ్పీటీసీ నరసింహమూర్తి ఇన్‌ఛార్జి ఎంపీడీవో భానోజీరావు సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ గ్రామంగా చాపరాయివలస



పాచిపెంట, మే 4 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయ గ్రామంగా చాపరాయివలస గిరిజన గ్రామాన్ని తీర్చిదిద్దాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. బుధవారం చాపరాయివలస గ్రామంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి సేద్య సిబ్బంది గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్య గ్రామంగా మార్చటానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని రైతులకు సూచించారు. గొట్టూరు ఎంపీటీసీ స్వగ్రామ0 మరియు అన్నివేళలా అందుబాటులో ఉండి నూతన వ్యవసాయ కార్యక్రమాల గురించి ఆసక్తిగలవాడని అలాగే స్వచ్ఛంద సంస్థ లయ సహకారాన్ని కూడా తీసుకుని గ్రామాన్ని పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్య గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. గ్రామంలో ముఖ్యంగా ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలు పండిస్తారని పత్తి పంట చుట్టూ జొన్న పంట రెండు వరుసలలో వేసుకోవాలని, పత్తి పంట వరుసల మధ్య చిరుధాన్యాలు లేదా అపరాలు పండించుకోవాలని, దీనివలన చీడపీడల నివారించడమే కాకుండా జీవ వైవిధ్యం పెరిగి అదనకు ఆదాయం వస్తుందని తెలిపారు. ఎంపీటీసీ చదల రాజు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం ఉంటే తప్పనిసరిగా సంవత్సరం కాలంలో గ్రామాన్ని ప్రకృతి సేద్య గ్రామంగా మార్చవచ్చని రాజు అన్నారు. గతంలో లేని పసుపు పంటను గ్రామస్తులకు అలవాటు చేశామని ఇప్పుడు గిరిజనులు ప్రతి ఇంట్లో కొంత మేర పసుపు పంట పండిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే కూరగాయలు పెరటిలోనే సాగు చేసుకుంటున్నామని తెలుపుతూ చిరుధాన్యాలు విత్తనాలు త్వరగా అందించాలని అలాగే చింత చెట్లు గ్రామంలో తక్కువగా ఉన్నాయని జీడి మామిడి దిగుబడి తక్కువగా ఉందని ఈ రెండింటిపై దృష్టి పెట్టినట్లయితే గిరిజనుల ఆదాయం బాగుంటుందని తెలిపారు. పలువురు మాట్లాడుతూ రసాయనాలు ఎక్కువగా వాడకూడదని రసాయన ఎరువులపై ఖర్చు తగ్గించుకుని ప్రకృతి ఎరువులను వాడుకుంటే ఆరోగ్యవంతమైన పంటను ప్రజల అందించవచ్చని సాగు ఖర్చులు కూడా తగ్గించుకోవచ్చని పలు సూచనలు ఇచ్చారు. ప్రకృతి సేద్య పద్ధతులపై సమావేశాల గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ప్రకృతి సేద్య మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన ద్రవ జీవామృతం తయారీ కషాయాల తయారీ ఉపయోగాల గురించి రైతులకు వివరించడం జరిగింది.

## భూరీసర్వేను వేగవంతం చేయాలి : ఆర్డీఓ



శృంగవరపుకోట, మే 4 ప్రభాతవార్త : భూరీసర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని ఆర్డీఓ సూర్యకళ తెలిపారు. గురువారం ఆర్డీఓ సూర్యకళ మండలంలో పర్యటించారు. బిఆర్కేపురం,క్రిష్ణాపురం గ్రామాల్లో భూరీసర్వే కార్యక్రమం పూర్తవడంతో ఆర్డీఓ సూర్యకళ ఆయా గ్రామాల్లో పర్యటించి భూసరిహద్దులను ఏమేరకు గుర్తించారో అలాగే స్టోన్ ప్లాంటేషన్ ఏమేరకు నిర్వహించారో ఆమె పరిశీలించారు. భూసర్వే పూర్తయిన బిఆర్కే పురంలో 2321 సర్వేరాళ్ళను భూసరిహద్దులలో ఏర్పాటు చేస్తున్నామన్నాని అలాగే క్రిష్ణాపురంలో 1976 సర్వేరాళ్ళను సరిహద్దులలో ఏర్పాటు చేస్తున్నామని తహశీల్దార్ శ్రీనువాసరావు ఆర్డీఓ సూర్యకళకు తెలిపారు. అలాగే కురిడి,క్రిష్ణ మహంతిపురం గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ పూర్తయిందని తెలిపారు. మండలానికి ప్రస్తుతం 8500 సర్వేరాళ్ళు వచ్చాయని తహశీల్దార్ శ్రీనువాసరావు ఆర్డీఓకు తెలిపారు. భూరీసర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆర్డీఓ సూర్యకళ తహశీల్దార్‌కు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ దురుగులు మహోన్నత వ్యక్తి

### – నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, మే 4 ప్రభాతవార్త : మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, పురాణ ప్రవచకుడు,ప్రముఖ పౌరాణిక కళాకారుడు, టిడిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ మద్దిల దురుగులు మహోన్నత వ్యక్తి అని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. స్వర్గీయ దురుగులు 19వ వర్ధంతిని పురస్కరించుకుని జరజాపుపేటలో గురువారం ఆయన కుమారుడు మద్దిల ప్రసాద్ (పోలీస్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వైస్ చైర్మన్ రామారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దురుగులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ పురాణ ప్రవచనాల ద్వారా, పౌరాణిక కళాకారుడుగా, రాజకీయ నాయకుడుగా స్వర్గీయ దురుగులు రాష్ట్ర వ్యాప్తంగా ఖ్యాతి నార్జించి గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారని అన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడుగా వ్యవహరించి జరజాపుపేట గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని రామారావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పలు రంగాల్లో సేవలందించి అవార్డులు అందుకున్న కడలి ప్రకాశరావు మాస్టారికి,మిత్రమా వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆ సంఘం అధ్యక్షుడు మద్దిల త్రినాధ శ్రీకృష్ణ ను,రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న సాధన యువజన సంఘం కార్యదర్శి పసుమర్తి వెంకటరమణను గ్రామ పెద్దల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అలాగే ఇంటర్మీడియేట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన పోలుబోతు ఇందుముఖి,మాత శైలజలకు, ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ సాధించిన ఎరుబోతు నిహారికలను కూడా జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్దిల ప్రసాద్‌తో పాటు నాగవంశం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిల వాసు,రిటైర్డు ప్రిన్సిపాల్ డాక్టర్ బోని బంగారునాయుడు, వైసిపి నాయకులు నల్లి శ్రీను,తుమ్మ నారాయణమూర్తి,నల్లి బంగారు చంద్రశేఖర్, మద్దిల శ్రీను, ఎం.ఎం.నాయుడు, టిడిపి నాయకుడు కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, సిపిఐ సీనియర్ నాయకుడు తాలాడ సన్నిబాబు, మిమ్స్ మెడికల్ కళాశాల హెచ్ఆర్ జనరల్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు, రిటైర్డు ఉపాధ్యాయులు పైడిపునాయుడు,సుంకర వాసుదేవరావు, బిపిఎం పసుమర్తి శ్రీనివాసరావు, తుమ్మ దుర్గారావు, మద్దిల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనంతో జగన్ బొమ్మలా : జనసేన ధ్వజం



గరివిడి, మే 4 ప్రభాతవార్త : ప్రజాదనంతో జగన్ బొమ్మ ప్రతీ ఇంటికి అతికించడం దారుణమని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు ఆక్షేపించారు. మండలంలోని బొండపల్లి గ్రామంలో జరిగిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో విసినిగిరి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ వైకాపా విధానాలపై విరుచుకుపడ్డారు. జగన్ ఇస్తున్న సంక్షేమ పథకాలు సొంత డబ్బుల్లా ప్రతీ ఇంటికి వచ్చి ఇన్ని లక్షలు నాలుగేళ్ళలో పంపిణీ చేశామని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని శ్రీనివాసరావు విమర్శించారు. గతంలో సంక్షేమ పథకాలు అందించిన కాంగ్రెస్, తెలుగుదేశం ఏ ఇంటికి వెళ్ళి పథకాలు అందించామని ఇన్ని లక్షలు అందించామని లెక్కలు చెప్పలేదన్నారు. జగన్ ప్రజాధనంతో స్టిక్కర్ల సంస్కృతికి శ్రీకారం చుట్టడం, ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడటంతో ఆయన పతనానికి ఆయన పునాది తవ్వుకుంటున్నారని విసినిగిరి ఆరోపించారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ నాయకులు తుమ్మగుంట సూరినాయుడు, తదితరులు పాల్గొని వైకాపా దౌర్జన్యాలపై ధ్వజమెత్తారు.

## నాడు భోగాపురం వేస్ట్.. నేడు భోగాపురం బెస్ట్

### పొలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి



సాలూరు, మే 4 ప్రభాతవార్త : భోగాపురం విమానాశ్రయం, కడప ఉక్కు పరిశ్రమకు ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలనలో మేము సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టుకున్నామని ఏపిలో ఉండే వనరులు ఉపయోగించుకుని ముందుకెళ్లామన్నారు. జగన్ చేతకానితనం వల్ల అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని విమర్శించారు. గురువారం ఉదయం ఆమె మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమకు ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారని, భోగాపురం విమానాశ్రయంపై జగన్‌కు ఏమైనా స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కి ఐదు వేల ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం నిర్మించామని, భోగాపురం విమానాశ్రయానికి వైసిపి నేతలు ఎన్నో అడ్డంకులు కల్పించారని భోగాపురం విమానాశ్రయానికి 2,700 ఎకరాలు సేకరించామని, విమానాశ్రయానికి ఇచ్చిన దాంట్లో 500 ఎకరాలు ఎందుకు తీసుకుంటున్నారన్నారు. సాలూరు మున్సిపాలిటీ, సాలూరు, పాచిపెంట, మక్కువ, మెంటాడ మండలాల పార్టీ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పండితుల వేదాశీర్వచనం



పార్వతీపురం, మే 4 ప్రభాతవార్త : బ్రాహ్మణ పండితులు శాస్త్రోక్తంగా ఎమ్మెల్యే జోగారావును ఆశీర్వదించారు. మన్యం జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలను చేపట్టిన డివివి సురేష్‌కుమార్ ఎమ్మెల్యేను గురువారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ కుమార్ జిల్లాకు చెందిన వేద పండితులతో పాటు కలిసి స్వామి వారి కండువా కప్పి వేద పండితులచే వేదాస్వీర వచనం అందచేసి ఎమ్మెల్యేని దీవించగా ఎమ్మెల్యే పండితులకు పదాభివందనం చేసి దీవెనలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నిరంతరం ప్రజా సేవలో నిమజ్ఞమై ఉండడంతో తామే కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యేని దీవించి ఆయన ఆరోగ్యంగా ఉండి ప్రజలకు భవిష్యత్ కాలంలో కూడా మరెన్నో మెరుగైన సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అందుకు భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ జిల్లా అన్ని దేవాలయాల తరుపున ఆశీర్వాదములు అందజేయడం జరిగిందని అసిస్టెంట్ కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పలు దేవాలయాల నిర్మాణం పనుల పురోగతిపై ఆరా తీస్తూ త్వరితగతిన వాటి నిర్మాణం పూర్తి చేశాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించడం జరిగిందన్నారు.

## జక్కువలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### – సంక్షేమ పథకాలపై ఆరాతీసిన డిప్యూటీ సీఎం



మెంటాడ, మే 4 (ప్రభాతవార్త) : మండలం జక్కువ గ్రామ పంచాయతీ రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అర్హులైన వారికి అన్ని ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి లేదా ఇంటి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి పథకాలు అందకపోతే వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. రెండో రోజు పంచాయతీలో జరగడంతో పండుగ వాతావరణం ఏర్పడిందని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు. సిఐ. లెంక అప్పలనాయుడు ఎస్ఐ సిద్ధార్థ కుమార్, జడ్పీటీసీ అధికార ప్రతినిధి, వైసీపీ సీనియర్ నాయకుడు రాజఅప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సారిక ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, కలిశెట్టి సూర్యనారాయణ మెంటాడ మండల సచివాలయం కన్వీనర్ కె.త్రినాథ్, అధికారులు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసిన డిప్యూటీ స్పీకర్



విజయనగరం, మే4 (ప్రభాత వార్త) : దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడాది పొడవునా ఏ నెలలో ఏ సంక్షేమ పథకాల లబ్ధి అందిస్తున్నామనేది సంక్షేమ క్యాలెండర్ ద్వారా ముందుగానే ప్రకటించి తదనుగుణంగా ఆయా పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. సంక్షోభాలెన్ని వున్నా చెప్పిన సమయానికి పథకాలను అందించడం వై.ఎస్.జగన్‌కు తప్ప మరెవ్వరికీ సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సంక్షేమ క్యాలెండర్‌ను ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి గురువారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన 98.44 శాతం హామీలను ఇప్పటికే ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి 2024 వరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల వారికి నెలవారీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో సంక్షేమ క్యాలెండర్‌ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్, ఎ.వి.సూపర్‌వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి, మే 4 ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వం హయాంలోనే ఉత్తరాంధ్ర పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, ముఖ్యమంత్రిపైన, వైసిపి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై చేసిన విమర్శలను ఖండించారు. ఆనాడు చంద్రబాబు హడావుడిగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేశారని, కానీ ఈ నాలుగేళ్ళలో పూర్తిస్థాయిలో అన్ని అనుమతులు తీసుకొచ్చి రైతులకు నష్ట పరిహారం చెల్లించి, ఇప్పుడు ఆసలైన శంకుస్థాపన ముఖ్యమంత్రి జగన్ చేశారన్నారు. తారక రామ తీర్థసాగర్ మిగులు జలాల ప్రాజెక్టు కూడా, ఎప్పుడో గత ప్రభుత్వాల్లో పూర్తి చేయాల్సిన కార్యక్రమాన్ని, ఈ ముఖ్యమంత్రి బాధ్యత తీసుకుని శంకుస్థాపన చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉత్తరాంధ్రలో అభివృద్ధి పనులు త్వరితగతిన జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, న్యాయవాది జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

శుక్రవారం, 05 మే 2023

## పార్వతీపురానికి బైపాస్ మంజూరు చేయాలి




పార్వతీపురం, మే 4 ప్రభాతవార్త : పార్వతీపురం పట్టణానికి బైపాస్ రహదారి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కేంద్రానికి బైపాస్, జాతీయ రహదారితో అనుసంధానం అవసరమని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి రీ సర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ, వ్యవసాయం, ఉద్యానవనాలు, గృహ నిర్మాణం, పంచాయతీరాజ్ శాఖల ప్రగతిని గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురం పట్టణానికి బై పాస్ రహదారి మంజూరు చేయాలన్నారు. పట్టణం గుండా ఒడిషా రాష్ట్రం రాయగడ ఇతర ప్రాంతాలకు భారీ వాహనాలు వెళుతున్నాయని, తద్వారా రద్దీ ఎక్కువగా ఉందని ఆయన వివరించారు. వంద కిలో మీటర్ల నిడివి గల చిలకపాలెం (ఎన్.హెచ్ 16) రామభద్రాపురం (ఎన్.హెచ్ 26) పార్వతీపురం రాయగడ (ఎన్.హెచ్ 326) రహదారి, ఆముదాలవలస, పాలకొండ, వీరఘట్టం, కూనేరు మీదుగా రాయగడను కలిపే 145 కిలో మీటర్ల కళింగపట్నం శ్రీకాకుళం పార్వతీపురం (సి.ఎస్.పి రోడ్) రహదారి పార్వతీపురం గుండా వెళుతుందని, వీటిని అభివృద్ధి చేయడం ద్వారా జిల్లా ప్రధాన కేంద్రానికి మెరుగైన అనుసంధానం జరిగి ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా గుండా వెళుతున్న విశాఖ రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని అరకు, పాడేరు జాతీయ రహదారిని కలుపుతూ జాతీయ రహదారి 16తో అనుసంధానం చేసి ఈస్ట్ కోస్టు కారిడార్ గా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు అన్నింటికి ప్రతిపాదనలు సమర్పించామని వివరించారు. వీటిపై చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ రహదారుల చీఫ్ ఇంజినీర్‌ను ఆదేశించారు. రహదారులు, భవనల శాఖ ముఖ్య కార్యదర్శి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జూన్ నుండి వర్షాలు ప్రారంభం అవుతుందని, అప్పటికి పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్ట సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యువత భవిత ప్రశ్నార్థంగా మారింది

### – మాజీమంత్రి కోండ్రు



రాజాం/విజయనగరం, మే 4 (ప్రభాతవార్త) : మాజీ మంత్రి రాజాం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ విజయనగరం అశోక్ గజపతిరాజు నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలలో ఉద్యోగాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తూ వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు కానీ హామీలు, మోసపూరిత మాటలతో మారేడు కాయకు మసి పూసినట్లు వ్యవహరిస్తున్నారని ఆయనపై మండిపడ్డారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అంటూ ప్రగల్భాలు పలికి నిరుద్యోగులను మోసం నట్టేట ముంచారన్నారు. ఉద్యోగుల ఓట్లు కోసం సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి నాలుగేళ్ల గడుస్తున్న ఆ మాటను నిలబెట్టుకోక పోగా, ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లగా 21, 545 యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పడాన్ని కొండ్రు గుర్తు చేశారు. రాష్ట్రంలో యువత చెడు వ్యసనాలకు బానిసై వాళ్ల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువత భవిష్యత్తు మెరుగుపడుతుందని మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మత్రి అశోక్ గజపతిరాజు, విజయనగరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా చిల్డ్రన్స సమ్మర్ క్యాంప్



గజపతినగరం, మే 4 ప్రభాతవార్త : వేసవి సెలవులలో విద్యార్థిని విద్యార్థులు తమ భవిష్యత్తు ప్రణాళికలపై మంచి ప్రవర్తనతో కూడిన జీవనశైలి అలవర్చుకుని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని రెవరెండ్ బినతాని యేలు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం గజపతినగరంలోని పంతెకొస్తు చర్చి ప్రాంగణంలో చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంప్ అట్టహా సంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్డ్రన్స్ అండ్ యూత్ డెవలప్ మెంటు ప్రోగ్రాం ద్వారా వివిధ గ్రామాలలో ఉన్న అనేకమంది యవ్వనస్తులను వారి జీవనశైలిలో గల మార్పులను మంచి చెడులను గ్రహించె విధంగా సేవా భారత్ సంస్థ నుండి అనేక విషయాలపై తర్ఫీదు ఇవ్వటానికి అనేక మంది దైవ సేవకులు రావడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి మెంటాడ గజపతినగరం రామభద్రపురం బొండపల్లి మండలాల నుండి సుమారు 250 మంది యవ్వనస్తులు రావడం జరిగిందని వారందరికీ సమ్మర్ క్యాంప్ ద్వారా ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగిందని సమాజ శ్రేయస్సు కొరకు యూత్ డెవలప్మెంట్ కొరకు ఎంతగానో సహకరిస్తున్న సేవా భారత్ సంస్థ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం పంతెకోస్తు చర్చిపాస్టర్ బండి సాల్మన్ రాజు, సేవా భారత్ విజయనగరం కోఆర్డినేటర్ పాస్టర్ సుధీర్, పాస్టర్ సతీష్, పాస్టర్ రవీంద్ర, చిల్డ్రన్స్ అండ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు కేరాఫ్‌గా మార్చారు

### మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు



గజపతినగరం, మే 4 (ప్రభాతవార్త) : అన్నపూర్ణగా పిలువబడే ఆంధ్ర ప్రదేశ్‌ను వైకాపా ప్రభుత్వం డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మార్చిందని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు విమర్శించారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా సరఫరా అవుతుందని, నిరుద్యోగ యువత వీటికి ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాలుగేళ్లలో ఏ ఒక్క ఉద్యోగ నియామకాలు ప్రభుత్వం చేపట్టకపోవడంతో, యువత చెడు వ్యసనాలకు బానిసవుతున్నారన్నారు. గతంలో 35 శాతం ఉన్న నిరుద్యోగ యువత ,ఇప్పుడు 73 శాతానికి చేరుకుందన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజు లక్షల టన్నుల గంజాయి రాష్ట్రం నుంచి ఇతర ప్రదేశాలకు వెళుతుందన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్లో కావడం సిగ్గుచేటన్నారు. ఇప్పటివరకు 1775 కేసులు మాత్రమే నమోదు అయ్యాయని అన్నారు.నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ప్రతీ ఏడాది విడుదల చేసే నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ కేసుల్లో మొదటి స్థానంలో ఉండడం సిగ్గుచేటు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి యువత జీవితాలతో ఆడుకుంటున్నాడని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయక, పరిశ్రమలు తీసుకురాక, మిషన్ల కోసం ఉన్న పరిశ్రమలను తరమడంతో రాష్ట్రంలో నిరుద్యోగం తీవ్ర స్థాయిలో పెరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు, రాష్ట్ర రైతు కార్యదర్శి లెంక బంగారునాయుడు, క్లస్టర్ ఇంచార్జిలు వైకుంఠం ప్రదీప్ కుమార్, డాకి నారాయణప్పడు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మో పులి..!



**శృంగవరపుకోట, మే 4 ప్రభాతవార్త :** మండలంలో మళ్లీ పులి అడుగు పడింది. పెదఖండేపల్లి గ్రామ పరిధిలోని కొండమెట్ట ప్రాంతంలో గురువారం కొందరు పశువుల కాపర్లు పులి అడుగు జాడలను గుర్తించారు. కొండమెట్ట ప్రాంతం వైపు పులి వెళ్లినట్లు అడుగు జాడలను గుర్తించారు. దీంతో స్థానిక గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈమేరకు ఎస్.కోట అటవీశాఖ అధికారులకు స్థానికులు సమాచారం అందించారు. ఎస్.కోట అటవీశాఖ బీటు అధికారి శ్రీనువాసరావు కొండమెట్ట ప్రాంతానికి చేరుకుని పులి అడుగు జాడలను గుర్తించారు. రాత్రి అటవీ సిబ్బందితో పహార కాస్తామని పులి ఎక్కడ సంచరిస్తుందో గుర్తిస్తామని తెలిపారు. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ బీటు అధికారి శ్రీనువాసరావు గ్రామస్తులకు సూచించారు.

## 'జగనన్నే మా భవిష్యత్'కు అనూహ్య స్పందన



**గంట్యాడ, మే 4 ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి గంట్యాడ మండలంలో అనూహ్యమైన స్పందన లభించిందని గంట్యాడ ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఎంపీపీ చాంబర్లో విలేకరుల సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో మండలంలో అన్ని గ్రామాలను శతశాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. దీనిపై మంచి స్పందన వచ్చిందని గృహసారథులు సచివాలయ కన్వీనర్లు నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలపై ప్రజలు అభిప్రాయాన్ని తెలుసుకోగా ప్రభుత్వం పాలన విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాటుపడుతున్నారన్నారు. సీఎం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలన్నీ అందుతున్నాయని మళ్లీ సీఎంగా జగన్ మోహన్ రెడ్డి కావాలని కోరుకుంటున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నా యని ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ పాల్గొన్నారు.

## భూతగాదాలు తగ్గించేందుకు రీసర్వే దోహదం

**– ఎంపీపీ గేదెల**



**ఎల్.కోట మే4 (ప్రభాత వార్త) :** భవిష్యత్తులో భూయజమానులు మధ్య భూ హద్దులు భూమి హక్కులకు సంబంధించి ఎటువంటి తగాదాలు రాకుండా నివారించేందుకు మాత్రమే ఈ భూముల రీసర్వేను సీఎం జగన్ ప్రవేశ పెట్టారని, దీనివలన రైతులకు భూహక్కుదారులకు సంబంధించి శాశ్వత పరిస్కారం లభిస్తుందని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. గురువారం గంగుబూడి సచివాలయంలో గంగుబూడి భూమల రీసర్వేకి సంబంధించి అవగాహన సదస్సు గ్రామస్థులతో తహశీల్దార్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీపీ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఈ సర్వేలో పాల్గొని ఎటువంటి సమస్య లేకుండా అధికారులకు సహకరించాలని ఎంపీపీ సూచించారు. గ్రామానికి చెందిన భూ యజమానులకు సర్వే ఎప్పుడు జరుగుతుందనేది వాలంటీర్ల ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేస్తావమన్నారు. సంబంధిత భూ యజమానులు దగ్గర ఉండాలని తహసీల్దార్ సూచించారు. అప్పుడే ఎటువంటి సమస్య వున్నా పరిష్కరించే వీలుంటుందని, ఎవరు ఎక్కడ వున్నా ఈ సర్వే సమయంలో ఉండాలని తహశీల్దార్ సూచించారు. గ్రామంలో 370 ఎకరాల భూమి ఉందని, ఈ భూమికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహిస్తామని సర్వేయర్ రామ తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం రంగాపురంలో కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ రాంబాబు, సర్పంచ్ ప్రసాద్, ఏఓ స్వాతి కుమారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘటాల వెంట పోటెత్తిన భక్తులు



**వీరఘట్టం, మే 4 ప్రభాతవార్త :** మండల కేంద్రం వీరఘట్టంలో శ్రీపైడి తల్లి అమ్మవారి గ్రామదేవత ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాంప్రదాయబద్దంగా జరుగుతున్నాయి. గురువారం లెంకవీధి, సెగిడివీధి, కొండివీధి, సాయినగర్, బార్నాల వీధి, గెంబలివీధిల్లో ఉదయం పాలజంగిడి, సాయంత్రం ఘటాలతో భక్తులకు దర్శన మిచ్చాయి. ఘటాల వెంట భక్తులు పొటెత్తడంతోవీధులన్నీ జనసంద్రంగా మారాయి. ఘటాలను మోసేందుకు పెద్దఎత్తున మహిళలు పోటీ పడ్డారు. అలాగే గ్రామదేవత ఉత్సవాల్లో భాగంగా పాత తహశీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న నూకాలమ్మ వద్దకు పెద్దఎత్తున భక్తులు వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించారు. సిరిమానును కూడా బూరాడ చిన్న ఆధ్వర్యంలో ప్రత్యేక తర్ఫీదు పొందిన వారితో చకచకా పనులను గావిస్తున్నారు. అందమైన విద్యుత్ కాంతులతో వీరఘట్టం దగదగా మెరిసి పోవడంతో పాటు గ్రామప్రజలు, వచ్చిన భక్తుల ఆహ్లాదం కోసం మార్కెట్‌యార్డులో పెద్దఎత్తున ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ గట్టి నిఘా ఏర్పాటు చేసింది.

## నాడు-నేడు పనులు సకాలంలో పూర్తి చేయాలి

**– ఐటిడిఎ పీఓ కల్పనాకుమారి**



**సీతంపేట, మే 4 ప్రభాతవార్త :** పాఠశాలలకు వేసవి సెలవులు సమయంలోనే నాడు-నేడు పనులను పూర్తి చేసుకోవాలని ఐటిడిఎ పిఓ కల్పనకుమారి అన్నారు. గురువారం దేవనాపురం ఎంపీపీ పాఠశాలను పీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా నాడు-నేడు పనులు ఎందుకు జరగట్లేదని పీఓ ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, పాఠశాల టీచర్ ఎందుకు పర్యవేక్షణ చేయట్లేదని అడిగారు. వారి వద్ద నుంచి సమాధానం లేకపోవడంతో ముగ్గురికి షోకాజ్ నోటీసు ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దేవనాపురం అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్త పనివేళలు సక్రమంగా పాటించట్లేదని, మెనూ ప్రకారం భోజనం ఎందుకు పెట్టట్లేదని మహిళా పోలీస్‌ను అడిగారు. పర్యవేక్షణ ఎందుకు చేయల్లేదా అని అడిగారు. దీనిపై మహిళా పోలీసుకు కూడా షోకాజ్ నోటీసు ఇస్తున్నట్లు పీఓ తెలిపారు. అంగన్వాడీ సెంటర్‌పై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సూపర్‌వైజర్‌కు ఆదేశించారు. అనంతరం జగతిపల్లి వ్యూ పాయింట్‌ను పరిశీలించారు. పనులు ప్రారంభం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడారు. అదేవిధంగా జాతాపు జగతిపల్లి నుంచి కోసంగిగూడ రోడ్డు పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఐటిడిఎ పరిధిలో ఉన్న ముక్కిడి పోలమ్మ వీడివికె కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో తయారు చేస్తున్న చీపుర్లు, జీడి ప్రాసెసింగ్ యూనిట్, బిస్కట్ల తయారీ, అగర బత్తీల తయారీ విధానాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో పీఓతో పాటు ఈఈ మురళి, డీఈ కృష, ఏఈ శ్రీవిద్య, వైకేపీ ఎపీడీ ఆర్.వి.రమణ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ క్యాలెండర్ ఆవిష్కరణ



**పార్వతీపురం, మే 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ క్యాలెండరును జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ఆవిష్కరించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల క్యాలెండరు ప్రకటించి షెడ్యూలు ప్రకారం అమలు చేస్తుంది. 2023-24 సంవత్సరానికి అమలుచేయనున్న సంక్షేమ పథకాలు వివరాలతో ముద్రించిన జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్‌ను కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్ట సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడ్డ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం

**– గిరిజనులకు ఉచితంగా కళ్యాణ మండపం**

**– కురుపాంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి చర్యలు**

**– టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి**





**సీతంపేట, మే 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ధర్మ ప్రచారంలో భాగంగా గిరిజన, మత్స్యకార, దళితవాడలు ఇతర వెనుకబడిన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమం గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, స్వర్ణలతరెడ్డి దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ వైవిసుబ్బారెడ్డి మాట్లాడుతూ తిరుమలకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోలేని భక్తుల కోసం గడిచిన నాలుగేళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల్లో సుమారు 2 వేల ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. సీతంపేటలో ఒకటిన్నర సంవత్సరాల అతితక్కువ వ్యవధిలో దాదాపు రూ.10కోట్లతో ఆలయ నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఆలయం వద్ద నిర్మించిన కళ్యాణ మండపాన్ని మరింతగా విస్తరించి, చుట్టుప్రక్కల గిరిజన భక్తులు ఉచితంగా శుభకార్యాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. మరో గిరిజన ప్రాంతమైన రంపచోడవరంలో ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు నూతన ఆలయంమహా సంప్రోక్షణ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతమైన కురుపాంలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజనులకు రవాణా, వసతి, ఆహారం ఉచితంగా కల్పించి తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనం ఉచితంగా చేయిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతాల నుంచి స్వామివారి మీద అచంచలమైన భక్తి విశ్వాసాలతో వేలాది మంది శ్రీవారి సేవకులు తిరుమలకు విచ్చేసి తోటి భక్తులకు సేవచేయడం అభినందించదగ్గ విషయమన్నారు. వీరందరికీ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నానని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాల నుంచి మరింత మంది శ్రీవారి సేవకులుగా భక్తులకు సేవలు అందించాలని కోరారు.

**భక్తులకు దర్శనం ప్రారంభం :**

మహాసంప్రోక్షణ కార్యక్రమం అనంతరం ఉదయం 10 గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభమైంది. సీతంపేట చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి విశేషంగా భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ బి.చంద్రశేఖర్, జెఈఓ వీరబ్రహ్మం, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు వి.కళావతి, పుష్పశ్రీవాణి, రెడ్డిశాంతి, కంబాల జోగులు, చిన్న అప్పలనాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లాది కృష్ణారావు, ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి, సబ్‌కలెక్టర్ నూరుల్ కమార్, జీసిసి ఎండి సురేష్‌కుమార్, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాలదీక్షితులు, టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, కంకణభట్టార్ శేషాచార్యులు, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్ఇలు టి.వి.సత్యన్నారాయణ, వెంకటేశ్వర్లు, విజిఓ మనోహర్ డెప్యూటీ ఈఓలు గుణభూషణ్‌రెడ్డి, వెంకటయ్య, శివప్రసాద్, ఇఇ సుధాకర్, ఎఇఓ రమేష్, డెప్యూటీ ఇఇలు ఆనందరావు, నాగరాజు, జెఈ రవికుమార్, సూపరింటెండెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజా ఆర్ఎస్ఆర్‌కె రంగారావు కళాశాలకు ఉద్యోగ కల్పనకు చేస్తున్న కృషికి ప్రశంసాపత్రం



**విజయనగరం, మే 4 ప్రభాతవార్త :** రాజా కళాశాల డిగ్రీ, పీజీ విద్యార్థులకు, ఉద్యోగ కల్పనలో భాగంగా కళాశాలలో అందిస్తున్న క్యాంపెస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కుగాను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చల్లా వీరేంద్ర కుమార్ తెలిపారు. తమ విద్యార్థులకు ఉద్యోగ కల్పన, పిజి సెట్లల్లో సీట్లను సంపాధించడానికి కావలసిన అన్ని వసతులను కళాశాలలో కల్పిస్తున్నామని, అదేవిధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకు అనుగుణంగా అన్ని విధాలుగా ఉన్నత స్థాయిలో నిలిచిపోయేవిధంగా రాజా కళాశాలలో అన్ని అవకాశాలు ఉన్నట్లుగా ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు ప్రోగ్రాంను ఎంతో విలువలతో అందిస్తూ, కళాశాలలో అత్యధిక క్యాంపస్ ప్లేస్మెంట్స్ అవ్వడానికి నిరంతరం కృషి చేస్తున్న కళాశాల ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎన్.శరత్ కుమార్‌ను ప్రిన్సిపాల్, కళాశాల చైర్మన్ ఆర్.వి సుజయ్ కృష్ణ రంగారావు, కరస్పాండెంట్ ఐ.మురళీ కృష్ణారావు, జాయింట్ సెక్రటరి ఆర్.బదరీ అభినందనలు తెలిపారు.

## సర్పంచ్ అనుమతితోనే ముందుకెళ్తాం



**మక్కువ, మే 4 ప్రభాతవార్త :** గురువారం ఎస్ పెద్దవలస గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉద్యాన శాఖ అధికారిని ప్రత్యూష భాను రైతులతో, స్థానిక సర్పంచ్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. మే 1న వార్తా పత్రికలో గ్రామ సర్పంచ్‌ను పట్టించుకోని అధికారులు అనే ప్రచురితమైన శీర్షికకు స్పందించి ఉద్యాన శాఖ అధికారిని గ్రామస్థాయి ఉద్యాన శాఖ అధికారిపై రైతులతో చర్చించారు. ఇకపై ఎలాంటి కార్యక్రమమైన స్థానిక సర్పంచ్‌కు తెలియజేస్తామని గ్రామస్థాయి ఉద్యాన శాఖ అధికారి ఉద్యాన శాఖ అధికారిని ప్రత్యూష భానుకు తెలియజేశారు. పంట నష్ట పరిహారాలు, ఈ క్రాఫ్ వివరాలు జాబితాను ఆర్బికే దగ్గర పొందుపరుస్తామని ఎవరికి ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే తమ దృష్టిలోకి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి రమణమ్మ, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయండి : ఎంపీడీవో



**వంగర, మే 4 ప్రభాతవార్త :** ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వి. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన వంగర మండలం మగ్గూరు, ఓనిని అగ్రహారం గ్రామాల్లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. అనంతరం మస్తర్ల రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరికి 272 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని, ఆ విధంగా పనులు జరపాలని ఆయన ఆదేశించారు. పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఏపీవో సంగం నాయుడు కు చెప్పారు. ఆవిధంగా ముందుగానే పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని, కొలతలు వేసి పనులు జరిపిస్తే ఆ విధంగా ఉపాధి లభిస్తుందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈసీ పాల్గొన్నారు.

## కొత్తగా 8 మంది వాలంటీర్లు నియామకం



**వీరఘట్టం, మే 4 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలో కొత్తగా 8 మంది వలంటీర్లును అధికారులు నియమించారు. వీరికి గురువారం ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు చేతుల మీదుగా నియామకపత్రాలను అందజేశారు. చిదిమి, పివిఆర్‌పురం, హుస్సేన్‌పురం, బిటివాడ, మూలలంక, చిట్టపులివలస, వీరఘట్టం గ్రామాల్లో వీరిని నియమించారు. అందరూ బాధ్యతగా పని చేయాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంఠ ఎంపీడీఓ వై.వెంకటరమణ, కర్రి లీలాప్రసాదరావు, మాచర్ల వెంకటరమణ, శ్రీరామ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడిన యువకుడు



**గజపతినగరం, మే 4 ప్రభాతవార్త :** మండలంలోని మరుపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు గురువారం గజపతి నగరం పోలీసులకు గంజాయితో పట్టుబడ్డాడు. గురువారం సాయంత్రం విలేకరుల సమావేశంలో సిఐ ఎల్.అప్పలనాయుడు వెల్లడించిన వివరాలు ప్రకారం, మరుపల్లి గ్రామానికి చెందిన పీతల శివ అనే యువకుడు గురువారం 5 కిలోల గంజాయి గ్రామానికి తీసుకు వస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన ఎస్సై సిహెచ్. గంగరాజు రెవెన్యూ సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడి చేసి శివ ను పట్టుకున్నారు. అతని వద్ద నుంచి అయిదు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. శివ చెడు వ్యసనాలకు బానిస కావడం వల్ల ఆదాయం కోసం గంజాయి సరఫరా మార్గాన్ని ఎంచుకున్నారని తెలిపారు. తరచూ తాటి ముంజులు రాయగడికి తీసుకువెళ్లి, అక్కడి నుంచి గంజాయి తీసుకువచ్చి గజపతినగరం పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు సిఐ ఎల్.అప్పలనాయుడు తెలిపారు.

## 8న మహిళల ప్రత్యేక పార్క్ ప్రారంభం



**విజయనగరం, మే 4 ప్రభాతవార్త :** నగరంలో మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పార్కును ఈనెల 8వ తేదీన రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆర్కే రోజా చేతులు మీదుగా ప్రారంభించనున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. ఈ మేరకు ఈ రోజు పార్కు ప్రాంతానికి చేరుకుని ఆసాంతం పరిశీలించారు. అభివృద్ధి పనులు ఏ మేరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. 8వ తేదీ కల్లా అన్ని సమకూర్చి పనులు పూర్తి అయ్యేవిధంగా చూడాలని అధికారులు ఆదేశించారు. అనంతరం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొలి మహిళా పార్కును ఈ నెల 8న ప్రారంభించి 11వ తేదీ కల్లా మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. మహిళలకు ఉపయుక్తంగా ఉండే విధంగా ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, పిల్లలకు క్రీడా ప్రాంగణం, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు అందుబాటులో ఉండే విధంగా మహిళా పార్కును రూపుందించడం జరిగిందన్నారు. కోటి 60 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మహిళా పార్కును మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాష్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకించి పార్కును ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఫోరం ఫర్ పీపుల్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని వర్గాల మహిళలకు పార్కు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. డాక్టర్ సతీష్ మాటూరు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారునాయుడు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అల్లు చాణక్య, మారోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



**రాజాం, మే4 (ప్రభాత వార్త) :** కొటారి లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాడి సాయి కృష్ణ (16) అనే విద్యార్ధి పదవ తరగతి చదువుతూ ఇటీవల జరిగిన పరీక్షలు రాసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. తండ్రి హరిబాబు కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయివడంతో తల్లి ఇద్దరు మగ పిల్లలను పెంచుతూ వస్తోంది. అయితే ఈనెల 4వ తేదీన కోచింగ్‌కి వెళ్తానని ఇంటి వద్ద చెప్పి వెళ్లిన సాయికృష్ణ రాత్రి అయిన ఇంటికి రాలేదు. దీనితో అతని చిన్నాన్న అయిన తాడిరామచంద్రరావు రాజాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాజాం సిఐ కె.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ సదస్సుకు నాయకులు హాజరుకావాలి



**విజయనగరం కలెక్టరేట్, మే 4 ప్రభాతవార్త :** బీసీలకు రాజ్యాధికారంలో భాగం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఐదో తేదీన రాజమండ్రిలో జరుగనున్న రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి జిల్లాలోని బీసీ నాయకులంతా తరలిరావాలని జాతీయ బీసీ సంఘ జిల్లా అధ్యక్షులు గదుల వెంకటరావు కోరారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 26జిల్లాల్లో బీసీ నాయకులతో జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో బీసీలను రాజ్యాధికారంలోకి తేడానికి ముఖ్య ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో బీసీలను బలోపేతం చేసి రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర వహించేవిధంగా ఈ సమావేశంలో నిర్ణయాలు చేయనున్నారన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, మజ్జి అప్పారావు, కార్యదర్శి ఎస్.ఎస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిల్లంపల్లి ఆచారి, యువత నాయకులు పట్నాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలంతా కలిసికట్టుగా ఉండాలి

**– రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి వెన్నె సన్యాసినాయుడు**



**గుర్ల, మే 4 (ప్రభాత వార్త) :** కార్యకర్తలంతా కలిసికట్టుగా ఉండాలని రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి వెన్నె సన్యాసి నాయుడు కార్య కర్తలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో రాగోలు గ్రామ టీడీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు చనమల మహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు మాట్లాడుతూ కార్యకర్తలంతా ఒకే మాటపై ఉండి పార్టీ అభివృద్ధికీ తనవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మీ వెంట మేమంతా ఉన్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.కిరణ్ కుమార్ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు నాగులపల్లి నారాయణరావు, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మండల అప్పలనాయుడు, జి.లక్ష్మణ రావు, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీరాములు నాయుడు, గ్రామ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీల్లో రక్త హీనత నివారణపై అవగాహన



**ఎల్.కోట (ప్రభాత వార్త) :** మండలంలోని మల్లివీడు వెల్‌నెస్ సెంటర్‌లో గర్భిణీల్లో సాధారణంగా కనిపించే రక్త హీనతకు సంబంధించి నివారణ ఎలా చెయ్యాలనే విషయంపై గురువారం అవగాహన కార్యక్రమానఇన జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ విస్తరణ అధికారిణి పి.రత్న కుమారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంంగా ఆమె గర్భిణీలకు పలు ఆరోగ్య విషయాలపై వివరించారు. ముఖ్యంగా పౌష్టికాహారం ఏవిధంగా తీసుకోవాలి, గర్భిణీగా వున్నప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆరోగ్య పరీక్షలు ఎలా ఎప్పుడు చేసుకోవాలో వివరించారు. ముఖ్యంగా హెమోగ్లోబిన్ 12 % నుంచి 13% వరకు ఉండేలా చూసుకోవాలని, ఐరన్ టాబ్లెట్స్ వాడడం తప్పని సరి అని అన్నారు. అంగన్వాడీలో అందించి పౌష్టికాహారం విధిగా గర్భిణీలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఆయాలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## 49వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వంలో కె కె రాజు



విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు బర్మా క్యాంపు కాలనీ సచివాలయం పిఆర్ గార్డెన్ మాణిక్యాంబ కాలనీ, చాకలి గెడ్డ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు 49వ వార్డు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్‌రావు కలిసి పర్యటించార. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు, చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రం మొత్తం 175 నియోజక వర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వాం కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులు తెలుసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని తద్వారా ఆయా సమస్యలను పరిష్కరం దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్స్ ఐ రవికుమార్, రాయుడు శ్రీను, నూకరాజు, 49వ వార్డు నాయకులు ఢిల్లీ రావు, రాము సరస్వతమ్మ పావని, రాంబాబు ఏషు, ఆచారి మున్నా, సుబ్బలక్ష్మి మస్తాన్ దేవుడు హైమ, సీనియర్ నాయకులు షేక్ బాబ్జి, కె చిన్న వసంతల అప్పారావు, సబ్బవరపు శ్రీను గురువోజి కర్రి రామారెడ్డి, జక్కంపూడి సత్యనారాయణ అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కళాశాలలో స్కిల్ హబ్ 3 నెలల కోర్సులు ముగింపు

## సర్టిఫికేట్స్ అందజేసిన కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి



విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

విశాఖ మహిళా డిగ్రీ కళాశాల నందు స్కిల్ హాబ్ 3నెలల బ్యూటిషియన్ కోర్సు, ట్రైలరింగ్ కోర్సు నిర్వహించబడింది. శిక్షణా పూర్తి చేసిన 60మంది మహిళలకు కళాశాల ప్రిన్సి పాల్, ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా మేనేజర్ సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు. మహిళా సాధికారతే లక్ష్య ంగా స్కిల్ హాబ్స్‌లో కోర్సులు ఏర్పాటు చేయడం జరిగిందని డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులు కూడా ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో మహిళా కళాశాల నుంచి శిక్షణా పొంది సర్టిఫికేట్ ్ర అందుకున్న అందరిని ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా మేనేజర్ సాయికృష్ణ చైతన్య అభినందించారు. ఈ కార్యక్రమం నందు కాలేజీ ఏజిఓ డాక్టర్ కె సుధా ట్రైనర్ ఏ పావని, ఏపిఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ కె ప్రశాంతి గోపాలరావు పాల్గొన్నారు.

# సాంసంగ్ నియో క్యూలిడ్ టీవీలు వచ్చేసాయి




విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

ఏదైతే స్వయం చాలకంగా స్మార్ట్ పరికరలని గుర్తించి టివికి కనెక్ట్ చేసే లాట్ హాబ్ కామ్ ఆన్‌బోర్డింగ్ ఫీచర్ కొత్తగా జోడించినబడ్డదానితో ఉపకరించబడిఈ 2023 లైన్ ఆప్ నియో క్యూలిడ్ టీడీలు మార్చిపోలేని అనుభవాన్ని ప్రతి ఆటగాడికి హామీ ఇస్తాయి. అబ్బురపరిచే పిక్చర్ మరియు ధ్వని నాణ్యత ఈ నియో క్యూలిడ్ టీవీల పైన చిత్రాలు నమ్మలేనట్లుగా కనిపిస్తాయి ఇది 33 మిలియన్ల పిక్సెల్స్ వరకు పవర్ ఆఫ్ చేయబడి బిలియన్ వర్ణాలను అదించే సాంసంగ్ క్యాంటమ్ మాట్రిక్స్ సాంకేతిక ధన్యవాదాలు ఇది 14-బిట్ ప్రాజసింగ్ ఏ 1 ఆప్‌స్కేలింగ్‌తో ఉండి సజీవమైన పిక్చర్ కొరకు షాప్ ఆడాప్టిన్ కాంతి నియంత్రణ మూడు కోణాలకి రియల్ డెప్త్ ఎన్‌హాంసర్ ప్రొ వంటి ఫీచర్స్‌కి సామర్థ్యానిచ్చే క్వాంటమ్ మిని లిడ్ లిట్ టీవీకి మద్దతిస్తుంది.

# పాదచారులకు రాగిజావతో పాటు లస్సీ, మజ్జిగ పంపిణీ



జగదాంబ, ఏప్రిల్ 4,ప్రభాతవార్త

రాగిజావతో పాటు, లస్సి, మజ్జిగలను వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పంపిణి చేశారు. పోషక విలువలు కలిగినరాగిజావ, మజ్జిగను కూడా పంపిణిచేస్తున్నారు. ఈ ఏడాది కూడా రాగిజావా చలివేంద్రాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. ఈరోజు 21వ రోజు సందర్భంగా రాగిజావతో పాటు లస్సి ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్లను ప్రత్యేకంగా అందచేస్తున్నారు. బాటసారులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కలగచేయడానికి సంస్థ వారుఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా సభ్యులు నాగమణి, సుజాత, అచ్యుత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# సంపద కేంద్రం పరిశీలన

నక్కపల్లి, మే 4, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేటలో ఉన్న చెత్త నుంచి సంపద తయారు చేసే సంపద కేంద్రాన్ని ఎండివో దెందుకూరి సీతారామరాజు గురువారం పరిశీలించారు. కేంద్రం నిర్వహణ విషయమై కార్యదర్శి పివిపి రాజశేఖర్ వివరించారు. తడి, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియతో పాటు గ్రామంలో ఎక్కడా చెత్త ఉండకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఆయనతోపాటు ఎంపివో ఈశ్వరరావు, ఇన్‌చార్జి ఇవో ఆర్టీ మజ్జి శ్రీనులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆరిలోవ, మే 4, ప్రభాతవార్త

విమ్స్ ఆసుపత్రికి సంబంధించిన సబ్ స్టేషన్ 11కెవి ఇందిరా నగర్ ఫీడర్ నిర్వహణ, చెట్ల కొమ్మలను తొలగింపు పనులు చేపట్టనుండడంతో శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలగనుందని జోన్-3ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇందిరానగర్, రాజీవ్‌నగర్, ఆదర్శనగర్, రవీంద్రనగర్, బీఎన్ఆర్ నగర్, తోటగరువు, హనుమంతవాక కొండ పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలగనున్నట్లు తెలిపారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సహాయం



జగదాంబ, మే 4, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు దూడ రాజు ఆరోగ్యం బాగోలేక బీచ్‌రోడ్డులో గల ఎఎన్ బీచ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా వాసుపల్లి గణేష్‌కుమార్ దూడరాజును ఆసుపత్రిలో పరామర్శించి ఐదు వేల రూపాయలు దూడరాజు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, వివేకానంద సంస్థ వారు ఎమ్మెల్యే గణేష్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# లఘు చిత్ర దర్శకుడికి ఫా సన్మానం



విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

దాసరి నారాయణరావు 75వ జయంతి సందర్భంగా దర్శకుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం నిర్వహించిన కార్యక్రమంలో లఘు చిత్ర దర్శకుడు మణిభూషణ్‌కుమార్‌ను ఫా డైరెక్టర్ సన్ మూర్తి ఘనంగా సత్కరించారు. ఎంవీపీ కాలనీలో గల డిజిటల్ వీడియో సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రార్టిస్ట్స ఫా డైరెక్టర్ సన్‌మూర్తి మాట్లాడుతూ కళాకారులకు ఆదర్శం దాసరి నారాయణరావు అని కొనియాడారు. 150కు పైగా చిత్రాలకు దర్శకత్వం వహించి గిన్నిస్ రికార్డు సాధించిన వ్యక్తి దాసరి అన్నారు. ఇటువంటి వారిని నేటితరం దర్శకులు ఆదర్శంగా తీసుకొని మంచి ఇతివృత్తం కలిగిన కథలను సమాజానికి అందివ్వాలని కోరారు. తన షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ప్రభుత్వ గుర్తింపు సంపాదించుకున్న మణిభూషణ్ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ట్రెజరర్ మహేష్, బుల్లితెర నటి నైనిత, నటుడు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంశెట్టి చొరవతో సెల్ టవర్ నిర్మాణంకు మహర్దశ

## భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం లక్ష్మిపురం



విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

ఎన్నో ప్రభుత్వాలు మారాయి మరెన్నో పార్టీలు పుట్టాయి ఎంతోమంది అధికారంలో కూర్చున్నారు. కానీ ఏ ఒక్క పార్టీ గాని ఏ ఒక్క యంయల్ఏ గాని శతాబ్దాలుగా ఆనందపురం మండలంలో గల దిబ్బంద గోరింట రామవరం, ఇచ్ఛాపురం గ్రామాల్లో సెల్ టవర్ లేక ఎలాంటి కమ్యూనికేషన్ లేక ఇబ్బందులు పడుతున్న సమస్యకు పరిష్కారం చూపలేకపోయారు. ఇదే విషయాన్ని ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి స్థానిక ప్రజల తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి బియస్ యన్ రోల అధికారులతో మాట్లాడి పట్టువదలని విక్రమార్కుడు లా ప్రత్యేక దృష్టి సారించి సెల్ టవర్స్ నిర్మిణానికి నేటితో అప్రూవల్ జీవో తీసుకువచ్చి సంపూర్ణత చేకూర్చడం జరిగింది. ఎన్నొ ఏళ్ళ దీర్ఘకాలిక సమస్య అయిన సెల్ టవర్ నిర్మణం కి శ్రీకారం చుట్టిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి సంతోషంతో గ్రామల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# పిఎంశ్రీ పథకం జాబితాలో వేంపాడు ఉన్నత పాఠశాల

## ఆనందంలో గ్రామస్తులు



నక్కపల్లి, మే 4, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంశ్రీ) పథకానికి జిల్లాలో ప్రకటించే జాబితాలో మండలంలోని వేంపాడు ఉన్నత పాఠశాల ఉండటం అటు ఉపాధ్యాయులు, ఇటు గ్రామస్తులు, చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉన్నత పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థుల సంపూర్ణ విద్యా ప్రగతికి పెద్ద పీఠ వేస్తూ కేంద్ర ప్రభుత్వం పలు మార్గదర్శకాలు జారీ చేయనుంది. ప్రధానంగా విద్యార్థుల్లో చదువు ఏ విధమైన నాణ్యత వారిలో సమానత్వంతో ఆధారంగా పలు అంశాలు ఈ పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో ఉనా న్నయి. ఈ పీఎంశ్రీ ప్రాజెక్టు ఎంపికైన పాఠశాలల్లో ఐదు సంవత్సరాల పాటు అమలులో కొనసాగుతుందని తెలుస్తుంది. ఆ విధంగా ఐదు సంవత్సరాలు ఎంపికైన వేంపాడు పాఠశాలల్లో అత్తుత్తమంగా విద్యా బోధన ద్వారా విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేలా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. ఆ మేరకు బోధనా భ్యాసాల ద్వారా గుణాత్మక విద్య, ఆధునిక వసతులతో ల్యాబ్‌లు, స్మార్ట్ తరగతి గదులు, డిజిటల్ గ్రంథాలయాల ఏర్పాటులో భాగంగా విద్యార్థులు పలు క్రీడల్లో రాణించేటట్లు క్రీడా మౌళిక వసతులు సకలం కల్పించేందుకు ఈ పథకంద్వారా పాయకరావుపేట నియోజకవర్గంలో వేంపాడు ఉన్నత పాఠశాలతో పాటు ఎస్.రాయవరం మండలం దార్లపూడి ఉన్నత పాఠశాల, పాయకరావుపేట పట్టణంలో ఉన్న ఉన్నత పాఠశాలు జిల్లాలో ప్రకటించే 24 పాఠశాల జాబితాలో చోటు సంపాదించారు. కోటవురట్ల, కశింకోట, రాంబిల్లి, పరవాడ, రోలుగుంట, సబ్బవరం, మండల కేంద్రాల్లో ఉన్న పాఠశాలలకు అవకాశం రాగా ఎ.కోడురు (కె.కోటపాడు), కింతలి (మాడుగుల), గిడుతూరు (మాకవరపాలెం), యర్రవరం (నాతవరం), తుమ్మపాల (అనకాపల్లి), సీతయ్యపేట (బుచ్చియ్యపేట)', లక్ష్మీపురం (చోడవరం), చీడిగుమ్మల (గొలుగొండ), గణపర్తి (మునగపాక), వేములపూడి (నర్సీపట్నం), చినపాచిత (రావికమతం), కోనాం (గురుకులం), ఏటికొప్పాక (యలమంచిలి అచ్చుతాపురం (గురుకుల పాఠశా) లు ఈ జాబితాలో ఉన్నట్లు తెలిసింది. ఈ పథకంలో చోటు సంపాదించిన ఉన్నత పాఠశాలకు ఖర్చు పెట్టే ఖర్చు కేంద్ర ప్రభుత్వం 60 శాతం కేటాయించగా 40 శాతం భరించాల్సి ఉంటుంది. ఈ జాబితాలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వేంపాడు ఉన్నత పాఠశాల ఎంపికవ్వడం ద్వారా పాఠశాల చుట్టు ప్రక్కల గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



### అందరి ప్రోత్సాహం : కోడి శ్రీనివాసరావు (హెచ్ఎం)



ఈ పీఎం శ్రీ పథకానికి వేంపాడు ఉన్నత పాఠశాల ఎంపిక కావడం సంతోషంగా ఉందని, ఈ విధమైన ప్రగతి సాధించడానికి సాటి ఉపాధ్యాయులు కృషితో పాటు గ్రామస్తుల ప్రోత్సాహం వల్లనే సాధ్యమయ్యిందని హెచ్ఎం కోడి శ్రీనివాసరావు (ప్రభాతవార్త) కు తెలిపారు. ప్రధానంగా జిల్లా స్థాయి రీజియన్ స్థాయి విద్యాశాఖాధికారుల ప్రోత్సాహం ఎంతో ఉందని, మరి ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ సెంటర్ రావడం, చుట్టు ప్రక్కల విద్యార్థులకు ఉపయోగపడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తిదో భవిష్యత్తులో ముందుకు పోతామన్నారు.

### సంతోషంగా ఉంది... ఇంకా సహకారం అందిస్తాం... గ్రామ పెద్దలు

పీఎంశ్రీ పథకానికి జిల్లాలో వేంపాడు ఉన్నత పాఠశాల ఎంపిక కావడం, అది మా గ్రామ మవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, ఇదే ఆనందంతో మరింతగా సహకారం అందిస్తామని మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజులతోపాటు గ్రామ పెద్దలు కళ్ళేపల్లి బాబ్జీరాజు, అయినంపూడి పేరాజు (బాబు), నాగులరాజు, మాజీ సర్పంచ్ కళ్ళేపల్లి సత్తిబాబురాజు, దత్తుడు, అప్పలరాజు, అయినంపూడి సురేష్ రాజు, రవిరాజు, శ్రీనురాజు (బాబిలగారి) పేరూరి బాబ్జీ సర్పంచ్, ఏడిద నూకరత్నం, ఎంపీటీసీ కుంచే మధు, స్కూల్ చైర్మన్ మొల్లి శ్రీను, పిఎసిఎస్ అధ్యక్షులు సూరకాసుల గోవిందు, రామలక్ష్మి, ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, కళ్లేపల్లి వరహాల రాజు (బుజ్జి) వెంకటపతిరాజులతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిర్లక్ష్యంగా ఉండకండి ... పని కల్పించండి

## మేట్లుకు సూచించిన ఎండివో



నక్కపల్లి, మే 4 ప్రభాతవార్త

ఉపాధి హామీ పనులు విషయంలో అర్హత కలిగిన కూలీలకు పని కల్పించాలని ఆ దిశలో మేట్లు పనిచేయాలని ఎండివో దెందుకూరి సీతారామరాజు సూచించారు. గురువారం మండలంలోని రాజయ్యపేటలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సచివాలయంలో మేట్లుతో పనులు విషయమై సమీక్షా చేశారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనికల్పించాలని, ప్రతీ ఒక్కరికి 272 పనిదినాలు వచ్చేటట్టు చూడాలన్నారు. ప్రధానంగా కూలీలకు అవగాహన కల్పించాలని, వారి భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



ఆయనతోపాటు ఎపివో ఈశ్వరరావు, ఇన్‌చార్జి ఇవో ఆర్టి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఇసి, పిఆర్పేలు ఉన్నారు.

# మంత్రి అమర్నాధ్ 3 కోట్ల 41 లక్షలు అభివృద్ధి పనులు ప్రారంభం



అనకాపల్లి, మే 4, ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు సత్య నారాయణ పురం, పిసినికాడ గ్రామాల్లో 3 కోట్ల 41 లక్షలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ పిసినికాడ గ్రామంలో మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూ ఒక గ్రామానికి కోటి రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభించామని అన్నారు. గ్రామాల్లో సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్స్, సీసీ డ్రైన్స్ ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు మేరకు చేపడుతున్నామన్నారు. ఇంటింటికి కొళాయికి 75లక్షల రూపాయలతో పనులు ప్రారంభించనున్నారు. గ్రామస్తులు స్థలాన్ని చూపిస్తే 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపాన్ని నిర్మించి ఇస్తామన్నారు. గ్రామ సర్పంచ్ ఎల్లపు వెంకటరమేష్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ గెలిచిన అనంతరం గ్రామస్తులు సత్తమ్మ తల్లి అమ్మవారికి మ్రొక్కులో భాగంగా మంత్రి అమర్నాధ్ రాకతో నేడు గ్రామంలో ప్రారంభోత్సవాలతో పాటు పండుగ ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలపై వివరించగా అమర్నాద్ రెండు పంచాయితీలుగా రెవిన్యూ ను వేరుచేసి త్వరలోనే రెండు ప్రాంతాల సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్ మల్ల బుల్లిబాబు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, జడ్పీ వైస్ చైర్మన్ బి శెట్టి వరాహ సత్యవతి, ఎంపీటీసీ మొల్లేటి హైమా శివాజీ, జోగా నాగమణి నాగేశ్వరరావు, ఇతరగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# గంటా, వేపాడలను కలిసిన కర్రి వెంకటేష్



విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గపు శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావును ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావులను టీడీపీ నక్కపల్లి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ గురువారం మర్యాదపూర్వకంగా టీడీపీ యువ నాయకుడు మీగడ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో విశాఖలో కలిశారు. పార్టీ కోసం కష్టపడాలని వెంకటేష్‌కు గంట, వేపాడలు సూచించారు.

# ప్రతీ ఒక్కరూ బీమా పొంది ఉండాలి

## లీడ్ మేనేజర్ సత్యనారాయణ



నక్కపల్లి, మే 4, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో ఎస్ఎల్‌బిసి సహకారంతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల వినియోగంపై బీమా పొందే విధానంపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో చినదొడ్డిగల్లు యూనియన్ బ్యాంక్ మేనేజర్ సందీప్, డిఎం కు సుభాష్‌ల ఆధ్వర్యంలో లీడ్ మేనేజర్ సత్యనారాయణ జీవన్ జ్యోతి బీమా యోజనకు కేవలం 436 రూపాయలు సంవత్సరానికి చెల్లిస్తే రెండు లక్షలు వరకు బీమా వర్తిస్తుందని, పిఎం బీమా యోజన కేవలం 20 రూపాయలు చెల్లిస్తే 18సం.ల నుంచి 70సం.ల వరకు రెండు లక్షలు బీమా వర్తిస్తుందని తెలియజేశారు. జూన్ ఒకటి నుంచి 2024 మే 31 వరకు వర్తిస్తుందని, ప్రతీ ఒక్కరూ బ్యాంకులో ఖాతాదారులు ఉపయోగించుకుంటే ఉపయోగం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బీమా పత్రాలను మండలంలోని బంగారమ్మపేటలో మత్స్యకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖాధికారి సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఇన్నోవా క్రిస్టా టాప్ గ్రేడ్స్ ధరలను ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటర్ నుడు తమ నూతన ఇన్నోవా క్రిస్టా రెండు గ్రేడ్స్ ధరలను వెల్లడించింది. టయోటా కిర్లోస్కర్ మోటర్ స్లేల్స్ (స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ మెరుగైన ఫ్రంట్ ఫేసిమా కలిగి ఉంటుందని దీనిని కఠినమైన ధీడమైన ప్రదర్శన కోసం నిర్దిష్టమైన ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందన్నారు. వ్యాపారవేత్తలు కార్పొరేట్ అవసరాలు తీరుస్తుందని ఎక్స్ షోరూమ్ ధరలు దేశవ్యాప్తంగా అన్ని గ్రేడ్‌లకూ వర్తిస్తాయన్నారు. ప్రీమియం కలర్స్‌కు అదనపు ధరలు వర్తిస్తాయనీ ప్రీమియం కలర్స్‌కు అదనపు ధరలు వర్తిస్తాయనీ తమ విభాగంలో ఈ ప్రతిష్టాత్మక ఎంపీవీ అగ్రగామిగా 2005లో మార్కెట్‌లో విడుదైలన నాటి నుంచి నిలవడంతోపాటుగా ఇప్పటివరకు ఆ ఒక మిలియన్‌కు పైగా యూనిట్లు విక్రయించబడ్డాయని చెప్పారు.

यूनियन बैंक యూనియన్ బ్యాంక్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పోర్టు బ్రాంచ్-04341
శ్రమశక్తి భవన్, డిఎల్‌బి బిల్డింగ్, విశాఖపట్నం-530001. ఫోన్:0891-2546792/2546791

స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 15.11.2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 14,83,641.23 (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయలు మరియు ఇరవై మూడు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ జగతపురావు ఉదయ్ శబరినాథ్** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **04-05-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోర్టు బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 14,83,641.23 (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయలు మరియు ఇరవై మూడు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(మధురవాడ ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 4996/2015, ప్రకారం శ్రీ జగతపురావు ఉదయ్ శబరినాథ్ పేరునగల ఆస్తి):** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం, మధురవాడ సబ్ - రిజిస్ట్రేషన్ జిల్లా, విశాఖపట్నం రూరల్ మండలం, ఎండాడ గ్రామం, ప్లాట్ నెం. 3 (వివేకానంద నగర్), సర్వే నెం. 49/1, పట్టా నెం. 249, మొత్తం 455 చ॥గ॥ (380.38 చ॥మీ॥) విస్తీర్ణం స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 52.5 చ॥గ॥ లేదా 43.89 చ॥మీ॥ వాటాతో "తేజ్ రెసిడెన్సీ", 1వ అంతస్తు నందు 1530 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణం, స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ కారు పార్కింగ్ కలిగిన ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-202". **అపార్ట్‌మెంట్ హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం. 2 స్థలం, దక్షిణం: 30 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 4 స్థలం, ఉత్తరం: చెట్టుపల్లి అప్పలరాజు స్థలం. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: బహిరంగ ప్రదేశం, దక్షిణం: బహిరంగ ప్రదేశం, పడమర: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: ఉమ్మడి వరండా మరియు మెట్లు, లిఫ్ట్, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-201.

తేది: 04.05.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త
రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు
— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు
పెదగంట్యాడ, ఉక్కునగరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-05-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్లు 9848306312, 8500297996

## 100 కుటుంబాలు ఉపాధిని కాపాడాలని భీమిలి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా



భీమునిపట్నం, మే 4, ప్రభాతవార్త

భీమిలి మండలం, దాకమర్రి పంచాయితీ పరిధిలో ఉన్న ఎర్ర క్వారీలో 100 కుటుంబాలు వరకు క్వారీలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. పక్కనే ఉన్న ప్రాంతంలో అనుకూలం కానీ ప్రాంతంలో జగనన్న కాలనీ పేరట కొంతమందికి ఇల్లు కేటాయించారని చెప్పడంతో ఇక్కడ కార్మికులు ఆందోళన చెంది స్థానిక భీమిలి ఎమ్మార్వోకి మెమోరాండం ఇస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జోన్ అధ్యక్షులు ఆర్.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వెంటనే మార్చుకోవాలని, 100 కుటుంబాల వరకు గత 40 సంవత్సరాల నుండి ఎర్ర క్వారీలో జీవనం కొనసాగిస్తూ తన కుటుంబాలను పోషించుకుంటున్నారని వీరి మీద ఆధారపడి మరొక 500 మంది జీవనం కొనసాగిస్తున్నారని, వీరి ఉపాధిని దెబ్బతీసే విధంగా వారి పక్కనే జగనన్న ఇల్లును కేటాయించడం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం తమ నిర్ణయం మార్చుకొని వేరే చోట లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని ఇది అనుకూలమైన ప్రాంతం కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రవ్వ నర్సింగరావు, ముద్దాడ రాము తాతయ్య నాయుడు, సూర్యనారాయణ, తోటయ్య, దేవుడు క్వారీ కార్మికులు పాల్గొన్నారు.

## అకేళ్ళ మృతి తీరని లోటు



భీమునిపట్నం, మే 4, ప్రభాతవార్త

చిట్టివలసకు చెందిన అయ్యప్ప దీక్షా పరులు నాకు అత్యంత ఆత్మీయులు ఆధ్యాత్మిక వేత్త గురుస్వామి కీర్తిశేషులు అకేళ్ళ నరసింహ మూర్తి అకాల మరణం చెందారని చింతిస్తూ ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, భీమిలితో పాటు పలు ప్రాంతాల్లో ఎంతో మందిని ఆధ్యాత్మికంగా నడిపించిన ఆయన లేని లోటు తీరనిది అని సంతాపం తెలిపిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గాదు శ్రీను, గాదు తాతినాయుడు, అక్రమాని రామునాయుడు, ఠాగూర్ తదితరులు ఉన్నారు.

## డబుల్ ధమాకా సిఎం జగన్మోహన్ రెడ్డి

### శంకుస్థాపనలపై స్పందించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మే 4, ప్రభాతవార్త

మళ్ళీ చెల్లికి పెళ్లి సినిమా డైలాగ్‌లా గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలు చేసిన పనులకే మళ్ళీ మళ్ళీ శంకుస్థాపనలు చేసి రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టడంలో సిఎం జగన్ రెడ్డి అంత చాకచక్యం ఉన్న నాయకుడు దేశంలో మరొకరు ఉండరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరిటచేసిన శంకుస్థాపనలు ప్రజలను మభ్యపెట్టి, గందరగోళానికి గురిచేసే విధంగా ఉందని అన్నారు. గురువారం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా భోగాపురం విమానశ్రయానికి, అదాని డేటా సెంటర్‌కు శంకుస్థాపనలు చేసిన విషయం రాష్ట్ర ప్రజలు మర్చి పోలేదని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్‌పై గతంలో ఎన్నో కొర్రులు వేసిన మీరు నేడు శంకుస్థాపన ఎలా చేశారని అడిగారు. అధికారంలోకి వస్తే భోగాపురం ఎయిర్ పోర్ట్ కోసం ఇచ్చిన భూములు రైతులకు వెనక్కి ఇచ్చేస్తామని, భోగాపురం ఎయిర్ పోర్ట్ తయారయితే విశాఖ ఎయిర్ పోర్టులో ఈగలు తోలుకోవడమే అని చెప్పిన విషయం మర్చిపోయారా అని నిలదీశారు. చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేస్తే ఎన్నికల హడావుడి కోసం తపన అని ఎద్దేవా చేశారని, మరి నాలుగేళ్లు కళ్లుమూసుకొని ఇప్పుడు చేసిన శంకుస్థాపన ఏ హడావుడి కోసమని ప్రశ్నించారు. ఐటీకి అంబాసిడర్ నారా చంద్రబాబు నాయుడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ అభివృద్ధి గాని, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండగా విశాఖలో ఐటీ హబ్ ఏర్పాటుకు గాని నాడు చంద్రబాబు నాయుడు వేసిన బీజమని అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాతే విశాఖలో ఐటీ కంపెనీలు ఖాళీ అయిన సంగతి మర్చిపోకూడదని అన్నారు. అదాని డేటా సెంటర్‌కి చంద్రబాబు శంకుస్థాపన చేసినా సరే మళ్ళీ శంకుస్థాపన చేశారని అన్నారు. కడప స్టీల్ ప్లాంట్, అదాని డేటా సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్టు ఇలా ఎన్నో వాటికి మీరు చేసిన డబుల్ ధమాకా శంకుస్థాపనలు రాష్ట్రంలో ఉండే ప్రతీ సామాన్యుడు గమనిస్తున్నారని అన్నారు. విశాఖలో కాపురం పెడతానని ఉగాది, మే, సెప్టెంబర్ అని ఎలా వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారో ఇది కూడా అంతేనా? అని అన్నారు. మీరు బయటకు వస్తే జనాలు బయటకు రాకూడదు. వచ్చినా వందల కిలోమీటర్లు దూరంలో వాహనాలు ఆపేస్తారు.. చేసిన వాటికే మళ్ళీ మళ్ళీ శంకుస్థాపనలు చేస్తారు, చెప్పిన అబద్దాలే మళ్ళీ మళ్ళీ చెబుతారు. రాష్ట్రానికి ఈ నాలుగేళ్ల వైకాపా పాలనలో ఒక్క ఐటీ కంపెనీ కూడా రాలేదు, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు కానీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో తలాతోక లేని ఈ హడావుడి శంకుస్థాపనలు ఎవరిని మభ్యపెట్టడానికని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## 70 లక్షలతో బొగ్గు రోడ్ నుంచి కమ్యూనిటీ హాల్ వరకు రోడ్డుకు శంకుస్థాపన



భీమునిపట్నం, మే 4, ప్రభాతవార్త

చిట్టివలసలో బొగ్గు రోడ్డుగా పిలవబడే రోడ్డు 70 లక్షలతో భీమిలి రోడ్ నుంచి చిట్టివలస కమ్యూనిటీ హాల్ వరకు నిర్మించే రోడ్డుకు గురువారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఎంతో ముఖ్యమైన రోడ్డు స్థానికుల అభ్యర్థనపై స్థానిక ఎమ్మెల్యే 70 లక్షల రోడ్డు విస్తరణకు వేసేందుకు మంజూరు చేశారు. ఈ సందర్భంగా రోడ్డును మంజూరు చేసిన ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుని చిట్టివలస ప్రజలు సన్మానాలతో ముంచెత్తారు. వైస్సార్సీపీ నాయకులు కొప్పల ప్రభావతి, కొప్పల రమేష్, జీరు సుజాత, బింగి హరికిరణ్ రెడ్డి తదితరులు సత్కరించారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డును నాణ్యతగా త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొప్పల కృష్ణారావు, అక్రమాని చిన్న బాబు, చిల్ల ప్రమీల, ఎం.ఆదినారాయణ, చిల్ల భాస్కర రెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, జోనల్ కమీషనర్ బి.రాము, ఎ.ఇ. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు



మాడుగుల, మే4, ప్రభాతవార్త

కె.కోటపాడు మండలం గొండుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణుని ఆలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం అభివృద్ధికి రూ.10వేలు యాదవ సంఘానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం తరపున పైలాను బండారు దేముడుబాబు బండారు మత్య పాత్రుడు, కుంద్రపు అప్పారావు, గజ్జి దేముడుబాబు, సీమునిరి ముసిలినాయుడు, కోట ముత్యాలు, ఒమ్మి దేముడు బాబు, కోట అప్పలనాయుడు, గజ్జి శ్రీను, బోర కన్నబాబు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తల సేమియా వ్యాధిగ్రస్తునికి పెన్షన్ మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి



మాడుగుల, మే 4, ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం కాలనీ చెందిన వంజా వంజుల రమేష్ అనూష దంపతుల కుమారుడు దక్షిత్‌కు తల సేమియా వ్యాధి సోకడంతో రక్త మార్పిడి కోసం నెలకు రూ.10వేలు చొప్పున ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పెన్షన్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా తొలివిడతగా ఈనెల మంజూరైన రూ.10వేలను గురువారం ఎంపీపీ వీ రామధర్మజా చేతుల మీదుగా చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ఇటీవల సాగరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతున్నప్పుడు వంజు వంజల రమేష్ ఇంటికి చేరేసరికి రమేష్ దంపతులు తమ కుమారుని వ్యాధి గురించి మంత్రికి వివరిస్తూ ప్రతి వారం రక్త మార్పిడి చేయాల్సి వస్తుందని లేకపోతే ప్రమాదం అని చెప్పారని దీంతో ప్రతివారం అప్పుచేసి తన కుమారునికి రక్త మార్పులు చేస్తున్నామని వివరించారు. దీంతో స్పందించిన ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా ఆ బాలుడు ఆరోగ్యం మెరుగు పడే విధంగా తగు సహకారం అందించాలని కోరడంతో నెలకి రూ.10వేలు చొప్పున రక్త మార్పిడికి ముఖ్యమంత్రి పెన్షన్ మంజూరు చేశారని చెప్పారు. ఇందుకు మంత్రి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవ తీసుకోవడమే కారణమని చెబుతూ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బాలుడు దక్షిత్ తల్లిదండ్రులు రమేషు అనూష మాట్లాడుతూ ఆపత్కాలంలో తన కుమారుడు ఆరోగ్యం కోసం సహాయం అందించడంలో సహకరించిన ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడుకు వారు ధన్యవాదాలు తెలిపారు. మా కుటుంబం ఆయనకు రుణపడి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాగరం ఎంపీటీసీ శ్రీనాథ్ జగ్గారావు, వెంకట్రావు, మండల కన్వీనర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భధారణ ఎద ఇంజక్షన్ల పథకాన్ని సద్వినియోగపరుచుకోండి



మాడుగుల, మే 4, ప్రభాతవార్త

పాడి రైతులందరూ ప్రభుత్వం కల్పించిన ఉచిత గర్భధారణ ఎద ఇంజక్షన్ల పథకాన్ని వినియోగించుకోవలసినదిగా మాడుగుల పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం మాడుగుల గ్రామంలోని హైస్కూల్ కొలనీ గంటిమూడి వారి కల్లాల వద్ద పాడి రైతులతో పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో పశువుల సంరక్షణ, దూడపెయ్యలలో మరణాలు నివారణ, 75 శాతం సబ్సిడీపై కాకి జొన్న గడ్డి విత్తనాల లభ్యత, రూ.500కి లింగ నిర్ధారిత వీర్యం, జులై 31వ తేదీ వరకు ఉచిత కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్ల పంపిణీ గురించి వివరించారు. అలాగే వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవల గురించి పాడి రైతులందరికీ అవగాహన కల్పించారు. పాడి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962కి ఫోన్ చేసిన వెంటనే పశువుల అంబులెన్స్ పశువు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వైద్య సేవలు అందించే సౌకర్యాన్ని పాడి రైతులందరు వినియోగించుకోవాలని కోరారు.

## శ్రీకృష్ణుని గుడి అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే విరాళం



మాడుగుల, మే 4, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు మండలం గొండుపాలెం గ్రామంలో గురువారం శ్రీకృష్ణుని గుడి ప్రారంభంలో మాడుగుల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పాల్గొని దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చీడతలు, తప్పేటగుళ్ళు కార్యక్రమాన్ని ప్రారంభించి శ్రీకృష్ణుని గుడి అభివృద్ధికి రూ.25వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా రామానాయుడును నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి బండారు దేముడుబాబు గుళ్లేపల్లి వైస్ సర్పంచ్ రాళ్లపల్లి దేముడు బాబు, కుంద్రపు అప్పారావు, బండారు దేముడు బాబు, కోట అప్పలనాయుడు, గజ్జి దేముడుబాబు, ఒమ్మి రాము, బండారు రమణమూర్తి మాస్టర్, బోర కన్నబాబు, ఒమ్మి అప్పారావు, పైల గోపి, యాళ్ల రామారావు, రాజు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి





గూడెంకొత్తవీధి, మే 4, ప్రభాతవార్త

గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరినీ కుల మతాలకు అతీతంగా కుటుంబంగా భావించే జగన్మోహన్ రెడ్డి ఆదివాసీలకు ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జీకేవీధి మండలం గ్రామ సచివాలయం-1 పరిధిలో రామాలయం వీధి, కొత్తపాకలు గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించే ప్రయత్నం చేశారు. ప్రతిగడపలోనూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మికి ఆయా గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. స్థానికులు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కొన్నిచోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేయాలని విన్నవించారు. చాపగడ్డ దిగువ గ్రామానికి వంతెన నిర్మాణం చాలా అవసరమని అంతేనా లేని కారణంగా రహదారి సౌకర్యంగా లేక అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అంతేనా నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను గ్రామస్తులు అడిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా శాసనసభ్యుల స్వయంగా వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకునే పరిస్థితి ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సమస్యను శాసనసభ్యుల స్వయంగా వెళ్లి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిజంగానే ఒక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తుందని ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాలను కూడా ఇతర రాష్ట్రాల అధ్యయనం చేస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 108 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు, ఎంపిటిసి రాజులమ్మ, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చిటికెల సత్యవతి, ప్రసాద్, వంతల అరుణ్ బోయిన వెంకట్, ఎంపీటీసీ నాగమణి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా రైతులకు పవర్ వీడర్లు పంపిణీ

### ఆధునికయంత్రాలతో వ్యవసాయ విధానాలు సులభతరం : వ్యవసాయ సంచాలకులు జాహ్నవి, ఏవో మధుసూదన్ రావు



గూడెంకొత్తవీధి, మే 4, ప్రభాతవార్త

మండలంలోని జీకేవీధి-1 సచివాలయ పరిధిలో జై కిసాన్ సిహెచ్‌సి గ్రూపు ఆధ్వర్యంలో వైఎస్సార్ యంత్రసేవ పథకం ద్వారా రైతులకు 3 వీడర్లు స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు జాహ్నవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. రైతులకు వ్యవసాయ విధానాలను సులభతరం చేయడానికి యంత్రాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధికారి సతీష్, యంత్రాల కంపెనీ మేనేజర్ జగ్గారావు, రైతు భరోసా కేంద్ర ఇన్‌చార్జ్ పరమేశ్వరరావు, సిహెచ్‌సీ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## లక్కవరపు పేట గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం

### వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : పెదవలస వైద్యురాలు కోమలి



గూడెంకొత్తవీధి, మే 4, ప్రభాతవార్త

మండలంలోని లక్కవరపుపేట గ్రామంలో పెదవలస వైద్యులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది చిరు వ్యాధులతో బాధపడుతున్న వారిని పది మంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చికిత్సను అందించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పెదవలస వైద్యులు కోమలి మాట్లాడుతూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సీజన్లో అంటూ వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. వేగంగా కరోనా వ్యాపిస్తుండడంతో అందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ అనీషా, హెచ్‌వి దేవమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో ముగిసిన డాక్టర్ రెడ్డీస్ పారిశ్రామిక శిక్షణా తరగతులు




మాధవధార, మే 4, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో డాక్టర్ రెడ్డిస్ పారిశ్రామిక సంస్థకు చెందిన విద్యార్థులకు 45 రోజులు పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మొత్తం 52 మంది విద్యార్థులకు రసాయన శాస్త్రం, అంకగణితం, ఆంగ్లంకు సంబంధించిన పాఠ్యాంశాలను సీతం కళాశాల అధ్యాపకులు బోధించారు. ఈనెల 6న రెడ్డీస్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు అర్హత పరీక్ష నిర్వహించి ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు డాక్టర్ రెడ్డీస్ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ సీతం కళాశాలలో మేము శిక్షణ తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని శిక్షణ బాగా జరిగిందని వారి ఆనందాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు బుద్ధి మీద ధ్యాసని ఏర్పారుచుకోవాలని, దాని వల్ల ప్రతి ఒక్కరు ఎంతో పురోగతిని సాధించగలరని పేర్కొన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులు అందరూ ఉద్యోగావకాశాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో ఏదైనా నేర్చుకుంటే దేనినైనా సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకట లక్ష్మి, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, శిక్షణ, ప్లేస్‌మెంట్ అధికారి బి.కె.రావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటేలో వేసవి శిక్షణ శిబిరం

మాధవధార, మే 4, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో తేదీ ఈ నెల 1 నుంచి 30వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ సాధికార సంస్థ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా తరపున సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటేలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం కోచ్ సంతోష్ ఆధ్వర్యంలో జరుగును. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకొనవచ్చును. ఈ శిక్షణ ఉదయము 6గం.ల నుంచి 8గం.ల వరకు, సాయంత్రం 4గం.ల నుంచి నుంచి 6గం.ల వరకు జరుగును. ఫోన్ నెంబరు 8341404041లో సంప్రదించవచ్చని తెలిపారు.

## పాడేరు సచివాలయాన్ని సందర్శించిన డిగ్రీ విద్యార్థులు



పాడేరు, మే 5,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డా.వనము చిట్టిఅబ్బాయి ఆదేశాల మేరకు బిఏ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆరవ సెమిస్టర్‌లో భాగంగా స్టూడెంట్స్ ఇంటెన్షిప్‌లో పాడేరు మెయిన్ రోడ్‌లో ఉన్న సచివాలయాన్ని గురువారం సందర్శించారు. దీనిలో భాగంగా మేజర్ పంచాయితీ పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి మాట్లాడుతూ యువత ఉద్యోగ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని, రాజకీయాలలో చురుకైన పాత్ర వహించాలని ఇంటెన్‌షిప్లో విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని సర్పంచ్ ఉషారాణి సూచించారు. పాడేరు ఈఓఆర్‌డి బి.కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సచివాలయాల వ్యవస్థని గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటెన్‌షిప్ కో-ఆర్డినేటర్ డా.టి.ఎన్.రసూల్ మెంటర్స్ జి.గౌరీ శంకర్రావు, పి.రమేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మా పంట పొలాలపై బైపాస్ రోడ్డు నిర్మాణం వద్దు

### నష్టం వాటిల్ల కుండా... పంట పొలాలపై ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ -ఆయా గ్రామాల గిరిజన రైతులు : టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం



పాడేరు, మే 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కుజ్జలి పంచాయితీలో కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న పాడేరు, నక్కల పుట్టులో గల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వారి కార్యాలయం నుండి వయా తుంపాడ, గడ్డంపుట్టు, బయలు వీధి, రాములుపుట్టు, కుజ్జలి, గొర్రెల గొంది, అడ్డుమండ, సన్యాసంపాలెం గ్రామాల గుండా పోవు జాతీయ రహదారి పంట పొలాలపై నిర్మిస్తున్నారని కుజ్జలి గ్రామంలో అక్కడ ఉన్న పంట పొలాల రైతులతో గురువారం గ్రామసభ ఏర్పాటు చేశారు. అయితే రైతుల ఆవేదన తరతరాలుగా పంట పండించుకుని జీవనం సాగిస్తున్న మా గిరిజనులం ఇటుపై నుండి ఆ అవకాశం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఈ పొలాలే జీవనాధారం కావున దయవుంచి అధికారులు ఈ జాతీయ రహదారి వేరే మార్గం వైపు మళ్లించాలని రైతులందరూ తీర్మానించారు. స్థానిక సర్పంచ్ గబ్బాడ చిట్టిబాబు మాట్లాడుతూ పొలం సంబంధించి ఒక్క రైతు కూడా నష్టపోకూడదని మరి అలాగే నిర్మించే రహదారికి ఇరువైపులా ఉన్న పొలాల రైతులు కూడా చాలా నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం మాట్లాడుతూ పంట పొలాలపై ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మించినట్లయితే రైతులు ఇబ్బందులు పడరని అలానే జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కేటాయించిన రైతులకు సరైన మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని, అడంగల్ ప్రకారంగా బైపాస్ లిస్టు చెప్పినటువంటిది కరెక్ట్ కాదని ఎవరైతే మునుపు అమ్మిన వారి దగ్గర నుండి కొనుక్కున్న రైతు సాగులో ఉన్న పొలాలు ఆ భూములు రిజిస్ట్రేషన్ అవ్వక కొనుక్కున్న రైతుల నుండి డాక్యుమెంట్స్ సేకరించి వారికి న్యాయం చేయవలసిందిగా సింహాచలం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ గెమ్మెలి రాం కొండలరావు, ఎంపీటీసీ కుంతూరు నరసింహమూర్తి, మాజీ వైస్ సర్పంచ్ తామర నారాయణ, పీస కమిటీ వెంకటేశ్వరరావు, జి.బుజ్జి బాబు, జి.కర్రి బాబు, జి.బాలకృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు పంపిణీ

### సచివాలయ కన్వీనర్ బొజ్జన్న దొర



చింతపల్లి, మే 4, ప్రభాతవార్త

వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులను ప్రోత్సహించేందుకు వైకాపా ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను అందిస్తుందని బెన్నవరం సచివాలయ కన్వీనర్ బచ్చలి బొజ్జన్న దొర అన్నారు. గురువారం మండలంలోని బెన్నవరం పంచాయితీ కేంద్రంలో రైతులకు సబ్సిడీ ద్వారా మంజూరైన పవర్ టిల్లర్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యమిస్తుందని అన్నారు. రైతులకు సబ్సిడీ ద్వారా మేలైన విత్తనాలు, ఎరువులు అందిస్తూనే వ్యవసాయ పెట్టుబడి కోసం వారికి రైతు భరోసా అందిస్తుందని అన్నారు. వ్యవసాయ అభివృద్ధిలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను వైకాపా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గెమ్మెలి మేరి, గృహ సారధులు కొర్ర అప్పారావు, పాంగి సత్తిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజశేఖర్, వాలంటీర్లు సుధీర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సేరికాండం గ్రామ శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వార్షికోత్సవం



పద్మనాభం, మే 4 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం సేరికాండం గ్రామపంచాయితీలో కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా 13వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరుగునని ఆలయ ట్రస్ట్ చైర్మన్ సంగు శ్రీనివాసరావు తెలిపారు. నేడు జరిగే 13వ వార్షికోత్సవ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఉదయం 6గం.ల నుండి విశేష పూజా కార్యక్రమాలు పంచామృత అభిషేకం కాగడ హారతి విభూది అభిషేకం జరుపబడునని తెలిపారు. అనంతరం చిన్నపిల్లలచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని మధ్యాహ్నం 12గం.ల నుండి ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్న సంతర్పణ జరుగునని ఈ కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని తెలిపారు.

## తునిపాలెంలో అదనపు పైప్‌లైన్‌ను ప్రారంభించిన పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు



పద్మనాభం, మే 4, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామపంచాయితీలో ఉన్న తునిపాలెం గ్రామంలో ప్రజల నీటి అవసరాల నిమిత్తం ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు గ్రామపంచాయితీ నిధులు రూ.3లక్షలతో నూతనంగా పైప్ లైన్ వేసి పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు లక్ష్మివారం ప్రారంభించారు. ఈ పైప్ లైన్ వల్ల గ్రామ ప్రజల నీటి సమస్య తీరిందని గ్రామ ప్రజలు పద్మనాభ ఎంపీపీ కె.రాంబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్ది గ్రామ సర్పంచ్ బుగత సత్యనారాయణ సన్యాసమ్మ గ్రామపంచాయితీ సభ్యులు నాయకులు రైతులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలి



పీఎం పాలెం, మే 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గులు సమాఖ్య అధ్వర్యంలో నిన్న సాయంత్రం అక్కయ్యపాలెం జ్ఞానానికేతన్ స్కూల్ లో సమావేశం అయినా డిఎస్సి 98 ఎంటీస్ ఉపాధ్యాయులు, ముఖ్య అతిథిలు గా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సమాఖ్య జిల్లా అధ్యక్షులు జేమ్ నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్ పాల్గొని సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ ఉద్యోగులు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి సత్వర పరిష్కారం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. సమాఖ్య ప్రచార కార్యదర్శి కేవిఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 50సం.ల వయస్సులో రవాణా, కనీస సౌకర్యాలు లేని ఏజెన్సీ పోస్టింగ్స్ ఇవ్వడంపై ఆవేదన వక్తం చేశారు. తమ వయస్సు పరిగణలోకి తీసుకోవాలని కనీసం వెళ్లి రాగలిగే విధంగా సొంత జిల్లాలో పోస్టింగ్ ఇచ్చి మమ్ము ఆదుకోవాలని ఉద్యోగంలో చేరిన వెంటనే పదవీ విరమణ బాధాకరమని ఉద్యోగం విరమణ వయస్సు 62సం.కు పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సమాఖ్య ద్వారా ప్రభుత్వానికి డిఎస్సి 98 ఎంటీస్ ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

Ref: B1/124/2023, date: 26 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

## ఫారం - సి
## ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద),
(6/12 నియమం చూడండి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని భూసేకరణ నిమిత్తం దేవీపట్నం మండలం, అంగుళూరు గ్రామము నందు ఎ .37.34 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: దేవీపట్నం — షెడ్యూలు — గ్రామం: అంగుళూరు

| క్రమ సంఖ్య | సర్వే నెం. సబ్ డివిజన్ నెం | భూ స్వభావం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 31/3A | గయాళ్లు | | 0.55 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | 28 | 30 | 32 | 31/2.4 | -- |
| 2 | 31/3B | గయాళ్లు | | 0.54 | కోసు బుచ్చమ్మ (తండ్రి) పండుదొర | 28 | 30 | 32 | 31/2.4 | -- |
| 3 | 31/3C | గయాళ్లు | 2.57 | 0.80 | వలల సీతా రామిరెడ్డి (తండ్రి) పోసయ్య | 28 | 30 | 32 | 31/2.4 | -- |
| 4 | 31/3D | గయాళ్లు | | 0.68 | హనుమంతుల మంగాయమ్మ (భర్త)పుష్కర రావు | 28 | 30 | 32 | 31/2.4 | -- |
| 5 | 32/2 | రాళ్ళగుట్ట | | 0.49 | చెదల పోసమ్మ (భర్త)అచ్చిరెడ్డి | | | | | -- |
| 6 | 32/3 | రాళ్ళగుట్ట | | 0.29 | కడటాల సూరమ్మ (భర్త) లింగారెడ్డి | | | | | -- |
| 7 | 32/4 | రాళ్ళగుట్ట | | 0.38 | వలల భద్రమ్మ (భర్త) పెద్ద వెంకట రెడ్డి | | | | | -- |
| 8 | 32/5 | రాళ్ళగుట్ట | | 0.17 | వలల కాంతమ్మ, (భర్త) భద్రా రెడ్డి | | | | | -- |
| 9 | 32/6 | రాళ్ళగుట్ట | | 0.39 | చెదల మంగాయమ్మ (భర్త) రామిరెడ్డి | | | | | -- |
| 10 | 32/7 | రాళ్ళగుట్ట | 27.90 | 0.39 | కోన చిట్టమ్మ (భర్త) సుబ్బారావు | 31, 55 | 54 | 51, 52 | 9, 31 | -- |
| 11 | 32/8 | రాళ్ళగుట్ట | | 0.40 | వలల సత్యవతి (భర్త) రామస్వామి | | | | | -- |
| 12 | 32/9 | రాళ్ళగుట్ట | | 0.50 | చెదల లక్ష్మి (భర్త) అదిరెడ్డి | | | | | -- |
| 13 | 32/10 | రాళ్ళగుట్ట | | 0.25 | హనుమంతుల మంగాయమ్మ (భర్త) పుష్కరరావు | | | | | -- |
| 14 | 32/11 | రాళ్ళగుట్ట | | 0.66 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | | | | | -- |
| 15 | 55 | రాళ్ళగుట్ట | 0.69 | 0.32 | చెదల భద్రమ్మ (భర్త) వీరపురెడ్డి | 30, 29 | రిజర్వ్ ఫారెస్ట్ | 54, 56 | 32 | -- |
| 16 | 55/2A | గయాళ్లు | | 0.60 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | 55/1 | 55/1 | 55/6 | 55/1,3,4 | -- |
| 17 | 55/2B | గయాళ్లు | 2.17 | 0.51 | చెదల సుబ్బారెడ్డి (తండ్రి) పోసయ్య | 55/1 | 55/1 | 55/6 | 55/1,3,4 | -- |
| 18 | 55/2C | గయాళ్లు | | 0.50 | వలల సీతా రామిరెడ్డి (తండ్రి) పోసయ్య | 55/1 | 55/1 | 55/6 | 55/1,3,4 | -- |
| 19 | 55/2D | గయాళ్లు | | 0.56 | కోన చిట్టమ్మ (భర్త) సుబ్బారావు | 55/1 | 55/1 | 55/6 | 55/1,3,4 | -- |
| 20 | 56/2 | గయాళ్లు | | 0.61 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 21 | 56/2 | గయాళ్లు | | 0.68 | వలల సీతా రామిరెడ్డి (తండ్రి) పోసయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 22 | 56/2A | గయాళ్లు | | 2.03 | వలల అచ్చియ్యమ్మ (భర్త) పెద్ద వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 23 | 56/2H | గయాళ్లు | | 0.65 | వలల కాంతమ్మ (భర్త) భద్రా రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 24 | 56/2AB | గయాళ్లు | | 0.72 | హనుమంతుల మంగాయమ్మ (భర్త) పుష్కరరావు | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 25 | 56/2AB | గయాళ్లు | | 0.36 | చెదల పోసమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 26 | 56/2AC | గయాళ్లు | | 0.62 | చెదల భద్రమ్మ (భర్త) వీరపురెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 27 | 56/2 | గయాళ్లు | | 0.04 | వలల గన్నెమ్మ (భర్త) చిన వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 28 | 56/2B | గయాళ్లు | | 1.73 | వలల నాగమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 29 | 56/2BC | గయాళ్లు | 23.60 | 0.60 | చెదల భద్రమ్మ (భర్త) వీరపురెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 30 | 56/2C | గయాళ్లు | | 1.42 | కడటాల సూరమ్మ (భర్త) లింగారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 31 | 56/2D | గయాళ్లు | | 0.67 | గుమ్మడి సీతమ్మ (భర్త) పండయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 32 | 56/2D | గయాళ్లు | | 1.34 | కడటాల మల్లయ్యమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 33 | 56/2E | గయాళ్లు | | 0.87 | వలల సత్యవతి (భర్త) రామస్వామి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 34 | 56/2F | గయాళ్లు | | 0.51 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 35 | 56/2F | గయాళ్లు | | 0.75 | వలల సత్యవతి (భర్త) రామస్వామి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 36 | 56/2G | గయాళ్లు | | 0.69 | వలల కాంతమ్మ (భర్త) భద్రారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 37 | 56/2G | గయాళ్లు | | 0.04 | గుమ్మడి సీతమ్మ (భర్త) పండయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 38 | 56/2I | గయాళ్లు | | 0.69 | వలల భద్రమ్మ (భర్త) పెద్ద వెంకట రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 39 | 56/2J | గయాళ్లు | | 0.68 | వలల భద్రమ్మ (భర్త) పెద్ద వెంకట రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 40 | 56/2K | గయాళ్లు | | 0.69 | చెదల పండమ్మ (భర్త) గండిపోశయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 41 | 56/2L | గయాళ్లు | | 0.66 | చెదల పండమ్మ (భర్త) గండిపోశయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 42 | 56/2M | గయాళ్లు | | 0.84 | చెదల మంగాయమ్మ (భర్త) రామిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 43 | 56/2N | గయాళ్లు | | 0.68 | చెదల మంగాయమ్మ (భర్త) రామిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 44 | 56/2P | గయాళ్లు | | 0.66 | వలల పోసమ్మ (భర్త) బుచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 45 | 56/2Q | గయాళ్లు | | 0.68 | కడటాల నరసమ్మ (భర్త) చిన వెంకటరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 46 | 56/2Q | గయాళ్లు | | 0.69 | వలల పోసమ్మ (భర్త) బుచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 47 | 56/2R | గయాళ్లు | | 0.62 | కడటాల నరసమ్మ (భర్త) చిన వెంకట రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 48 | 56/2U | గయాళ్లు | | 0.62 | వలల సీతా రామిరెడ్డి (తండ్రి) పోసయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 49 | 56/2W | గయాళ్లు | | 0.05 | కోసు సావిత్రి (భర్త) వెంకన్న దొర | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 50 | 56/2X | గయాళ్లు | | 0.73 | గుమ్మడి సీతమ్మ (భర్త) పండయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 51 | 56/2Z | గయాళ్లు | | 0.62 | చెదల పోసమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 52 | 56/3A | గయాళ్లు | 2.50 | 1.38 | వలల గన్నెమ్మ (భర్త) చిన వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 53 | 56/3B | గయాళ్లు | | 1.12 | కోసు సావిత్రి (భర్త) వెంకన్నదొర | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 54 | 56/4A | గయాళ్లు | | 0.12 | కోసు సావిత్రి (భర్త) వెంకన్నదొర | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 55 | 56/4B | గయాళ్లు | 1.38 | 0.42 | వలల గన్నెమ్మ (భర్త) చిన వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 56 | 56/4C | గయాళ్లు | | 0.42 | వలల వెంకట రమణ (భర్త) చిన్నా రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 57 | 56/4D | గయాళ్లు | | 0.42 | వలల లక్ష్మి (భర్త) చిన వెంకటరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 58 | 56/5A | గయాళ్లు | | 0.10 | కోసు సావిత్రి (భర్త) వెంకన్నదొర | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 59 | 56/5B | గయాళ్లు | | 0.11 | వలల గన్నెమ్మ (భర్త) చిన వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 60 | 56/5C | గయాళ్లు | 2.50 | 0.12 | వలల వెంకట రమణ (భర్త) చిన్నా రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 61 | 56/5D | గయాళ్లు | | 0.11 | వలల లక్ష్మి (భర్త) చిన వెంకటరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 62 | 56/5E | గయాళ్లు | | 0.42 | హనుమంతుల మంగాయమ్మ (భర్త) పుష్కరరావు | 55, RF | 66 | 57, 59 | 53, 54 | -- |
| 63 | 56/5I | గయాళ్లు | | 0.38 | చెదల పోసమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55, RF | 66 | 57, 59 | 53, 54 | -- |
| | మొత్తం: | | | 37.34 | | | | | | |

పని గంటల సమయంలో 15 ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం@ ధవళేశ్వరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరం@ ధవళేశ్వరం వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం@ ధవళేశ్వరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

# ఇడి బాస్‌కు మూడుసార్లు పొడిగింపుపై సుప్రీం చురకలు!

**న్యూఢిల్లీ, మే 4:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న సంజయ్‌కుమార్‌మిశ్రాకు మూడుసార్లు పదవీకాలం పొడిగింపుపై సుప్రీం చురకలువేసింది. 2021లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ పోస్టుకు ఒక్కసారి మాత్రమే అదికూడా స్వల్పకాలానికి మాత్రమే పొడిగింపుఉ ఒండాలని, సూపరాన్యుయేషన్ వయసుకు చేరిన తర్వాత మాత్రమే ఉండాలని, ఆ తర్వాత ఎలాంటి పొడిగింపులు మిశ్రాకు ఇవ్వకూడాదని తీర్పు చెప్పింది. ఇపుడు మిశ్రాకు మూడు సార్లు పదవీకాలం పొడిగించడం ఏమిటి? డైరెక్టరేట్‌లో మిశ్రా తప్ప మరెవ్వరూ సమర్థులైన అధికారులు లేరా? ఒకే ఒక్క వ్యక్తిని పదవిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగించాలా అంటూ సుప్రీం మండిపడింది. మీరిచ్చిన వివరాలప్రకారం ఇడిలో మిశ్రా మినహా మరెవర్వరూ సమర్థులు లేరన్నట్లు తెలుస్తోంది. 2023 తర్వాత ఈపోస్టు ఏమవుతుంది. ఆతడు ఎప్పుడు రిటైర్ అవుతారని జస్టిస్ బిఆర్‌గవాయి, విక్రమ్‌నాథ్, సంజయ్ కరోల్‌లతో కూడిన సుప్రీంబెంచ్ కేంద్రానికి చురకలువేసింది. కేంద్రం తరపున వాదనలు వినిపించిన తుషార్‌మెహతాను ఈ వివరాలివ్వాలని ఆదేశిం చింది. పరిపాలనాపరమైన కారణాలవల్ల మిశ్రాకు పొడి గించాల్సి వచ్చిం దని, ఫైనాన్షి యల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ భారత్‌కు ఇచ్చిన ర్యాంకుల కారణంగా ఆయన పదవీకాలం పొడిగింపు అని వార్యం అయిందన్నారు. ఎవ్వరూ కూడా అతీతులు కాదని, అవసరమైన సమయాల్లో కొంతకాలం పొడిగింపు అవసరం అవుతుందని తుషార్‌మెహతా బెంచ్‌కు నివేదించారు. అయితే ఈపిటిషన్ దాఖలుచేసిన వారి స్థానికతపైన తుషార్ మెహతా ప్రశ్నించారు. ప్రజాప్రయోజన వ్యాజ్యాల పిటిషనర్లు మనీలాండరింగ్ చట్టానికి సవరణలు తీసుకురావడం, ఇడి బాస్‌కు పొడిగింపు ఇవ్వడంపై ప్రశ్నించడానికి వారికున్న అర్హతలను కూడా ప్రశ్నించారు. వివిధ పార్టీల సీనియర్‌నాయకులు ఇపుడు ఇడి నిఘాలో ఉన్నందున కొందరు రాజకీయ వ్యక్తులు దాఖలుచేసిన ఈపిటిషన్ చెల్లనేరదని ఆయన వాదించారు. ఈ అంశాలకు సంబంధించి వారికి ఎలాంటిప్రమేయం లేదని కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నేతలు ఈ పిటిషన్‌ను దాఖలుచేసినట్లు తెలిపారు. అయితే మెహతా వాదనలను బెంచ్ తిరస్కరించింది. ఒక వ్యక్తి రాజకీయ పార్టీ సభ్యులు అయినంతమాత్రాన ఆయన్ను పిటిషన్ దాఖలు చేయనీయ కూడదా, కోర్టును ఆశ్రయించ దానికి ఆయన్ని అడ్డగించాలా అని బెంచ్ ప్రశ్నించింది. ప్రజాప్రయోజనం అనేది ప్రజల ప్రయోజనార్థమే ఉండాలని ప్రైవేటు వ్యక్తుల శ్రేయస్సుకోసం కాదని వాదించారు. తదుపరి వాదనలను ఈనెల 8వ తేదీకి వాయిదావేస్తున్నట్లు కోర్టుబెంచ్ స్పష్టంచేసింది.

# మణిపూర్‌లో పెరిగిన హింసాకాండ అల్లర్ల అదుపునకు సైనిక బలగాల మోహరింపు

**ఇంఫాల్, మే 4:** ఈశాన్య రాష్ట్రం మణిపుర్ హింసాత్మకంగా మారింది. నిరసనకారులు ప్రార్థనా స్థలాలు, వాహనాలను తగలబెట్టడంతో ఈ ఘర్షణలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం ఆర్మీ, అస్సాం రైఫిల్ బలగాలను రంగంలోకి దింపింది. ఈ క్రమంలో ఆర్మీ మార్చ్ ఫ్లాగ్ నిర్వహించింది. మెజార్టీ కమ్యూనిటీని షెడ్యూల్ తెగలో చేర్చే చర్యలను వ్యతిరేకిస్తూ గిరిజన సంఘాలు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ఈ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. రాజధాని ఇంఫాల్, చురాచాంద్‌పుర్, కాంగ్‌పోక్పిలో ఘర్షణలు జరగడంతో రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. ఆర్మీ శిబిరాలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో నాలుగు వేల మంది ప్రజలకు ఆశ్రయం కల్పించారు. ప్రస్తుతం పరిస్థితులపై ప్రముఖ బాక్సర్ మేరీకోమ్ ట్విట్టర్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. 'మా రాష్ట్రం మండిపోతోంది. సహాయం చేయండి' అని ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి అమిత్ షాను అభ్యర్థించారు. ఈ హింసపై అమిత్ షా, ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తో మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రం సునిశితంగా గమనిస్తోందని వెల్లడించారు. షెడ్యూల్ తెగ స్టేటస్ కోసం గిరిజనేతర మైతై వర్గం డిమాండ్‌కు వ్యతిరేకంగా ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ (ఎటిఎస్‌యుఎం) తర్బుంగా ప్రాంతంలో గిరిజన సంఘీభావ యాత్ర'కు పిలుపునిచ్చింది. ఈ ర్యాలీలో వేల మంది పాల్గొన్నారు. ఎస్టీ హోదా కోసం మైతే చేసిన డిమాండ్‌కు మణిపుర్ వ్యాలీ ప్రాంతానికి చెందిన చట్టసభ్యుల నుంచి మద్దతు లభించింది. దీంతో గిరిజన ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇది గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణకు దారితీసింది. మణిపుర్ జనాభాలో 53శాతం మంది మైతే వర్గానికి చెందినవారే. మణిపూర్ వ్యాలీలో వారి ప్రాబల్యం ఎక్కువ. బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వస్తోన్న అక్రమ వలసదారులతో తాము సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రపంచదేశాల్లో 68.64కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు 68.68 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా,మే 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వేరియంట్లకుతోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు ఇపుడు ఆందోళన పెంచుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో 68.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.68 లక్షలమందిచనిపోయారు. మరో 39,354 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.యూరోప్ దేశాల్లో మ ఒత్తం 24.89 కోట్లమందికికరోనాసోకి 20.53 లక్షలమందిచనిపోయారు. మరో 6412 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.98 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.29 లక్షలమందిచనిపోయారు. మరో 6521 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.97 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.67 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,650మందిపరిస్థిఇ ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 1.45కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,134 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,475 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,731 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,136 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,278 మందిచనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,35,265 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు తమతమ హెల్త్ బులిటెన్లలోప్రకటించాయి.

# బారాముల్లాలో ఇద్దరు మిలిటెంట్ల హతం

**శ్రీనగర్,మే 4:** జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా ప్రాంతంలో భద్రతా దళాలుమిలిటెంట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లను దళాలు మట్టుబెట్టాయి. జమ్ముకాశ్మీర్‌పోలీసులు, భారత సైన్యం, పారామిలిటరీ దళాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో మిలిటెంట్లు హతమయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఇద్దరు మిలిటెంట్లు ఉగ్రసైన్యంలో కొత్తగా నియమితులయినవారని వెల్లడించారు. బారాముల్లాజిల్లాలోని క్రీరీప్రాంతంలోని వనిగామ్ గ్రామంలో మిలిటెంట్లు నక్కినట్లు సమాచారం అందడంతోముందు ఆప్రాంతం అంతా కూడా తమ అదుపులోకి తీసుకుని గాలింపుచేపట్టారు. సెక్యూరిటీని తప్పించుకునేందుకు మిలిటెంట్లు వారిపై కాల్పులుజరిపారు. ఇందుకుప్రతిగా వారిని అదుపులోనికి తీసుకునే క్రమంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు చనిపోయినట్లు జమ్ముకాశ్మీర్ ఉన్నతాధికారులు తెలిపారు. సంఘటన ప్రాంతంనుంచి పేలుడు సామగ్రి, ఎకె 45 తుపాకి, ఇతర ఆయుధాలను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరు మిలిటెంట్లుకూడా లష్కరే తాయిబాకు పనిచేస్తున్నారని, షాకిర్ మజిద్‌నజర్, హనన్ అహ్మద్‌షాలుగా వారిని గుర్తించారు. వీరిద్దరూ కూడా షోపియన్ జిల్లాకు చెందినవారని తేలింది. ఇద్దరూ కూడా ఈ ఏడాది మార్చినెలలోనే ఉగ్రవాదసంస్థ సభ్యులుగా చేరినట్లు గుర్తించారు. అంతకుముందురోజు కూడా ఇద్దరు మిలిటెంట్లను వాస్తవాధీనరేఖవద్ద కుప్వారలో అంతంచేసారు. తరచూ జరుగుతున్న ఎన్‌కౌంటర్లతో జమ్ముకాశ్మీం ప్రాంతంలో మిలిటెంట్ కార్యకలాపాలు తగ్గుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఎప్పటికప్పుడు పటిష్టమైన గస్తీ, గాలింపు చేపట్టడంతో మిలిటెంట్లను సాధ్యమైనంతగా కట్టడిచేస్తున్నట్లు ప్రకటించాయి.

# బజరంగ్ దళ్‌ను బ్యాన్ చేయడం అసాధ్యం: వీరప్పమొయిలీ

**బెంగళూరు, మే 4:** విశ్వహిందూ పరిషత్ యువ విభాగం బజరంగ్ దళ్, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తరుణంలో వార్తల్లో నిలిచింది. తాము అధికారంలోకి వస్తే గనుక బజరంగ్ దళ్‌ను, పిఎఫ్‌ఐను నిషేధిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది కాంగ్రెస్. అయితే ఈ ప్రకటన చేసిన రెండు రోజులకే కాంగ్రెస్ స్వరం మార్చింది. అలాంటి ప్రతిపాదన ఆచరణకు వీలుపడదంటూ ఆ పార్టీ సీనియర్ నేత వీరప్ప మొయిలీ ప్రకటించారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ గురువారం ఉడిపిలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ నిషేధంపై ఆయన స్పందించారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో పాటు బజరంగ్ దళ్ గురించి మా మేనిఫేస్టోలో ప్రస్తావించాం. ఇది అన్ని రాడికల్ గ్రూప్‌లకు వర్తిస్తుందని చెప్పాం. కానీ అలా నిషేధించడం ఒక రాష్ట్ర ప్రభుత్వంతో సాధ్యపడదని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, కర్ణాటక ప్రభుత్వం బజరంగ్ దళ్‌ను బ్యాన్ చేయబోదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై కర్ణాటక బిజెపి చీఫ్ డికె శివకుమార్ మీడియానుద్దేశించి మరింత స్పష్టత ఇస్తారు.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**
**రోడ్లు మరియు భవనముల శాఖ**

నిట్ నెం. 2 to 5/DB/EE/R&B/SKL/2023-24 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన** తేది: 29.04.2023

శ్రీకాకుళం జిల్లాలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద 4 అత్యవసర మరమత్తు పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా ధర: 4 పనులకు రూ.16.45 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 01.05.2023 సా.5.00గం. నుండి. ముగింపు తేది: 08.05.2023 మ.3.00గం. దాఖలు ముగింపు తేది: 08.05.2023 మ.3.30గం. టెక్నికల్ బిడ్ తెరచు తేదీ: 08.05.2023 సా.4.30గం. నుండి. ప్రైస్ బిడ్ తెరచు తేదీ: 09.05.2023 ఉ.10.30గం. తదుపరి వివరాలు దిగువ సంతకందారు నుంచి పొందవచ్చును. ఫోన్ నెం. 08942-240681.

DIPR.No. 9393/CL/Advt/1/1/2022-23 తేది: 04.05.2023 సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, శ్రీకాకుళం


Ref:No. B1/260 /2022, date: 24 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

## ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.5.11 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, కూనవరం మండలం, బొజ్జరాయిగూడెం (డి. పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్‌లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.5.11 సెంట్ల భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు — మండలం : కూనవరం — గ్రామం : బొజ్జరాయిగూడెం (డి.పట్టాభూమి)

| క్రమ సంఖ్య | సర్వే నెం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | తరగతి | భూమితో సంబంధం వున్న వ్యక్తి పేరు / చిరునామా | అనుభవదారు/ అనుభవదారు/ ఆసక్తి గల వారు | సరిహద్దులు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు మరియు కట్టడము వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 3. | 7/5 | 0.75 | 0.75 | మెరక | తుర్రం ముత్తయ్య తండ్రి కన్నయ్య | పులి కృష్ణయ్య తండ్రి బొజ్జి పులి వెంకటేశ్వర్లు తండ్రి బొజ్జి సోడె పెద కన్నయ్య తండ్రి లచ్చయ్య | 7/3,6 | 11 | 7/6ఎ | 7/3 | -- |
| 4. | 4/02 | 1.65 | 1.65 | మెరక | సోడె కన్నమ్మ భర్త కన్నయ్య | మిడియం కృష్ణం రాజు, తండ్రి మిడియం రమేష్ తండ్రి సుబ్బయ్య పుల్లి ఆదెమ్మ భర్త శ్రీరాములు | 44/1 | 42 | 44/2సి | 46 | మిర్చి జొన్నలు |
| | | 5.11 | 5.11 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే ఆటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref:No. B1/293 /2022, date: 25 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

## ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125, సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.14.13 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు నిమిత్తం, అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, దేవీపట్నం గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢీ ప్రకటన

ప్రత్యే కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.14.13 సెంట్ల భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు — మండలం : దేవీపట్నం — గ్రామం : దేవీపట్నం

| క్రమ సంఖ్య | సర్వే నెం. స.డి.నెం. | వర్గీకరణ | మొత్తం విస్తీర్ణం య. సెంట్లు | భూ సేకరణ క్రింద విస్తీర్ణం య.సెంట్లు | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు/ కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 123 | పుంజ | 1.78 | 1.78 | కానెం తమ్మయ్య (తండ్రి) చిన్నయ్య | కొండ | కొండ | కొండ | 122 | -- |
| 2 | 125/1 | పుంజ | 0.42 | 0.42 | కంగల పొట్టి దొర (తండ్రి) సంకురు దొర | కొండ | 61 | 125-2 | కొండ | -- |
| 3 | 125/2 | పుంజ | 0.84 | 0.84 | కుంజం కోటమ్మ (భర్త) సుబ్బారావు | కొండ | 61 | 125-3 | 125-1 | -- |
| 4 | 125/3 | పుంజ | 0.89 | 0.89 | కుంజం సూరమ్మ (భర్త) వెంకన్న దొర | కొండ | 61 | కొండ | 125-2 | -- |
| 5 | 126 | పుంజ | 1.41 | 1.41 | కుంజం పండు దొర (తండ్రి) రాజన్నదొర | కొండ | 63 | కొండ | కొండ | -- |
| 6 | 128 | పుంజ | 1.41 | 1.41 | మడకం తమ్మన్న దొర (తండ్రి) చిన్నప్పదొర | 63 | కొండ | కొండ | 65 | -- |
| 7 | 129/1 | పుంజ | 4.15 | 4.15 | కుంజం పండు దొర (తండ్రి) సంకురు దొర | కొండ | 79 | కొండ | 66,69 | -- |
| 8 | 129/2 | పుంజ | 1.58 | 1.58 | కుంజం వీరభద్రం (తండ్రి) ఖోడిదొర | 129-1 | 69 | 79 | 66 | -- |
| 9 | 98/2 | పుంజ | 1.65 | 1.65 | బుజారి కడమ్మ (భర్త) అబ్బయిరెడ్డి | 100 | 117 | 99 | 94 | -- |
| మొత్తము | | | | 14.13 | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం. లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ సేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరూ.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ,చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

# నా కెరీర్‌లో హయ్యస్ట్ గ్రాసర్ మూవీ అవుతుంది: 'అల్లరి' నరేష్

హీరో 'అల్లరి' నరేష్, దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం'తో ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు. మిర్నా



మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 5న (నేడు) ప్రేక్షకులముందుకు ఈచి త్రం రాబోతోంది.. ఈసందర్భంగా యూ నిట్ మీడియాతో మాట్లాడింది.. కొన్ని ప్రశ్నలకు అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ తదిత రులు సమాధానం ఇచ్చారు. వారి మాట ల్లోనే.. ఈచిత్రం ప్రత్యేకమైన సినిమాగా అలరిస్తుంది.. నాందిచేసినపుడు ఎంత గర్వంగా అన్పించిందో ఉగ్రం కూడ అలాగే అన్పించింది.. కామెడీని మనం చిన్నచూపు చూస్తా.. కానీ కామెడీ చేసిన వాళ్లు ఏదైనా చేస్తారు. నవరసాల్లో కష్టమైంది హాస్యం. నవ్వించటం కష్టం .,ఏడిపించటం సులువు.. దర్శకుడు విజయ్ టాస్క్ మాస్టర్. ముందే నా బలాలు, బలహీనతలు చెప్పారు. పాత నరేష్ ఎక్కడా కన్పించకూడదనిచెప్పారు.. విజయ్ ఏం చెప్పారో అదిచేశాను.. తను యాక్ట్ చేసి మరీ చూపిం చారు.. ఒక నటుడిగా చాలా పేరు తెచ్చుకోవాలని నాకూ ఉంటుంది.. అలాగే కొత్తదనం కూడ ప్రయత్నించాలి.. గమ్యం, శంభోశివశంభో మహర్షి చిత్రాలు కొత్తదారిలో వెళ్లడాన్ని నమ్మకాన్ని ఇచా ్చయి.. ఆ క్రమంలోనే నాంది వచ్చింది. ఇపుడు ఉగ్రం వస్తోంది. మొన్న సినిమా చూశాను. .నా కెరీర్‌లో హయ్యస్ట్ గ్రాసర్ మూవీగా ఉగ్రం నిలుస్తుంది..

**దర్శకుడు విజయ్ కనకమేడల స్పందన:** ఈ కథ అనుకున్నపుడే నరేష్ గారిని ఊహించుకున్నాను. యాక్షన్‌తోపాటు ఎమోషన్, ఫ్యామిలీ డ్రామా కూడ ఉంటుంది..

**నిర్మాత సాహు గారపాటి స్పందన:** ఓసారి అడుగుపెట్టాక అన్నీ చేయాలి.. అందరి హీరోలతో కలిసి పనిచేయాలని ఉంది..

**అబ్బూరి రవి స్పందన:** గత ఇరవై ఏళ్లుగా నేను ఎంతో బాధ్యతతో మాటలు రాస్తున్నాను అలాంటి మాట ఒకటి రాయాలని అనుకున్నపుడు ఎంతో ఆలోచించి ఉంటాను.. కేవలం అక్కడ ఉన్న పాత్ర దాని ఎమోషన్‌ను చెప్పటానికి మాత్రమే ఆ మాట రాయాల్సి వచ్చింది. ఒక చెడు మాట రాయాలనే ఉద్దేశ్యం కాదు.

# ప్రతి 10 నిముషాలకు కొత్త సర్‌ప్రైజ్: అక్కినేని నాగచైతన్య

యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్ మేకర్ వెంకట్ ప్రభుల తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'... మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లో ఒకటి... కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలు, సాంకేతిక నిపుణులతో ఈసినిమా తెరకెక్కుతోంది... ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ గ్లింప్స్ ఫస్ట్ సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం మే 12న థియేటర్లలోకి రానున్ననేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నాగచైతన్యమాట్లాడుతూ, ఈచిత్రం మే12న



విడుదల అవుతుందన్నారు. టీజర్‌కు తెలుగు, తమిళ ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చిందన్నారు. ట్రైలర్ మే5న రాబోతోందన్నారు.. ఒక మామూలు కానిస్టేబుల్ చేతికి నిజం అనే ఆయుధం చేతిలోఉంటే తను ఎంత దూరం వెళ్తాడనే పాయింట్ వెంకట్ ప్రభు గారు చెప్పినపుడు చాలా నచ్చిందన్నారు. ఈ కథకు నేనుఎందుకు అని అడిగినపుడు, లవ్‌స్టోరీలో నా నాటన నచ్చిందని, ఈ పాత్రకే నేను సరిగ్గా సరిపోతానని చెప్పారన్నారు. నాకు ఎప్పటి నుంచో తమిళ్‌లో సినిమా చేయాలని ఉండేదన్నారు.. వెంకట్ ప్రభు గారితో అక్కడ లాంచ్ కావటం ఆయన ఇక్కడ పరిచయం కావటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా భారీ ఎత్తున నిర్మించిన నిర్మాతల కు కృతజ్ఞతలు అన్నారు. కస్టడీలో చాలా లేయర్లు ఉన్నారని, ప్రతి పది నిముషాలకు ఒక లేయర్ రివీల్ అవుతూఉంటుందన్నారు..వెంకట్ ప్రభు మాట్లాడుతూ, నా మొదటి తెలుగు సినిమా నాగచైతన్యతోచేయటం ఆనందంగా ఉందన్నారు.ఇది కంప్లీట్ యాక్షన్ మూవీ అన్నారు. తెలుగు, తమిళ వెర్షన్లను ఒకేసారిషూట్ చేయటం జరిగిందన్నారు.. నిర్మాత శ్రీనివాస చిట్టూరి, చిత్ర సమర్పకులు పవన్ పాల్గొన్నారు.




# 'ఖుషీ' ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్‌హీరోయిన్ సమంత ప్రధానపాత్రల్లో నటిస్తు న్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఖుషీ..మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు మంచిస్పందన వస్తోంది. కాగా మ్యూజికల్ ప్రమో షన్స్ నుస్టార్ట్ చేసే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నారు. తాజాగా ఫస్ట్‌సింగిల్‌పై ప్రకటన చేశారు.. ఈచిత్రా నికి సంబంధించి షూటింగ్ చివరి దశకుచేరుకున్నట్టు తెలుస్తోంది.. ఈ మూవీని పాన్‌ఇండియన్ రేంజ్‌లోమైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. యువ సంగీత దర్శకుడు హేషం అబ్దుల్ వాహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి ' నా రోజానువ్వే...' అనే పల్లవితో సాగే ఫస్ట్‌సింగిల్‌ను మే 9న పలు భాషల్లో రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ గురువారం సాయంత్రం ప్రకటించారు.. అ ఖుషీ చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలుచేస్తున్నారు.

# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'పై ఆసక్తికర కామెంట్

అనుష్కశెట్టి నటించిన తాజా చిత్రం మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి థియేటర్లలో రిలీజ్‌కు రెడీ అవుతోంది.. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి హీరోగా అనుష్క ఫీమేల్ లీడ్‌లో నటించిన ఈ చిత్రాన్ని దర్శకుడు మహేష్‌బాబు పిచ్చిగోళ్ల తెరకెక్కిస్తున్నారు. టీజర్‌పై మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ఆసక్తికర పోస్ట్‌పెట్టారు. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' టీజర్ నాకు బాగా నచ్చింది.. ఎంతో రిఫ్రెషింగ్ గా అన్పిస్తోంది.. అంటూ ఆనందం వ్యక్తం చేస్తూ యూనిట్ గుడ్‌లక్ అని పేర్కొన్నారు.. దీంతో ‍రణ్ దక్షిణాది అన్నిభాషల్లో రిలీజ్ కాబోతున్న ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది.



మ్యాచోస్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ , వివేక్ కూచిభట్ల సంయుక్తంగా భారీగా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. జగపతిబాబు, ఖుష్బూ ప్రధానపాత్రల్లో కన్పించనున్నారు. మే 5న (శుక్రవారం) ఈచిత్రం విడుదల సందర్భంగా హీరో గోపీచంద్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

# పిలుపులే మారాయి ఎమోషన్స్ మారలేదు



**'రామబాణం' ఎలా మొదలైంది?**

ఇది కంప్లీట్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. కొనే ్నళ్లుగా ఎక్కువగా యాక్షన్‌సినిమాలు చేస్తున్నాను. ఫ్యామిలీ సినిమా చేసిచాలా రోజులైంది.. వాసు (దర్శకుడుశ్రీవాస్) ముందు యాక్షన్‌ఫిల్మ్ చేద్దామన్నారు.. వద్దు మొత్తం యాక్షన్‌అయిపోతుంది.. మనం చేసిన లక్ష్యం, లౌక్యం సినిమాల్లో యాక్షన్‌తోపాటుఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి. అలాంటి సినిమా చేద్దామని అన్నారు. ఆ సమయంలో భూపతిరాజా గారు ఈ కథ చెప్పటం,మాకు నచ్చ టం..అలా మొదలైంది.

**లక్ష్యం సినిమాకు దీనికి సంబంధం ఉందా?**

లేదు. లక్ష్యం కి రామబాణంకి అస్సలు సంబంధం లేదు.. రెండే వేర్వేరు కథలు. లక్ష్యం, లౌక్యం సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ అలాంటి టైటిల్ పడితే బాగుంటుందని వాసు భావించారు.. అయితే అనుకోకుండా అన్‌స్టాపబుల్ షోకి వెళ్లటం,, అక్కడ బాలకృష్ణగారు రామబాణం అనే అద్భుతమైన టైటిల్ పెట్టటం అలా జరిగిపోయాయి..

**జగపతిబాబుతో కలిసి నటించటం ఎలా ఉంది. ? అయన పాత్ర ఎలా ఉంటుంది?**

జగపతిబాబుగారితో నాకిది రెండో సినిమా.. ఆయనన్ని కలిస్తే సొంత అన్నయ్యను కలిసినట్టు ఉంటుంది..నేను ఆయనను అనయ్య అని పిలుస్తుంటాను. ఆయనతోనటిస్తుంటే ఒక యాక్టర్‌తోచేసినట్టు ఉండదు.. అన్నయ్యతోచేసినట్టే ఉంటుంది.. అందుకే మా మధ్యసన్నివేశాలు అంతగా పండాయి.. ఈసినిమా అన్నదమ్ముల కథ .. ఇద్దరి స్వభావం ఒకటే కానీ, ఎంచుకున్న దారులు వేరు.. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి.. భూపతిరాజాగారు ఈ కథ చెప్పినపుడు ఒక ప్రేక్షకుడిగా నేను బాగా కనెక్ట్ అయ్యాను.. ఓ కమర్షియల్ సినిమాలో మెసేజ్ ఇవ్వటం కష్టం..ఈ సినిమా కమర్షియల్ ఫార్మాట్‌లో వెళ్తూనే.. ఒక మంచి సందేశం ఉటుంది.. ఇదేం కొత్త మెసేజ్ కాదు.. మన చుట్టూ జరుగుతున్నదే.. కానీ మనం దాన్ని పట్టించుకోకుండా ముందుకు వెళ్తున్నాం.. అయితే కొన్నేళ్ల తర్వాత దాని ప్రభావం ఎలా ఉంటుందో ఇపుడు తెలీదు.. కానీ తర్వాత బాధ పడతాం.. అదే విషయాన్ని ఇందులో చెప్పబోతున్నాం.

**ఇపుడు ప్రేక్షకులు సినిమాలుచూసే కోణంమారింది... ఈసమయంలో ఇలాంటికథ చేశారు కదా.. ఎలాంటిజాగ్రత్తలు తీసుకున్నారు?**

ఇపుడు అమ్మని మమ్మీ అంటున్నారు.. అన్నయ్యను బ్రో అంటున్నారు. పిలుపులే మారాయి.. ఎమో షన్స్ మారలేదు.. ఎన్నేళ్లు అయినా ఎమోషన్స్ అలాగే ఉంటాయి..మంచిసినిమా తీస్తే ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తారు. వాళ్లు ఆదరించ లేదంటే వాళ్లని మెప్పించేసినిమా తీయలేదని అర్థం.. ఏ సినిమా అయినా ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేయగలగాలి.. బోర్ కొట్టకుండా సినిమాలో ఇన్వాల్వ్ అయ్యేలా చేయగలిగితే.. ఏ సినిమా అయిన కచ్చితంగా ఆడుతుంది.. కరెక్ట్ కంటెంట్ ఇస్తే ఆడియెన్స్ ఏసినిమా అయినా చూస్తున్నారు. ఆడియెన్స్ టేస్ట్ మారలేదు.. వాళ్లకి కనెక్ట్ అయ్యేలా తీస్తే , ఏ జోనర్‌లో సినిమా అయినా ఆదరిస్తారు.

**ఈ మధ్య ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు రావటంలేదు.. మరి ఈ చిత్రం వారిని థియేటర్లకు రప్పిస్తుందా?**

ఏ సినిమా అయినా లాంగ్ రన్ ఉండాలంటే ఫ్యామిలీ ఆడియెన్స్ చూడాలి.. రెండో రోజు నుంచి సినిమాను నడిపించేది కుటుంబ ప్రేక్షకులే.. సినిమా బాగుందని టాక్ వస్తే. వాళ్లు విడుదల రోజు సాయంత్రం నుంచే థియేటర్లకు కదులుతారు. మనం మంచి సినిమా అందిస్తే వాళ్లు థియేటర్లలో కచ్చితంగా ఆదరిస్తారు.

**ఈ 20 ఏళ్ల కెరీర్‌లో చేతి దాకా వచ్చి మిస్ అయిన మంచి రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

అలా ఎపుడూ జరగలేదు.. కానీ ఏదైనా మంచిరోల్ చూసినపుడు ఇది మనకు వచ్చి ఉంటే బాగుండేది అన్పిస్తుంది.

**శ్రీను వైట్లతో సినిమా ఉంటుందా?**

స్క్రిప్టు వర్క్ జరుగుతోంది.. కొంచెం టైం పడుతుంది.. హర్ష గారి సినిమా తర్వాత ఉంటుంది

**ప్రభాస్‌సినిమాలో విలన్ రోల్ చేసే అవకాశం వస్తే చేస్తారా?**

కచ్చితంగా చేస్తాను. నన్ను నిలబెట్టింది స్టార్టింగ్‌లో చేసిన విలన్ పాత్రలే.. అంతటి పవర్‌ఫుల్ రోల్స్ వస్తే ఎవరి సినిమాలో అయినా నటించటానికి సిద్ధంగా ఉన్నాను.

**నిర్మాత విశ్వప్రసాద్ గురించి?**

ఆయన చాలా మంచి వ్యక్తి.. నేనే ఆయనతో చెప్పాను.. మరీ ఇంత మంచితనం ఉండకూడదని, అలాంటి నిర్మాత ఉంటే ఇండస్ట్రీ బాగుపడుతుంది.. కొన్ని వందల కుటుంబాలు బాగుపడ్డాయి..చాలా చాలా మంచి వ్యక్తులు.




# సామాజిక బాధ్యతతో 'మహిషాసురుడు'

సామాజిక ప్రయోజనం, బాధ్యతలను దృష్టిలోపెట్టుకుని మహిషాసురుడు చిత్రాన్ని మలిచారు.. అనిరుధ్, అపరాజిత సమర్పణలో శ్రీ శివరామ ఆర్ట్స్ పతాకంపై ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్.గురుప్రసాద్ ప్రధానపాత్రలో వినోద్, రిచా కర్ణా, ధరణిరెడ్డి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. రవికుమార్ గోనుగుంట దర్శకత్వం



వహిస్తున్నారు.. ఈచిత్రం ఆడియో తాజ్ ఫిలిం ఛాంబర్‌లో జరిగింది... సినీ ప్రముఖులు తమ్మా రెడ్డి భరద్వాజ, తనికెళ్ల భరణి, రేలంగి నరసింహా రావు, గౌతం రాజు సం యుక్తంగా ఆడియోను విడుదల చేశారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఒక మంచి కంటెంట్‌తో తీసిన ఈచిత్రం సక్సెస్ కవాలని , పాటలుకూడ యూత్‌ను ఆకట్టుకునేలా ఉన్నాయ న్నారు..ప్రధాన పాత్రధారి,చిత్ర నిర్మాత డాక్టర్ ఎస్.గురు ప్రసాద్ మాట్లాడుతూ, ప్రాణాలను కాపాడే కోట్లాది రూపాయలు ఖర్చయ్యే వైద్యపరికరాలను విదేశాల నుంచి దిగుమతిచేసుకునే బదులు వాటిని మన దేశంలోనే తయారుచేసుకుంటే తక్కువ ఖర్చుతో వైద్యసహాయం అందించవచ్చనే పాయింట్‌తో ఈచిత్రాన్ని తీసినట్టు తెలిపారు. దర్శకుడు రవికుమార్ గోనుగుంట, సంగీత దర్శకుడు సాకేత్ సాయి రామ్, నవీన్‌రాజు, హరిబాబు పాల్గొన్నారు.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో' పాట

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీస్ లిస్టులో అన్నపూర్ణ ఫొటో స్టూడియో కూడ ఉంది.. పెళ్లిచూపులు, డియర్ కామ్రేడ్, దొరసాని వంటి వైవిధ్యమైన సినిమాలతో అభిరుచిని చాటుకున్న బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. చైతన్యరావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తు న్నారు. తాజాగా ఈచిత్రం నుంచి సెకండ్ సింగిల్ లిరికల్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు తరుణ్‌భాస్కర్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈచిత్రంలోని పాటను విడుదల చేశానని, మామూలుగా ఫార్మల్‌గా



బావుందని చెబుతారు.. కానీ ఈ పాట నిజంగా చాలా బావుంది అన్నారు.. మళ్లీమళ్లీ వినాలని ఉందన్నారు. సినిమాకు మంచి వైబ్ ఉందన్నారు. పాటలో మంచి క్వాలిటీ కన్పిస్తోం దన్నారు. యాక్టింగ్ పరంగా చైతన్య, లావణ్క బాగా చేశారన్నారు. హీరో చైతన్యరావు మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌కు ఇంత మంచి అవకాశం ఇచ్చిన యష్ గంగినేనిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అన్నారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు..



శ్రీకాకుళం వార్త

## రాయలలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన విద్యావేత్త 'సిరిపురం'



కొత్తూరు, మే 4 ప్రభాతవార్త

కొత్తూరు మండలం రాయల గ్రామంలో ప్రముఖ విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం రాయల గ్రామ యువత క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరరావు హాజరై క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపట్ల ఆసక్తి చూపడం చాలా అభినందనీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. అదేవిధంగా క్రీడల్లో గెలుపు ఓటములు ఆటలో సహజమని అందరు స్నేహపూర్వక వాతావరణంలో ఆడాలన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు సిరిపురం తేజేశ్వరరావును టోర్నమెంట్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం విశేషం. కార్యక్రమంలో రాయల గ్రామసర్పంచ్ నాగవంశం జానకి, ఉపసర్పంచ్ ఎస్.గోవిందరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాభ యోగి, కొత్తూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వలురౌతు ప్రసాదరావు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందరావు, పైల భాస్కరరావు, పెద్దలోగిడి పీఈటీ సుజాతలతో సహా సిరిపురం మిత్ర బృందసభ్యులు, గ్రామయువత తదితరులు పాల్గొన్నారు.

## చెరువు గట్టుపై ఆక్రమణాలు తొలగించరా..?

### -మరో నాలుగు షాపులకు అనుమతులు సిద్ధం!

ఆమదాలవలస, మే 4 ప్రభాతవార్త

ఆమదాలవలస పట్టణంలో ఖాళీజాగా కనిపిస్తే చాలు అక్రమార్కులు గద్దల్లా అక్కడ వాలిపోతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కడా లేని ఆక్రమణలు ఆమదాలవలసలో ఉన్నాయి. దాని కారణం ఆమదాలవలస రైల్వేస్టేషన్ ఉండడం, స్థలాలకు గిరాకీ పెరగడంతో అక్రమార్కులు కన్ను ఖాళీ జాగాలపై పడింది. దీన్ని ఆసరాగా చేసుకుని మాజీ కౌన్సిలర్, వైకాపా చోటా నాయకుడు మున్సిపాలిటీలో ఉన్న ఖాళీ స్థలాలను పగలు తన అనుచరుల చేత గుర్తించి రాత్రి సమయంలో బడ్డీలు ఏర్పాటు చేసి వాళ్ల దగ్గర అందినకాడకు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని తోటి వైకాపా కార్యకర్తలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. పట్టణంలోని ప్రధాన మార్కెట్‌యార్డును ఆక్రమించి బడ్డీలు నెలకొల్పారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం ముందు, పక్కన పరిసర ప్రాంతాల్లో చోటా నాయకుడు అండతోనే బడ్డీలు ఏర్పాటు చేశారని పలువురు చర్చించుకుంటున్నారు. అలాగే ఇటీవల పాలబంద చెరువుకు ప్రభుత్వ స్థలమని హెచ్చరిక బోర్డు తహశీల్దార్ ఏర్పాటు చేసినప్పటికి ఈ మాజీ కౌన్సిలర్ రాత్రికి రాత్రే ఆ హెచ్చరిక బోర్డుపీ పడేసి ఆరు బడ్డీలను ఏర్పాటు చేశారు. మరో రెండు రోజులు తర్వాత ఆచోటా వైకాపా నాయకుడు మరో రెండు బడ్డీలకు అవకాశం ఇచ్చారు.రాత్రికి రాత్రే తహశీల్దార్ హెచ్చరిక బోర్డులు తొలగించిన వ్యక్తులపై చట్టపరంగా క్రిమినల్ చర్యలు చేపట్టాలి కాని మాజీ కౌన్సిలర్ వైకాపా చోటా నాయకుడు కాబట్టి చర్యలు చేపట్టలేదని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఈ చోటా నాయకుడు మరో నాలుగు బడ్డీలకు అనుమతులు సిద్ధం చేసినట్లు పక్కనున్న బడ్డీ షాపులు వారు అంటున్నారు. రోడ్డు విస్తరణ పనులు తర్వాత బత్తిలి నుంచి కొత్తూరు నుంచి, హిరమండలం నుంచివచ్చే బస్సు ప్రయాణీకులకు శ్రీపోల పోలమ్మ అమ్మవారి కనిపించేదని, బస్సుల నుంచి మేము మొక్కేవాళ్లమని, ఈ బడ్డీలు ఏర్పాటు చేయడం వల్ల దూరం నుంచి భక్తులకు దర్శనం భాగ్యం కలగడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో అభివృద్ధి చెందుతున్న శ్రీపోలపోమల్మ తల్లి అమ్మవారి దేవాలయాన్ని అభివృద్ధి పథంలో చేయాలే తప్పా పరిసర ప్రాంతాల్లో బడ్డీలు ఏర్పాటు చేయడం తగదని భక్తులు మండిపడుతున్నారు. అధికారులు ప్రభుత్వానికి దేవాలయంకు ఆదాయం మార్గాలను అన్వేషించాలే తప్పా ఇలా అక్రమార్కులకు కొమ్ము కాయకూడదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆక్రమణలు తొలగించాలి



పాలబంద చెరువుతో పాటు పట్టణంలో ఆక్రమణలన్ని తొలగించాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు అన్నారు. ఈ ఆక్రమణలు తొలగించాలని కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఈ ఆక్రమణలు తొలగించకపోతే జనసేన తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## గ్రామదేవత విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రి డాక్టర్ సీదిరి



పలాస, మే 4 ప్రభాతవార్త

పలాస మండలం మామిడిమెట్టు రంగోయి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ సందమ్మతల్లి గ్రామదేవత నూతన విగ్రహావిష్కరణ, శ్రీగారమ్మతల్లి, శ్రీభూలోకమ్మ, శ్రీకొండారు అమ్మతల్లి సహిత యంత్ర విగ్రహ, శిఖర ఆలయ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకల్లో పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మాత్యులు డా.సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ, చల్లని నీరు పంపిణీ



సారవకోట, మే 4 ప్రభాతవార్త

సారవకోట మండలం కిన్నెరవాడ గ్రామంలో గత మూడు రోజులుగా జరిగిన శ్రీశ్రీశ్రీ దేవిమ్మ తల్లి గ్రామదేవత సిరిమాను పండుగ మహోత్సవం సందర్భంగా ఈ మూడు రోజులు సారవకోట మండల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ టీడీపీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజకుమార్ ఆధ్వర్యంలో టీమ్ తేజన్న సభ్యులు నిరంతరం మజ్జిగ, చల్లని త్రాగునీరు పంపిణీ చేశారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో క్షయ రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



కొత్తూరు, మే 4 ప్రభాతవార్త

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్షయవ్యాధి బాధితులకు పౌష్టికాహార కిట్లును పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు, కొండాడ సోమేశ్వరరావు, భాగ్యలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ శ్రీకాకుళం, డాక్టర్ జి.ప్రమీల ఏ వన్ హాస్పిటల్, అఖిల మెమోరియల్ ట్రస్ట్ శ్రీకాకుళం, ఆర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ,పెద్దపేట వారి సౌజన్యంతో సమకూర్చిన ఆహారపు కిట్లును కార్యక్రమ అతిథులు చేతుల మీదుగా రోగులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ దాతల సహకారంతో రోగులు త్వరగా కోలుకోవడానికి పోషక ఆహార కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో ఇతరులు కూడా తమ సహకారం అందించి పాలు పంచుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే టీబీ నుంచి రక్షణ పొందడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సభ్యులు బి.చిన్నబాబు, కె.సత్యనారాయణ, పి.చైతన్యకుమార్,రెడ్‌క్రాస్ సొసైటీ మండల కన్వీనర్ పాగిరి రవి, జి.పవన్, మహేష్, కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈఓ. పక్కి బుజ్జిబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల అంకితభావం



కవిటి,మే4ప్రభాతవార్త

విధుల పట్ల అంకితభావం ఆమె సొంత.సొంత డబ్బులు వెచ్చించి విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న బాధితుడు జగన్నన్న కిడ్నీ పింఛను అందించి శభాష్ అనిపించింది. కవిటి మండలం వరక గ్రామానికి చెందిన ఎన్ని వెంకటేషం గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు.కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛను విశాఖపట్నం ఆపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎన్ని వెంకటేషంను పదివేలరూపాయిల పింఛను అందించి విధుల పట్ల తమ అంకితభావం నిరూపించింది వాలంటీర్ బెందు భవానమ్మ.ఈ కార్యక్రమములో కన్వీనర్ బెందు జగదీష్ పాల్గొన్నారు.

## పక్షవాతంతో మంచానికే పరిమితమైన మహిళను ఆదుకున్న 'యర్లంకి'



కొత్తూరు, మే 4 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గూనభద్ర కాలనీకి చెందిన ఓ వృద్ధ మహిళ కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వైనం. ఆమె దయనీయస్థితిని గమనించిన మానవతావాది మనసున్న మారాజు యర్లంకి తిరుపతిరావు గురువారం పున్నమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని నిత్యావసర సరుకులతో సహా మందులు కొనుక్కోవడానికి అవసరమైన చిన్నపాటి సాయం అందించి ఆదుకోవడం విశేషమనే చెప్పవచ్చు. ఈ సందర్భంగా యర్లంకి తిరుపతిరావు ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ మనసున్న ప్రతి మనిషి ఆమెను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యర్లంకి తిరుపతిరావు వెంట కొంత మంది గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ వాసులతో పాటు గూనభద్రకు చెందిన వ్యక్తులు ఉన్నారు.

## మత్స్యకార గర్జనకు పిలుపునిచ్చిన మంత్రి డాక్టర్ సీదిరి



పలాస, మే 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మనపై చూపుతున్న అమితమైన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నెల 6వ తేదీన ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కాకినాడ జిల్లా మత్స్యకార నాయకులు, మత్స్యకార సోదరులతో జరుగు మత్స్యకార గర్జనలో ప్రతిఒక్క మత్స్యకార సోదరుడు హాజరై విజయవంతం చేయాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికి,మత్స్యకారుల ఉన్నతిదిశగా ఎపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,రాష్ట్రంలో సుమారు 980 కిలోమీటర్ల తీర ప్రాంతమున్నా మన ప్రభుత్వం వచ్చినంత వరకు మత్స్యకారుల జీవితాల్లో కానీ, మత్స్యపరిశ్రమ గాని సరైన రీతిలో అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. అవసరమైన ఫిషింగ్ హార్బర్లు లేకపోవడంతో మత్స్యకారులు ఇబ్బందులు ఎదుర్కోవడం తన సుదీర్ఘ పాదయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గమనించారన్నారు. అందుకే వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిదశలో 4 ఫిషింగ్ హార్బర్లకు శంకుస్థాపన ముఖ్యమంత్రి చేశారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు.

## అదనపు లోడ్ చార్జీలపై ఆలోచించండి : గౌతు శివాజీ



పలాస, మే 4 ప్రభాతవార్త

పలాస నియోజవర్గంలోని మందస, పలాస, మున్సిపాలిటీ, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో గల గ్రామాల్లో ఎపిఇపిడిసిఎల్ విధించిన స్లాబ్ సిస్టమ్ ద్వారా విద్యుత్ వినియోగదారుల వద్ద సంస్థ నియమ నిబంధనలకు లోబడి ప్రతినెల విద్యుత్ బిల్లులు వసూలు చేస్తూ ప్రస్తుతం అదనంగా వినియోగదారుల కు అదనపు లోడ్ చార్జీలు పేరుతో వేలల్లో డిమాండ్ నోటీసులు ఇస్తున్నారని మాజీ మంత్రి గౌతు శివాజీ పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు అదనంగా పెంచిన విద్యుత్ చార్జీలతో చెల్లించలేక ఆర్థికపరమైన ఇబ్బందులకు వినియోగదారులు గురవుతున్నారని అన్నారు. ఇప్పుడు అదనపు లోడ్ చార్జీలతో డిమాండ్ నోటీసులు ఇవ్వడంతో వినియోగదారుల్లో అయోమయం నెలకొందని అన్నారు. ఈ విధానంతో ప్రజలపై మరింత ఆర్థిక భారంపడి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ విష యంపై ప్రభుత్వం పునరాలోచన చేసేలా ఉన్నతాధికారులకునివేదించి ప్రజలకు ఈ అదనపు భారాన్ని తగ్గించాలనికోరారు. ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇతనితో పాటు రాష్ట్ర కార్యదర్శి బాబూరావు, బిసి ప్రధాన కార్యదర్శి కామేష్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి విఠల్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నవీన్, గాలి కృష్ణ, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, రవిశంకర్, శశిభూషణ్, యవ్వారి మోహనరావు, జోగమల్లి సురేష్, ఆత్మారావు, కృష్ణ,సత్యం పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని అందరూ ఆదరించాలి



కోటబొమ్మాళి, మే 4 ప్రభాతవార్త

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్ రెడ్డి అందరూ ఆదరించాలని ఎమ్మెల్సీ మరియు టెక్కలి నియోజక వర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చీపుర్లపాడు గ్రామంలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధి గురించి వివరిస్తున్నారు. ప్రజలు చెబుతున్న సమస్యలు వింటూ పరిష్కరిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జెసిఎస్‌కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు,మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, సర్పంచ్ నేతింటి చిన్నమ్ముడు అప్పలస్వామి, మండలవిప్ బొడ్డు అప్పన్న, మండల గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు బమ్మిడి శ్రీనివాస్, ఎత్తురాళ్లపాడు సర్పంచ్ తలగాన గణపతి, మండల సోషల్‌మీడియా కోకన్వీనర్ సింగూరు నారాయణ, అక్కురాడ సురేష్, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, గృహసారధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## పీరుకట్ల కుటుంబాన్ని టీడీపీలోకి ఆహ్వానించిన కూన



బూర్జ, మే 4 ప్రభాతవార్త

శ్రీకాకుళం పార్లమెంటేరియన్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్‌రావు, వారి కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీకి ఆహ్వానించారు. గురువారం మండలంలోని రాజుపేట గ్రామంలో ఉన్న మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల స్వగృహానికి రవికుమార్ వెళ్లారు. కాసేపు ఆ కుటుంబంతో చర్చించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ప్రజల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఆ పార్టీ నడిసముద్రంలో మునిగిపోతుందన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సుదీరఘ రాజకీయ చరిత్ర కలిగిన మీలాంటి కుటుంబం తెలుగుదేశం పార్టీలో చేరినట్లయితే టీడీపీ మరింత బలోపేతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. మీ కుటుంబం తెలుగుదేశం పార్టీలో చేరినట్లయితే మళ్లీ బూర్జ మండలానికి పూర్వ వైభవం లభిస్తుందని ఆయన అన్నారు. మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న పీరుకట్ల కుటుంబం అడుగుజాడల్లో నడిచే అనేక కుటుంబాలు ప్రతి గ్రామంలో కూడా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీరుకట్ల విశ్వప్రభాకరరావు తదితర నాయకులు ఉన్నారు.

## సమయపాలన పాటించండి : డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు

బూర్జ, మే 4 ప్రభాతవార్త

పని ప్రదేశాల్లో సమయపాలన పాటించడం ద్వారా గరిష్ట వేతనం పొందాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ చిట్టిరాజు ఉపాధిహామీ కూలీలను కోరారు. గురువారం పిఎల్‌దేవిపేట పంచాయతీ పరిధిలో జరుగుతున్న చెరువు అభివృద్ధి పనులతో పాటు హార్టికల్చర్ పనులను పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా వేతనదారులు, ఉపాధి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. కనీసం 6 గంటల సమయం పాటు పని చేయడం ద్వారా రూ.270 పైచిలుకు వేతనాన్ని కూలీలు పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం వేతనదారులకు రోజుకు 15 రూపాయల వేతనాన్ని పెంచిందని వారికి తెలియజేశారు. సిబ్బంది నిర్దేశించిన కొలతల మేరకు పనులు చేయించాలని అన్నారు. గరిష్ట వేతనం పొందేందుకు గాను ఎంతమేర పని చేయాలన్న అంశంపై సిబ్బంది వేతనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. చేపట్టిన పనులు గ్రామానికి, ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా కూలీలు, సిబ్బంది సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పనుల్లో నాణ్యతకు,పారదర్శతకు పెద్దపీట వేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. సగటు వేతనం పెంపుదల, ప్రతి కూలీకి 100 రోజులు ఉపాధి పనిదినాలు కల్పనపై సిబ్బంది ప్రత్యేక దృష్టిని సారించాలని ఆదేశించారు. లక్ష్యాలను చేరుకోలేని సిబ్బందిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ పర్యటనలో పీడీ వెంట ఎపిఓ రాజ్‌కుమార్, టెన్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది ఉన్నారు.



## ఇంటింటా పథకాలతో వైసీపీకి బ్రహ్మరథం: స్పీకర్ తమ్మినేని సీతారాం



బూర్జ,మే 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇంటింటా పథకాల అందించడంతో గ్రామాల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం గుత్తావలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో తన కళ్లతో చూశారని అందుకే ప్రతి ఒక్కరికి పక్కాగృహ నిర్మాణం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత నేరుగా ప్రభుత్వమే చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని స్పీకర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించారు. ఇంటింటా కుళాయిల కోసం కోటి 16లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలోనే దాహార్తిని తీర్చడానికి ముందుకు వస్తామని సీతారాం ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి డి.రామారావు, రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ కె.గోవిందరావు, నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, డిసిఎంఎస్ మెంబర్ జల్లు బలరాంనాయుడు, మామిడివలస ఎంపీటీసీ జి.రాంబాబు,ఎంపిపి ప్రతినిధి నాగేశ్వరరావు, ఎంపీడీఓ రవీంద్రబాబు, తహశీల్దార్ రమణారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## డిఆర్ డిపోలు పరిశీలన



సీతంపేట, మే 4 ప్రభాతవార్త

మండలంలో జీసీసీ ద్వారా నిర్వహిస్తున్న డి.ఆర్.డిపోలను గిరిజన సహకార సంస్థ ఎండి సురేష్‌కుమార్ పరిశీలించారు. గురువారం మానపురం, దోనుబాయ్ డిపోలను పరిశీలించి స్టాక్ వివరాలను ఆరా తీశారు. డిపోల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎండితో పాటు జీసీసీ డిఎం సంధ్యారాణి, బిఎంలు నర్సింహులు, సిబ్బంది వున్నారు.

## శివాజీ మృతి తీరని లోటు



కవిటి,మే4ప్రభాతవార్త

కవిటిమండలం ఆంధ్రజ్యోతి విలేకరి దెయ్యం శివాజీ మృతిపట్ల ఇచ్ఛాపురంనియోజకవర్గ సమన్వయ కర్త పిరియా సాయిరాజు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.మూడురోజుల క్రితం కిడ్నీ వ్యాధితో బాదపడుతూ మృతిచెందిన దెయ్యం శివాజీ ఇంటికి గురువారంనాడు చేరుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.శివాజీ విలేకరిగా అందరితో సఖ్యతగా ఉంటూ చురుకైన పాత్ర పోషించేవాడని శివాజీ మృతి తీరని లోటు అంటూ అన్నారు.ఈ కార్యక్రమములో మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి,కవిటిమేజర్ పంచాయితీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు,ఎంపిటిసి ప్రతినిధి దుద్ది హేమలత ధర్మారావు,వైసిపి నేత పిన్నింటి జైరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.20కోట్లతో బాహుదా బ్రిడ్జి నిర్మాణానికి అంచనా

### జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠ్కర్



ఇచ్ఛాపురం, మే 4 ప్రభాతవార్త

బాహుదా బ్రిడ్జినిర్మాణానికి 20 కోట్ల రూపాయలతో అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠ్కర్ చెప్పారు. ఆయన గురువారం వంతెన కూలిన ప్రాంతాన్ని పరిశీలించారు. వందేళ్ల చరిత్ర ఉన్న వంతెన కూలిపోవడం దురదృష్టకరసంఘటన అని ప్రాణనష్టం లేకపోవడం ఊపిరి పీలు ్చకున్నట్లు చెప్పారు. ఆర్అండ్‌బి అధికారులతో చర్చించి వారంలోగా వంతెన పునరుద్దరణకు చర్యలు తీసుకునేలా అనుమతులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న వంతెనను పట్టణ ప్రజలు రాకపోకలు సాగించే విధంగా ఏ విధంగా ఉపయోగపడుతుందో పరిశీలిస్తున్నట్లు దిగువ సీలింగ్ చేసి తాత్కాలిక మరమ్మతులతో పునరుద్దరణకు చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అలాగే 20కోట్ల రూపాయలు అంచనాతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు శాశ్వత వంతెన నిర్మాణానికి అంచనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న మిగిలిన వంతెనలు శిధిలావస్థలో ఉంటే ఆర్అండ్‌బి,పంచాయతీ అధికారులతో నివేదికలు తెప్పించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ కలెక్టర్‌ను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు,సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ బోరపుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరిన జగనన్న విద్యాకానుక యూనిఫారాలు



ఇచ్ఛాపురం, మే 4 ప్రభాతవార్త

రానున్న విద్యాసంవత్సరానికి గాను జగనన్న విద్యాకానుక 4వ విడత యూనిఫారాలు 11165 జతలు వచ్చినట్లు ఎంఈఓ కె.అప్పారావు చెప్పారు. బాలురుకు 5618, బాలికలకు 5547 జతల యూనిఫారాలు వచ్చాయని చెప్పారు. వీటిని మండల ప్రధాన భద్రత కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భద్రపర్చినట్లు చెప్పారు. ఈ బృందంలో ఎంఇఓ కార్యాలయం సిబ్బంది, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి సుదర్శనయాగం



కవిటి,మే4ప్రభాతవార్త

మండలం బల్లిపుట్టుగ గ్రామములో శ్రీశ్రీశ్రీ లక్ష్మినర సింహస్వామి సుదర్శన యాగం గురువారంనాడు ఘనంగా ప్రారంభమైంది. గురువారంనాడు ఉదయంనుంచి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సుదర్శ యాగం ప్రారంభము కాగా గ్రామములోగల మహిళలంతా పూర్ణకళిశాలతో పురవీధుల్లో ఊరేగింపు తిరువీధులు చేసి అనంతరం లక్ష్మినరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో సుదర్శన యాగం ప్రారంబోత్సవం చేసారు.ఈ కార్యక్రమానికి జెడ్‌పి చైర్మన్ పిరియా విజయసాయిరాజు,మాజీ ఎఎంసి ఉపాధ్యక్షులు రజనీకుమార్ దొళాయి,సర్పంచ్ శ్రీకన్య దొళాయి,మాజీ ఎంపిపి పిఎం తిలక్,ఎంపిటిసి మనోహర్ దొళాయి,మన్మథ దొళాయి,గ్రామపెద్దలు,మహిళలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

### -వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆమదాలవలస, మే 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న వ్యక్తి మన జగనన్న అని, ఆయన ప్రారంభిస్తున్న ప్రాజెక్టులే అందుకు నిదర్శనమని వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ ఒక ప్రకటనలో అన్నారు. మే 3వ తేదీన శివాఖపట్నం భోగాపురంలో శంకుస్థాపన చేసిన అంతర్జాతీయ విమానాశ్రయం శ్రీకాకుళం జిల్లాకు 50 కిలోమీటర్లు దూరంలో ఏర్పాటు చేయడం జిల్లా ప్రజలకు అత్యంత లాభదాయకమని, దీని వలన ఐటీకి సంబంధించి, పారిశ్రామికంగా ఎన్నో అవకాశాలు వస్తాయని తద్వారా యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు చింతాడ రవికుమార్ అన్నారు. అలాగే ఏప్రిల్ 19న శ్రీకాకుళం జిల్లాలో జగనన్న శంకుస్థాపన చేసిన మూలపాడు పోర్టు, బుడగట్లపాలెం ఫిషింగ్‌హార్బర్, అప్‌షోర్ రిజర్వాయర్, హిరమండలం రిజర్వాయర్‌కు లిఫ్ట్ ఏర్పాటు చేయడం ఇవన్నీ శ్రీకాకుళం జిల్లాను రాష్ట్రంలో మిగతా జిల్లాలన్నిటి కంటే కూడా అభివృద్ధి పథంలో ముందుంచుతాయని రవికుమార్ అన్నారు. జగనన్న మన శ్రీకాకుళం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిబద్ధతతో ఎంతో కృషి చేస్తున్నారని ఇదంతా దృష్టిలో ఉంచుకుని శ్రీకాకుళం జిల్లా ప్రజలు జగన్నకు ఎప్పుడూ సహకరించాలని చింతాడ రవికుమార్ కోరారు.

5-5Pg10:Layout 1 5/5/23 12:40 AM Page 1





## ప్లే ఆఫ్స్‌రేసుల్లోకి ఐపిఎల్ టీమ్స్ పరుగులు!

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్ సెకండాఫ్ రసవత్తరంగా సాగుతున్నది. స్టేడియంలలో పరుగులు ర్యాలీ తీస్తున్నారు. భారీ లక్ష్యాలు కూడా తల్లకిందులవుతున్నాయి. 200కుపైగాచేసిన టార్గెట్‌కూడా గెలుపుపై గ్యారంటీ ఇవ్వడంలేదు. 200కుపైగా పరుగులుచేసిన జట్లుకూడా పరాజయాన్ని చవిచూస్తున్నాయంటే ఈసీజన్‌లోపోటీ తీవ్రంగా ఉందని చెప్పవచ్చు. ఈసీజన్ మ్యాచ్‌లన్నీ బౌలర్లకు నైట్‌మేర్‌గానే మారుతున్నాయి. బ్యాటర్లు తెగించి ఆడుతున్నారు. కౌంటర్ అటాక్‌కు దిగుతున్నారు. ఫియర్‌లెస్ క్రికెట్ ఆడటానికి ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఇక ప్లే ఆఫ్స్ సమీపిస్తున్న కొద్దీ మ ఆ్యచ్‌లు మరింత రంజుగా మారుతున్నాయి. జట్లమధ్య తీవ్రపోటీ నెలకొంటున్నది. గెలిచి తీరాలన్న కసి కనిపిస్తోంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉండాలన్న పట్టుదల పెరిగింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ టాప్ పొజిషన్‌కు దూసుకుపోతోంది. ప్రస్తుతం ఆరోస్థానంలో నిలిచింది. అలాగే చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ ఈసీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరతాయని అంచనాలు వేస్తున్నారు. లక్నో, రాజస్థాన్, పంజాబ్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు ఉన్నప్పటికీ ఇతర జట్లు పాయింట్ల పట్టికలో పటిష్టంగా ఉండటంతోపాటు బ్యాటింగ్ బౌలింగ్ ఫీల్డింగ్‌ల్లో సమర్థంగా ఉన్నాయి. అందువల్ల ఇప్పటికే చెప్పలేమని ఫ్యాన్స్ అంచనా. 12 పాయింట్లతో గుజరాత్ టైటాన్స్ సిఎస్కే 11 పాయింట్లతోను, ఆ తర్వాత రాయల్‌ఛాలెంజర్స్ బెంఘలూరు, ముంబయి ఇండియన్స్ పదేసి చొప్పున ఐదు, ఆరుస్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నీ ఐదుకుపైగా మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో ప్లే ఆఫ్స్ ఇపుడు ఆసక్తికరంగా మారింది.

## పదేపదే రిటైర్మెంట్‌పై ఎందుకు ప్రశ్నలు?



**ముంబయి:** రిటైర్మెంట్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్‌ధోనీని పదేపదే ప్రశ్నించడంతో భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ తప్పుపట్టాడు. ప్రతిసారి ఇదే ప్రశ్నతో ధోనీని ఇబ్బందిపెట్టడం సరికాదన్నాడు. రిటైర్మెంట్‌పై వచ్చే ప్రశ్నలకు ధోనీ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని వీరూ వ్యాఖ్యలుచేసాడు. ధోనీకి అన్నీ తెలుసునని సరైన సమయంలో అభిమానులందరికీ తెలిసేలా ప్రకటిస్తాడని అన్నాడు. బుధవారం లక్నోసూపర్‌జెయింట్స్, చెన్నై జట్లు తలపడ్డాయి. టాస్ సందర్భంగా వ్యాఖ్యాత డానీ మోరిసన్ రిటైర్మెంట్‌పై ధోనీని అడిగాడు. ఇదే చివరి సీజన్‌కదా అని ప్రశ్నించాడు. నాకు చివరిసీజన్ అని మీరు డిసైడ్ చేసుకున్నారు నేనుకాదు అంటూ దోనీ తెలివిగా సమాధానం ఇచ్చాడు. దీనితో వెంటనే తేరుకున్న డేనీ మోరిసన్ వచ్చే ఏడాదికూడా నువ్వు ఆడతావని తెలుసంటూ బదులిచ్చాడు. ధోనీని ప్రశ్నించడంపైవీరేంద్ర సెహ్వాగ్ అసహనం వ్యక్తంచేసాడు. తరచుగా ఇదే ప్రశ్నను అడగాల్సిన అవసరం ఏముందని అన్నాడు. రిటైర్మెంట్ అనేద ఇదోనీ ఇష్టం అని ధోనీ ఏదైనా చెప్పాలనుకుంటే ఫ్యాన్స్ అందరికీ చెపుతాడని, ధోనీనుండి నాకు ఇదే చివరిసీజన్ అని చెప్పించాలని ఆకామెంటేటర్ భావించి ఉండవచ్చునిఅన్నాడు.

## ఆసియా పవర్‌లిఫ్టింగ్‌లో సాదియా రికార్డు

**తిరువనంతపురం:** కేరళలో జరుగుతున్న ఆసియా పవర్ లిఫ్టింగ్‌పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్ సాధియా ఆల్మస్ సత్తా చాటింది. మంగళగిరికి చెందిన సాదియా 57 కిలోల జూనియర్ విభాగంలో మూడు గోల్డ్‌మెడల్స్‌తోపాటు ఒక కాంస్యపతకం సాధించి రికార్డు క్రియేట్‌చేసింద.ఇ సాధియా కోచ్ తండ్రి ఎస్‌కె సంధాని తెలిపాడు. కాగాపోటీల్లో అల్మస్ స్క్వాట్‌లో 57 కిలోల విభాగంలో 190 కిలోల బరువు ఎత్తి ప్రపంచ రికార్డు సృష్టించింది. సాధియా ఆల్మస్‌ను రాష్ట్ర పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ పవర్‌లిఫ్టింగ్ సెక్రటరీ సూర్యనారాయణ తదితరులు అభినందించారు.

# అర్షదీప్‌పై తిలక్‌వర్మ రివెంజ్!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ బ్యాటర్ తెలుగు కుర్రాడు తిలక్‌వర్మ చెలరేగిపోయాడు. 215 లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఆరంభంలోనే కెప్టెన్ రోహిత్‌శర్మ వికెట్‌పడిపోయింది కామెరాన్ గ్రీన్‌సైతం 23 త్వరగానే పెవిలియన్‌చేరాడు. ఇషాన్‌కిషణ్ 75, సూర్యకుమార్ 66 పరుగులతో పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.అయితే 17వ ఓవర్ తొలి బంతికి ఇషాన్‌కిషన్‌ను అర్షదీప్‌సింగ్ ఔట్‌చేసాడు. అప్పటికి ముంబై స్కోరు 178 పరుగులు. రోహిత్‌సేన గెలిచేందుకు 23 బంతుల్లో 37 పరుగులు అవసరం ఈదశలో క్రీజులోకి వచ్చిన తిలక్‌వర్మ తొలిరెండు బంతులకు ఏమీచేయలేదు. తర్వాత మూడు బంతులను సిక్సర్లు, బౌండరీగా మలిచాడు. దీనితో ఆఓవర్‌లో 16 పరుగులు వచ్చాయి. శామ్‌కరన్‌వేసిన 18వ ఓవర్‌లో 9 పరుగులొచ్చాయి. అర్షదీప్‌సింగ్ వేసిన 19 ఓవర్ ఐదో బంతికి భారీ సిక్స్ బాది ముంబయికి విజయం అందించాడు. ఇషాన్‌కిషన్, తిలక్‌వర్మ దెబ్బకు అర్షదీప్‌సింగ్ 3.5 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చుకున్నాడు.ఐపిఎల్‌లో ఆతడికి ఇదే మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ స్పెల్ కావడం గమనార్హం. అలాగే గత నెల 22న తలపడినపుడు పంజాబ్ 13 పరుగుల తేడాతో గెలిచింది. ఆమ్యాచ్‌లోకూడా పంజాబ్ 214 పరుగులుచేస్తే ముంబయి 201కే పరిమితం అయింది. చివరి రెండు ఓవర్లలో 31పరుగులు అవసరం అయ్యాయి. చివరి ఓవర్‌లో ముంబయి విజయానికి 16 పరుగులు అవసరం అయితే చివరిగా బౌలింగ్‌చేసిన అర్షదీప్‌సింగ్ అద్భుతంచేసాడు. మొదటి బంతికి డేవిడ్ సింగిల్‌తస్తే రెండోబంతికి పరుగులేమీరాలేదు. మూడో బంతికి తిలక్‌వర్మ భారీ షాట్ ఆడాలనిచూసి యార్కర్‌వేసిన అర్షదీప్ మిడిల్‌స్టంప్‌ను విరగ్గొట్టాడు. తార్వత బంతిని అలాగేవేసిన అర్షదీప్ నెహాల్ వదేరాను అదేరీతిలో ఔట్‌చేసి మిడిల్‌స్టంప్‌బ్రేక్‌చేసాడు. ఆ ఓవర్‌లో అర్షదీప్ రెండేరెండుపరుగులివ్వడంతో పంజాబ్ 13ప రుగుల తేడాతో గెలిచింది.








## రిచర్డ్స్‌పై కోహ్లీ ఇన్‌స్టా పొగడ్తలు

**ముంబయి:** టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ మరోసారి నెట్టింట వైరల్ అయ్యాడు. లెజెండరీక్రికెటర్‌ను పొగడ్తలతో ముంచెత్తుతూ విరాట్ ఇన్‌స్టా స్టోరీస్‌లో పెట్టినపస్టు ఇపుడు వైరల్ అయింది లక్నోతో మ్యాచ్ అనంతరం గంభీర్‌తో వాగ్వాదం తర్వాత విరాట్‌సోషల్‌మీడియాలో వరుసపోస్టులు పెడుతున్నాడు. ఈక్రమంలో వెస్టిండీస్‌క్రికెట్ దిగ్గజం వివ్‌రిచర్డ్స్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూపై కోహ్లీ స్పందించాడు. తానుక్రికెట్ ఆడే రోజుల్లో ఐపిఎల్ వంటి టి20 లీగ్ ఉంటే టెస్టు కెరీర్‌ముగిసాక తప్పకుండా ఆడేవాడినని రిచర్డ్స్ తెలిపాడు. దీనిపై కోహ్లీ తన ఇన్‌స్టాలో ది రియల్‌బాస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. విండీస్ తరపున అరివీర భయంకర బ్యాటర్లలో వివ్‌రిచర్డ్స్ ఒకడు. టెస్టుల్లోనే 86.07 సగటుతో పరుగులు తీసాడు. నేను ఆడేరోజుల్లో ఐపిఎల్, సిపిఎల్ టోర్నీలు ఉంటే నా టెస్టు కెరీర్‌ముగిసాక తప్పకుండా ఆడేవాడినని, ఇలాంటి లీగ్‌లు అటే నాకెంతో ఇష్టం అని రిచర్డ్స్ చెప్పాడు. దీనితో రిచర్డ్స్‌పై పొగడ్తలు కురిపిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీ పోస్టులుపెట్టాడు. ఈనేపథ్యంలో రిచర్డ్స్‌ను ఏ జట్టు అయినా కోచ్ లేదా మెంటార్‌గా ఆహ్వానిస్తుందేమో చూడాలి.

## ఈ ఇద్దరు కెప్టెన్ల కామెడీయే సెపరేట్!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్‌మధ్య జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌కు ధావన్‌కు ఉన్న సాన్నిహిత్యం మరోసారి స్పష్టం అయింది. ఇద్దరు కెప్టెన్లు కలిసి ఓపెనర్లుగా టీమిండియాలో బౌలర్లకు వణుకుపుట్టించేవిధంగా పరుగులు ర్యాలీ చేసారు. సహజంగానే రోహిత్‌కు కొంత సరదా గుణం ఉంది.



ఆట

పంజాబ్‌తోమ్యాచ్‌లో టాస్ గెలిచిన వెంటనే పంజాబ్‌కెప్టెన్ శిఖర్ ధావన్‌వైపుచూసి నువ్వుచెప్పు నన్ను ఏంచేయమంటావో అని అడిగాడు. ముందుగా బౌలింగ్ ఎంచుకో అని శిఖర్ సలహా ఇచ్చాడు. అంతేనంటావా అయితే ఒకే అంటూ ముందుగా బౌలింగ్ చేస్తాంఅని రోహిత్‌చెప్పాడు. మొహాలి మంచి బ్యాటింగ్‌పిచ్ భారీస్కోర్లు నమోదవుతాయి. మా బ్యాటర్లు టార్గెట్లు ఛేదిస్తారు కాబటి మేం ఛేజింగ్‌చేసేస్తామని హిట్ మ్యాన్‌చెప్పాడు. టీమిండియా ఓపెనర్లుగా ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోసారు. వన్డేలు, టి20లు కలిపి వీరిద్దరూ 6891 పరుగులుచేసారు. టెస్టుల్లో మాత్రం ఓపెనర్లుగా వీలుపడలేదు. అత్యధిక స్కోర్లు మాత్రంచేసారు. ఐపిఎల్‌లో ఎలాగోలా మ్యాచ్ గెలవడమే లక్ష్యంగా ఉన్నా ధావన్ మాత్రం తనతీరు మారలేదు. రోహిత్ అడగ్గానే నిజాయితీగా తన మన సులో మాట చెప్పాడు. చిత్తులమారి తెలివి ఉపయో గించి బ్యాటింగ్‌తీసుకో అని చెప్పలేదు. స్నేహతుడు అడగ్గానే తనైతే ఏంచేసేవాడో అదేచెప్పాడు. అందుకే రోహిత్ ధావన్ ఫీల్డింగ్ తీసుకోమన్నాడని తీసుకుం టున్నాన్నాడు. ధావన్ అంచనాయే నిజం అయింది. పంజాబ్ 210 పరుగులుచేసినా ముంబయి మరో ఏడు బంతులు ఉండగానే లక్ష్యంఛేదించింది. అయితే ఎటొచ్చీ వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం ఈ మ్యాచ్‌లో మరోసారి స్పష్టం అయింది. టాస్ గెలిచిన వెంటనే రోహిత్ ఇలా చేయడం కొత్తేమీ కాదు. ఈ ఏడాదే న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్ సందర్భంగా రెండో వన్డేలో టాస్ గెలిచిన రోహిత్ బ్యాటింగా ఫీల్డింగా అనేది చెప్పలేదు. తనమీద చేతిని పెట్టుకుని కాసేపు ఆలోచించినట్లు నటించి బౌలింగ్‌ఫస్ట్ అన్నాడు. దీనితో కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్ నవ్వుకున్నాడు.

## దివాలాకు మరో యుఎస్ బ్యాంకు !

**వాషింగ్టన్, మే 4:** అమెరికాలో సామాన్యులు వణికిపోతున్నారు. ఎప్పుడు ఎలాంటి వార్త బాంబులా నెత్తిన పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లను పెంచుకుంటూ పోతోంటే, మరో పక్క బ్యాంకులు వరుసగా కుప్పకూలుతున్నాయి. దీంతో చాలా మంది గందరగోళ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తాజాగా ఫెడ్ చైర్మన్ పావెల్ వడ్డీ రేట్లను 25బేసిస్ పాయింట్ల మేర




పెంచుతూ తమ పోరాటం ద్రవ్యోల్బణం అదుపులోకివచ్చేంత వరకు ఆగదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా మంది సామాన్యులు స్పందిస్తూ తర్వాత దివాలా తీయనున్న అమెరికా బ్యాంకు ఏమిటోనని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాకు చెందిన పసిఫిక్ వెస్ట్రన్ బ్యాంకు పేరు తెర మీదకు వచ్చింది. దీనికిముందు మూడు యుఎస్ బ్యాంకులు దివాలా తీసిన విషయం విదితమే. ఒక నివేదికలో వెల్లడైన వివరాల ప్రకారం గతంలో కుప్పకూలిన బ్యాంకుల మాదిరిగా తాము కూడా రెగ్యులేటరీ పరిస్థి తులను ఎదుర్కోవాల్సి ఉంటుందేమోనని పసిఫిక్ వెస్ట్రన్ ఆందోళన చెందుతోంది. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూసుకోవాలని ప్రయత్నిస్తోంది. అయితే నిధులు సమీకరించాలా లేక అమ్మేయాలా అని అన్వేషించడం ఆందోళనకు కారణమవుతోంది. ఈ క్రమంలో బ్యాంకు కుప్పకూలే అవకాశం ఉందని అనేక మంది భావిస్తున్నారు. దీంతో బ్యాంకు స్టాక్ దాదాపు 50శాతానికిపైగా క్రాష్ అయింది. కాలిఫోర్నియాతో పాటు డర్హామ్, నార్త్ కరోలినా, డెన్వర్, కొలరాడోలో ప్యాక్‌వెస్ట్ శాఖలను కలిగి ఉంది. దీనికి ముందు మార్చి చివరిలో పెట్టుబడి సంస్థ అట్లాస్ ఎస్‌పి పార్టనర్స్ నుంచి బ్యాంకు దాదాపు 1.4 బిలియన్ డాలర్ల నిధులను సేకరించింది. తాజాపరిస్థితులతో అమెరికాలోని ప్రాంతీయ బ్యాంకులు ఒత్తిడిలో ఉన్నాయి. ప్యాక్‌వెస్ట్ షేర్లు 52 శాతం క్షీణించగా, వెస్ట్రన్ అలయన్స్ షేర్లు 23 శాతం మేరక్షీణించింది. ఇదేక్రమంలో జియోన్ బాన్‌కార్ప్, కొమెరికా అండ్ ఫస్ట్ హారిజోన్ బ్యాంకులు కూడా నష్టపోయాయి.

## యూనిటీలో 600 మంది పై వేటు!

**వాషింగ్టన్, మే 4:** ప్రముఖ విడియో గేమ్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'యూనిటీ' మరోసారి లేఆఫ్స్‌కు శ్రీకారం చెట్టింది. వరల్డ్ వైడ్‌గా ఆ సంస్థలో పనిచేస్తున్న 8శాతంతో సుమారు 600 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మెరుగైన ఫలితాలు సాధించేలా సంస్థలోని అన్నీ విభాగాల్లో పునర్నిర్మాణం అవసరమని భావిస్తున్నామని, కాబట్టే వరుసగా మూడో దఫా ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ఆ సంస్థ సిఇఒ జాన్ రిక్సిటిఎల్లో యుఎస్ సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఫైలింగ్‌లో తెలిపారు. 'యూనిటీ'కి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 8 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. యేడాది వ్యవధిలో మూడుసార్లు ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు జారీచేసింది. తొలిసారి గత యేడాది జూన్‌లో 225 మంది సిబ్బందిని ఇంటికి సాగనంపగా, ఈ యేడాది ప్రారంభంలో 284 మందిని, తాజాగా 600 మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు సిఇఒ జాన్ స్టాక్ మార్కెట్ ఫైలింగ్‌లో తెలిపారు. కొవిడ్-19 అదుపులోకి రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సిబ్బందికి వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలికాయి. ఉద్యోగులు కార్యాలయాల నుంచి విధులు నిర్వహించాలని పిలుపునిచ్చాయి. అందుకు భిన్నంగా యూనిటీ యాజమాన్యం ఈ యేడాది జూన్ నుంచి ఉద్యోగులు హైబ్రిడ్ వర్క్‌ను అమలు చేస్తున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. వచ్చే నెల నుంచి ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్‌తో పాటు వారంలో మూడు రోజులు ఆఫీస్‌కు రావాలని ఆదేశించింది. నివేదిక ప్రకారం, కంపెనీ చరిత్రలో అత్యుత్తమ ఆర్థిక త్రైమాసికంగా నమోదు చేసింది. అయినప్పటికీ, ఉద్యోగుల్ని తొలగించేందుకు మొగ్గుచూపింది. ఫిబ్రవరిలో విడుదల చేసిన నాలుగవ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ 451 మిలియన్ల ఆదాయాన్ని సాధించింది.

# గోఫస్ట్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్!

**ముంబై, మే 4:** మే నెల ప్రారంభానికి ముందు వరకు గో ఫస్ట్ విమానయాన సంస్థ తన సేవలను విజయవంతంగా కొనసాగించింది. అయితే ఈ క్రమంలో కంపెనీ ఏప్రిల్ 30 వరకు అన్ని చెల్లింపులను పూర్తిచేసింది. కానీ అకస్మాత్తుగా డబ్బు కొరతతో విమానాలను నడపలేమంటూ దివాలాకు దాఖలు చేసింది. కంపెనీకి ఉన్న మొత్తం 54 విమానాల్లో 28 గ్రౌండెడ్ కాగా, కేవలం 26 మాత్రమే సేవలను అందిస్తున్నాయి. అయితే కంపెనీ స్వచ్ఛంద దివాలాకు వెళ్లడంతో లీజర్లు చర్యలు ప్రారంభించారు. లీజు అగ్రిమెంట్లను టర్మినేట్ చేయడంతో పాటు ఖాతాలను స్తంభింపచేస్తున్నారు. కంపెనీకి తిరిగి కాపాడేందుకు అవకాశం ఉన్నందున మధ్యంతర తాత్కాలిక మారటోరియంను గో ఫస్ట్ కోరుతోంది. ఈ క్రమంలో కంపెనీ ఎన్‌సిఎల్‌టిలో మొదటి విచారణకు వెళ్లింది. కంపెనీ ఏప్రిల్ నెలలో రూ.293 కోట్లను పంప్ చేసింది. మధ్యంతర మారటోరియం విధించకపోతే విమానాలు సీజ్ చేయబడతాయని, లీజులు రద్దుచేయబడి, ఖాతాలు స్తంభిస్తాయని గో ఫస్ట్ కోర్టుకు వెల్లడించింది. గో ఫస్ట్ కుప్పకూలితే గుత్తాధిపత్యానికి కారణమవుతుందని కంపెనీ కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం గో ఫస్ట్‌కి ఇంధనం, జీతాలు, ఎయిర్‌పోర్ట్ ఖర్చులు మొదలైన వాటికి చెల్లించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం సింగపూర్ నుంచి ఆర్బిట్రేషన్ అవార్డును అమలు చేయాలని తాము ఆశిస్తున్నట్లు కంపెనీ కోర్టుకు తెలిపింది. డిసెంబరు వరకు ప్రతి నెల 10 సర్వీస్డ్ ఇంజిన్‌లను సరఫరా చేయాలని ఎస్ఐఎసి ఆర్బిట్రేషన్ ప్రాట్ అండ్ విట్నీని ఆదేశించింది.




ఈ క్రమంలో కంపెనీని పునరుద్ధరించేందుకు కంపెనీ అన్ని అవకాశాలను పరిశీలిస్తోంది. కంపెనీలోని అనుభవజ్ఞులు కంపెనీని నడపలేని పరిస్థితుల్లో దివాలా నిపుణులు ఎలా నడపగలరని కోర్టు గో ఫస్ట్‌ను ప్రశ్నించింది.

ఆర్థికంగా నష్టాలు ఎదుర్కొంటున్న గోఫస్ట్ ఎయిర్‌వేస్ సంస్థ మరిన్ని సర్వీసులను రద్దు చేసింది. తొలుత మే 3, 4, 5 తేదీల్లో సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఆ సంస్థ తాజాగా 9వ తేదీ వరకు సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆపరేషనల్ కారణాల వల్ల సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఆయా తేదీల్లో టిక్కెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి టిక్కెట్ సొమ్మును వాపసు చేయనున్నట్లు సంస్థ వెల్లడించింది. దాదాపు రూ.350 కోట్ల మేర సొమ్మును రిఫండ్ చేయాల్సి ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు మే 15 వరకు టిక్కెట్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు ఆ సంస్థ డిజిసిఎకు వెల్లడించిది. ఈ నేపథ్యంలో పూర్తి టిక్కెట్ సొమ్మును రిఫండ్ చేయాలని ఆదేశించినట్లు డిజిసిఎ వెల్లడించింది.

## 3,500 మందికి కాగ్నిజెంట్ గుడ్‌బై

**ముంబై, మే 4:** ఐటి సేవల కంపెనీల్లో ఆర్థిక అల్లకల్లోలం కొనసాగుతోంది. ఈ క్రమంలో తక్కువ ఆదాయాలు, ప్రాజెక్టులు కంపెనీలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ కొన్ని ప్రకటనలు చేసింది. 2023లో కంపెనీ ఆదాయం తగ్గుతుందని టెక్ సంస్థ కాగ్నిజెంట్ అంచనా వేసినట్లు ప్రకటించింది. ఇది ప్రస్తుతం పరిశ్రమ ఎదుర్కొంటున్న కష్టకాలాన్ని హైలైట్ చేస్తుంది. పైగా కంపెనీకి అమెరికా నుంచి ప్రధాన ఆదాయాలు వస్తున్న తరుణంలో అక్కడి పరిస్థితులతో ఖర్చుల తగ్గింపు చర్యలను పాటిస్తోంది. ఇప్పటికే కార్యాలయాన్ని మూసివేయడంతో పాటు 3,500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది.

కొత్తగా నియమితులైన కాగ్నిజెంట్ సిఇఒ రవి కుమార్ ప్రత్యర్థి ఐటి కంపెనీలతో పోటీ పడడాన్ని ఎదుర్కొంటున్నారు. భారత్ కేంద్రంగా ప్రారంభమైన కంపెనీ ఆ తర్వాత ప్రధాన కార్యాలయాన్ని అమెరికాకు మార్చినప్పటికీ, కార్యకలాపాల్లో ఎక్కువ భాగం ఇండియాలోనే ఉన్నాయి. పూర్తి యేడాదికి ఆదాయ టార్గెట్లను 19.2-19.6 బిలియన్ డాలర్లుగా పెట్టుకుంది. ఇదే క్రమంలో ఆదాయ మార్జిన్లు 14.6 శాతంగా ఉన్నాయి. అయితే మార్జిన్ రేటు టెక్ మహీంద్రాతో పోల్చదగినదిగా ఉంటూ ఐటి పరిశ్రమలో అత్యల్పమైనదిగా నమోదైంది. అయితే 2023 మొదటి త్రైమాసికంలో కాగ్నిజెంట్ విశ్లేషకుల అంచనాలను అధిగమించిది. మాజీ సిఇఒ బ్రియాన్ హంఫ్రీస్ జనవరిలో తొలగించబడిన తర్వాత వచ్చిన ఫలితాలు కావడం విశేషం.

## గోద్రెజ్ ప్రాపర్టీస్ నికర లాభం రూ.412 కోట్లు

**న్యూఢిల్లీ, మే 4:** రియాల్టీ రంగ దిగ్గజం గోద్రెజ్ ప్రాపర్టీస్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఆకర్షణీయ ఫలితాలు నమోదు చేసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి-మార్చి నాలుగవత్రైమాసికంలో నికర లాభం 58శాతం పెరిగి రూ.412 కోట్లను దాటింది. హౌసింగ్‌కు నెలకొన్న పటిష్ట డిమాండ్ ఇందుకు సహకరించింది.




అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.260 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం కూడా రూ.1,523 కోట్ల నుంచి రూ.1,839 కోట్లకు చేరింది. కంపెనీ బోర్డు ఎన్‌సిడిలు, బాండ్లు తదితర మార్గాలద్వారా ఒకేసారి లేదా దశలవారీగా రూ.2000 కోట్లు సమీకరించేందుకు అనుమతించిది. చేపడుతున్న ప్రాజెక్టులు, పటిష్ట బ్యాలెన్స్ షీట్, హౌసింగ్ రంగ వృద్ధి నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలోనూ ప్రోత్సాహకర ఫలితాలు సాధించే వీలున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్ పర్సన్ పిరోజ్‌షా గోద్రెజ్ అభిప్రాయ పడ్డారు. ఇక మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి రూ.571 కోట్లకు పైగా నికర లాభం సాధించింది. 2021-22లో రూ.352 కోట్ల లాభం మాత్రమే నమోదైంది. మొత్తం ఆదాయం రూ.2,586 కోట్ల నుంచి రూ.3,039 కోట్లకు పెరిగింది. గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ.12,232 కోట్ల విలువైన అమ్మకాల బుకింగ్స్‌ను సాధించింది.

## రివర్స్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్!

**న్యూఢిల్లీ, మే 4:** ఈ యేడాది ఏప్రిల్ నెలకు సంబంధించి వాహనాల రిటైల్ అమ్మకాలు 4శాతం పడిపోయాయి. అందులోనూ ద్విచక్ర వాహనాల అమ్మకాలు 7శాతం, ప్యాసింజర్ వాహనాలు ఒక శాతం పడిపోయాయని భారత వాహన డీలర్ల సంఘం ఫాడా గురువారం ప్రకటనలో తెలిపింది. గతనెలలో మొత్తం 17.2 లక్షల యూనిట్ల వాహనాలు విక్రయం కాగా, గతేడాది ఇదే నెలలో 17.9లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయని ఫాడా వెల్లడించింది. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో ఇటీవల వాహన డీలర్‌షిప్‌ల వద్ద వినియోగదారుల ఎంక్వైరీలు పెరిగాయని, మే నెల అమ్మకాల్లో వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని ఫాడా అభిప్రాయపడింది. మిగిలినవాటితో పోలిస్తే త్రీ-వీలర్ అమ్మకాలు 57శాతంతోగణనీయమైన వృద్ధిని సాధించింది. ట్రాక్టర్ విక్రయాలు ఒకశాతం, కమర్షియల్ వాహనాలు 2 శాతంతో స్వల్పంగా పెరిగాయి. గ్రామీణ మార్కెట్లో అమ్మకాలు ఇంకా బలహీనంగానే ఉన్నాయని, గతఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయి అమ్మకాలు నమోదైన ప్యాసింజర్ విభాగం గత నెలలో నెమ్మదించిందని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. ద్విచక్ర వాహనాల విభాగం కరోనాముందు కంటే 19శాతం వెనకబడే ఉందని, ఈ విభాగంపై ఉన్న 28శాతం జిఎస్‌టిని 18 శాతానికి తగ్గించాలని ఫాడా జిఎస్‌టీ కౌన్సిల్‌ను కోరింది. ఈ విభాగం మొత్తం ఆటో అమ్మకాల్లో 75శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందున జిఎస్‌టి తగ్గింపు ద్విచక్ర వాహన అమ్మకాల పునరుద్ధరణకు దోహదపడుతుందని ఫాడా పేర్కొంది.



# వాణిజ్యం

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లు పెంచినా, దేశీయ సూచీలు మాత్రం లాభాలను సాధించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రయ సంకేతాలతో మన సూచీలు ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అనంతరం రోజంతా పరుగులు పెట్టాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 555.95 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 165.95 పాయింట్ల పెరిగి 18,255.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో

### ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల మద్దతు



రూపాయి విలువ రూ.81.78 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, ఐటిసి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఎఫ్‌ఎంసిజి మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి లాభం 20 శాతం వృద్ధి నమోదైంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ.4,425 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.3,700 కోట్లుగా ఉంది. నికరవడ్డీ ఆదాయం రూ.4,602 కోట్ల నుంచి రూ.5,321 కోట్లకు పెరిగింది. మార్చితో ముగిసిన త్రైమాసికానికి రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.44 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించాలని బోర్డు నిర్ణయించింది. ప్రముఖ ఎఫ్ఎంసిజి దిగ్గజం డాబర్ ఇండియా 2021-22 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ.294.34 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన ఆ సంస్థ, 2022-23లో రూ.292.76 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు 2.70 రూపాయల చొప్పున డివిడెండ్‌కు బోర్డు ఆమోదం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.